
NIKETANAM
NO
VETAPALE

NO
VETAPALEM



సంస్థాపకులు
కీ॥శే॥ వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

సచిత్ర మాసపత్రిక
ఏప్రిల్ 1978

సహకార సంపాదకుడు : వేమూరి సత్యనారాయణ

సంపుటి 16 సంచిక 3

విషయసూచిక

ముఖచిత్రం 'మంచి బాబాయ్'లో జయచిత్ర

జ్యోతి, 17 B రాజారాం కాలనీ, P B నెం 2650, మద్రాసు 600 024.
ఫోన్: 423123. సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు. 42/

KayGeeLene

FABRICS



Agents

ANIL CORPORATION
VIJAYAWADA-1

Dealers

1 SAROJA ENTERPRISES
80A, VASHTRALATHA
VIJAYAWADA-1

2 JAGADEESWARI SILKS
191, VASHTRALATHA
VIJAYAWADA-1

BANKIMCHANDRA & CO.
BOMBAY-400 002.

SAMATA

తొలిమాట

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ పరిశీలకుల అంచనాలను తల్లక్రిందులు చేశాయనే చెప్పవచ్చు. ముఖ్యంగా ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ (ఐ)కి విస్పష్టమైన మెజారిటీని సమకూర్చారు ఓటర్లు. కర్ణాటక రాష్ట్రంలో ఇందిరాగాంధి నాయకత్వం వహించిన కాంగ్రెస్‌కు విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అనుకొన్నా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇప్పటి ఫలితాన్ని ఎవరూ .. బహుశా విజయంసాధించిన కాంగ్రెస్ (ఐ) వారే ఊహించివుండరు. సుస్థిరమైన ప్రభుత్వస్థాపనకు అవకాశాన్ని ఈ రెండు రాష్ట్రాలూ కల్పిస్తే, మొన్నటి ఎన్నికలలో పాల్గొన్న ఇతర రాష్ట్రాల ఓటర్లు అందుకు భిన్నంగా తమ తీర్పునిచ్చారు. ఏ పార్టీకి కేవలం తన బలంతో ప్రభుత్వం ఏర్పరచే అవకాశంలేకుండా చేశారు. ఆ రాష్ట్రాలలో ప్రభుత్వస్థాపనకు ప్రయత్నిస్తున్న పార్టీలు తమ ప్రయత్నాలు సాగిస్తున్నాయిప్పుడు. ఏమైనా భారత రాజకీయరంగంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధికి ఇప్పటికీ ఎంతో కీలకమైన స్థానమున్నదని నిరూపించాయీ ఎన్నికలు. గెలిచిన వారెవరన్నదికాదు ప్రజలకుముఖ్యం, గెలిచినవారు తమ స్థితిగతులను బాగుచేసేందుకు నిస్వార్థంగా కృషిచేస్తారన్నదే వారి ఆశ. ఆ ఆశను వమ్ముచేయకుండా ఉండవలసిన బాధ్యత కొత్తగా ఏర్పడుతున్న రాష్ట్రప్రభుత్వాలది.

* * *

ఈ సంచికతో కొమ్మూరి వేణుగోపాలరావు సీరియల్ 'మనిషికి ఏంకావాలి' ముగిసింది వచ్చే సంచికనుంచీ జ్యోతి ప్రచురించే నూతన సీరియల్ వివరాలు లోపలి పేజీలలో ఉన్నాయి.

* * *

గత సంచికలో ఆలపాటి నిర్వహించే శీర్షికగురించి వివరిస్తూ 'తాతయ్య కబుర్లు' పేరుతో ఆ శీర్షిక ప్రచురిస్తున్నామని తెలియజేశాము. అయితే అదేపేరుతో పిల్లల మాసపత్రిక ఒకదానిలో ఒక శీర్షిక నడపబడుతున్నదన్న విషయాన్ని మా దృష్టికి తెచ్చారో పాఠకుడు. అందుకే ఆ శీర్షికను 'అర్థమున్న నమ్మకాలు' పేరుతో ప్రచురిస్తున్నాము.

* * *

మీరు ఉచితంగా ఒక మాసపత్రిక పొందే అవకాశముంది. ఈ అవకాశం ఎలా ఉన్నదో వివరించే ప్రత్యేక ప్రకటనకోసం లోపల పేజీలు చూడండి.


billyboy
SUITINGS
A A R B E E L O N
S I L K M I L L S
BOMBAY-400 068
Distributors
K LALSAREEWALA
Ghadial Galley
BOMBAY-400 002

ఉత్తరాలు

మార్చినెల జ్యోతిలో బారులో భగవద్గీత. అణిఁకాడు, పున్నామనరకం, తెరచాటు, చేరువ, కథలు మాకెంతో నచ్చాయి ఈ నెల వసుంధరగారి నవల పెళ్ళిచేసిచూడు చాల బాగుంది

—అలమూరి థామసుదేనియల్,
సుధాకరుశామ్యూల్, విశాఖపట్టణం

ఫిబ్రవరి ముఖచిత్రం ముచ్చటగా వుంది. ఈ సంచికలోని చిట్టా రెడ్డి సూర్యకుమారి 'సమాప్తం' కథ చదివాను రచయిత్రి ఎన్నుకున్న ఇతివృత్తం కొత్తదనాన్ని కలిగి చురుగ్గా సాగింది 'చావలేక బ్రతికివున్నవారికోసం' ఏదో చేయాలన్న రచయిత్రి హృదయం ఉదయ్ పాత్రలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది

ఆయితే ఉదయ్ ఉమకు మధ్య (అక్రమ) సంబంధం నెలకొల్పడం బాగాలేదు ఒకవేళ ఉదయ్ (చావలేక బ్రతికివున్న స్త్రీగా) ఉమకు ఏదైనా సహాయం చెయ్యాలనివుంటే, ఎవరైనా సంఘ సంస్కర్తలు (వితంతు వివాహానికి సిద్ధంగా వున్నవారికి) ఉమనిచ్చి ఆమె జీవితం చక్కదిద్దవచ్చు ఉమలోని కోరికలను లైంగికానుభవంతో చల్లార్చడమే చావలేక బ్రతికివున్నవారికి మేలుచేయడం ఎలా అవుతుంది? కథ వాస్తవానికి దగ్గరగావున్నా కొన్ని అవాంఛనీయమైన సంఘటనలతో కథ కుంటుపడింది. ఇలాంటి కథలు మీ జ్యోతిలో చదవడానికి బాధగావుంది

—పి. సుజాత, గద్వాల.

మార్చినెల "జ్యోతి" చదివాను. అందులో "వసుంధర"గారి నవల చదివాను ఇంతవరకు జ్యోతిలో ఎన్నో నవలలు వచ్చాయి. అన్నీ ప్రేమ కథలు, పల్లెటూరి రాజకీయాల కథలు, వితంతువుల, అవివాహితుల, వెట్టిచాకిరీల, శీలం కోల్పోయిన యిట్లా అనేకరకాలవి కన్నీటివి, మనసు బరువెక్కించేవీ, ఇదీ ఒక నవలేనా అన్నట్లుండేవీ తప్ప, హాస్యయుతంగా అదీ అతిసున్నితంగా ఒక గంట విడవకుండా చదివించి మనసును ఆహ్లాదపరచి రెండురోజులయినా మరిచిపోనీక హాయినిగొలిపే నవల "పెళ్ళిచేసిచూడు" మోహనరావు పాత్రద్వారా రచయిత్రి (రచయిత) అందించిన చక్కని హాస్యం చదువుతూ పైకే నవ్వేలా చేసింది ఆవకాయ కాయతుడిచిన బట్ట జోక్, గంధపుండలజోక్ ఎంత నవ్వించాయో! మనసులోని బాధను కొద్దిగంటలు మరపించిన నవల హృదయపూర్వకంగా రాస్తున్నాను. నాలుగేళ్ళతర్వాత నన్ను

గ్రామ్స్ "కామాక్షి సిల్క్స్" ఫోన్. 2202

ది కాంచీపురం కంచికామాక్షమ్మ సిల్క్స్ హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటి లిమిటెడ్

నెం జి 1612

168-ఎ. గాంధీరోడ్డు—కాంచీపురం-631501

మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు గొప్ప శుభవార్త

వివాహ శుభకార్యములకు సరికొత్త డిజైన్సు స్టాకు వచ్చియున్నది

స్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు అసలైన వెండిజరీతో తయారయిన కంచి పట్టుచీరలు, లంగాలు, కంచి ధరలకే మా విజయవాడ బ్రాంచిలో లభించును. అసలైన వెండి జరీతో తయారుఅయిన సేలం పంచెలు, కండువాలు, రెక్కచాపులు సేలం ధరలకే మా విజయవాడ బ్రాంచిలో లభించును

బ్రాంచీలు

1. మసీదువీధి, అరండల్‌పేట, విజయవాడ-520002
2. 34/4 శ్రీ హరిరామ్ కాంప్లెక్సు, కెంపగౌడరోడ్డు, బెంగుళూరు-560009
3. 2వ అగ్రహారం, సేలం-636001

అధ్యక్షులు: కె. యస్. పార్థసారథి

అసిస్టెంటు డైరెక్టరు, కార్యదర్శి: వి. రత్నస్వామి

గమనిక. విజయవాడ ఎగ్జిబిషన్‌లో మా 55వ నెంబరు స్టాలును దర్శించండి.

మనస్ఫూర్తిగా, హాయిగా నవ్వించిన నవల పెళ్ళిచేసిచూడు.

—కె. సత్యవతి సికింద్రాబాద్.


మార్చినెల, "పెళ్ళిచేసిచూడు" నవల మా (మీ) జ్యోతి స్టాండర్డ్‌కు తగినదిగా లేదు. వివాహ వ్యవస్థతొలినుండి ఆచారంగా వస్తున్న ఈ పెళ్ళి తంతునుగూర్చి ఈనాడు క్రొత్తగా మెదడు చించుకొని (సారీ! కాగితాలు చించేసి) రచయిత్రి ఏం చెప్పాలనుకొన్నారు? నవల చదివే వయస్సున్న ప్రతి పాఠకుడికి ఇవేం క్రొత్తగాదు.

పురోహితుల మంత్రాల తతంగం గురించి కూడా తెలుసుకొని అవన్నీ పొల్లుపోకుండా రాస్తుంటే నవలకు పూర్తి న్యాయం చేకూరేదేమో. (పాపం! మీ పరిమితి అడ్డుపడుండొచ్చు ఇప్పుడు రచయిత్రి, "పెళ్ళిచేసిచూశారు" గనుక, ఈమె రాసే మరో "పెళ్ళాడిచూడు" నవల మీరు త్వరలో అందిస్తారని ఎదురు చూస్తా(స్తాం)

రసవద్గీత, మయసభ బావున్నాయి

ఒకటి రెండు తప్ప కధలు మొత్తం మీద బావున్నాయి థ్రిల్, బారులో భగవద్గీత, పున్నామనరకం ఇంకాస్త బావున్నాయి —వల్లూరు సాంబశివప్రసాద్, హైద్రాబాద్.

వసుంధర రచించిన నవలానుబంధం చాలా చక్కగా ఉంది. ఆడపిల్లలను కన్న ప్రతి తండ్రికి తన కుమార్తె పెళ్ళికి తక్కువ ఖర్చు చేయాలనుకుని తీరా పెళ్ళి అయినాక ఖర్చులు చూస్తే




మీ అందానికే తగిన
మిల మిల మెరిసే చీరెలు!
కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఆరణి పట్టుచీరెలు!!
వేలకొలది రకములు
గ్యారంటీ వెండి,
జరీతో తయారైనవి
లభించును.
లక్ష్మి జనరల్ స్టోర్స్
గవర్నరుపేట, విజయవాడ-2
గ్రామ్స్:, ఫోన్:73467, 77052

వేట దాటిపోతాయన్న నిజం ఈ నవలలో చాలా చక్కగా విశదపరిచారు. రాజారావు మోహన్‌రావులాంటి అన్నగార్లుండడం ఆ కన్నెల అదృష్టం "పెళ్ళి చేసి చూడు" నవలయొక్క సారాంశం అందరికి తెలిసిందే అయినను రచయిత్రి అనుభవమున్నవారిలా కనబడుతున్నారని ఆ కథ చదివిన తరువాత తెలిసింది. రచయిత్రి వసుంధరగారికి నా కృతజ్ఞతలు, "సీతామాలక్ష్మి" సంక్షిప్త కథ సంతోష పరచింది —యం. ప్రభాకర్. బెంగుళూరు-19.

వసుంధరగారి 'పెళ్ళిచేసి చూడు' నవలానుబంధంతో, వాణిశ్రీ ముఖ చిత్రంతో, మార్చి 78 "జ్యోతి" సంచిక సర్వాంగసుందరంగా వెలువడి మా చేతులను అలంకరించుకుంది

కథలు చాలా బాగున్నాయి ముఖ్యంగా థ్రిల్, మూగసూర్యం కథలు మా కెంతగానో నచ్చాయి. థ్రిల్ కథ చాలా థ్రిల్లింగ్‌గా నడిచింది ఇక మూగ సూర్యం కథ చదువుతున్న మా హృదయం జాలితో నిండిపోయింది రచయిత్రికి మా ధన్యవాదాలు.

—గంటా ఉమాశంకర్‌రెడ్డి, కమలారెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, గీతాసుజాతారెడ్డిలు, బరంపురం-1.

ఈ నెల జ్యోతిలోని కథలు చదివి చాలా సంతోషించాను. లేనిదాన్ని ఉన్నట్టుగా, కళ్ళకు కట్టినట్టుచెప్పే మల్లాది వెంకటకృష్ణమూర్తిగారి 'థ్రిల్' అమోఘంగావుంది రాజారామమోహనరావుగారి 'చేరువ' కథ నేటి యువతరం హృదయాలకు చేరువయిందనటంలో సందేహం లేదు ఇంత మంచికథలు ప్రచురించిన మిమ్మల్ని అభినందిస్తున్నాను.

కథావస్తువు పాతదేనైనా వసుంధర గారు కథ చెప్పినతీరు చాలా బాగుంది. "పెళ్ళిచేసిచూడు" ఒక మంచి నవల అనటంలో సందేహంలేదు ఇక—శ్రీశ్రీగారి పదబంధ ప్రహేళిక గురించి చిన్న మాట-శ్రీశ్రీగారు తమ పజిల్సును పాఠకులకు ఏమాత్రం అర్థంకాని రీతిలో ఇచ్చి అర్థం లేని విమర్శలకు గురవటం ఏమీ బాగాలేదు వారు తమ పజిల్సును 'కాసింత' అర్థమయే రీతిలో ఇస్తే బాగుంటుంది. —యినుగంటి బుచ్చి వెంకట్రావు, కొవ్వాడ.

మార్చి '78 సంచికలో ప్రత్యేక పారితోషికం పొందిన కథలు

చేరువ — రచన : వి. రాజారామమోహనరావు

మూగసూర్యం — రచన 'వింధ్యవాసిని'

ఈ పథకం క్రింద మేము ప్రకటించిన సంవత్సరాంత బహుమతుల వివరాలు వచ్చే సంచికలో ప్రకటించబడతాయి.

—ఎడిటర్

ఉచితంగా మీకో మాసపత్రిక

జ్యోతి

సచిత్ర మాసపత్రిక

ప్రమోద

పిల్లల మాస పత్రిక

తెలుగు పాఠకులకు అందిస్తున్న
అపూర్వ అవకాశం

☐ ఒక మాసపత్రికకు సంవత్సర చందా కడితే ఆ పత్రిక మీకు అందటం సాధారణం! అయితే ఒక మాసపత్రికకు కట్టే చందాతోనే ఆ పత్రికతోపాటు సంవత్సరం పొడవూ మరో మాసపత్రిక కూడా లభించడం అసాధారణం
ఆ అసాధారణమైనదీ, మీకు లాభసాటియైనదీ ఈ అవకాశం

మీరేం చెయ్యాలి?

చాలా సులభం! జ్యోతి మాసపత్రిక సం॥ చందా ప్రత్యేక సంచికతో సహా రూ. 42/-దానితో మరో మాసపత్రిక ప్రమోద (ఇది మీ పిల్లలకోసం) ప్రమోద పిల్లల మాసపత్రిక మీకు ఉచితంగా లభించేందుకు కేవలం రెండు రూపాయలు ఎక్కువగా (పోస్ట్ ఖర్చులకోసం) అంటే రూ 44/-మీరు చెల్లిస్తే సంవత్సరం పాటు 12 సంచికలు జ్యోతి మాసపత్రికా, 12 సంచికలు ప్రమోద పిల్లల మాస పత్రికా, జ్యోతి దీపావళి ప్రత్యేకసంచికా మీకు అందుతాయి.

చందాలు మనియార్డరుద్వారాగాని, డ్రాఫ్టుద్వారాగాని చెల్లించవచ్చును చెక్కులు అంగీకరించబడవు. క్రింద ఇవ్వబడిన ఫారంపైగానీ, తెల్లకాగితంపై దాని నమూనాపైగానీ వివరాలు తెలుపుతూ రాయండి

చందాలు ఈ చిరునామాకు పంపండి

జ్యోతి, సచిత్ర మాసపత్రిక, 17B రాజారాం కాలనీ,
మద్రాసు - 600 024

మే, 31, 1978 లోపు మాకుచేరిన చందాలవరకే ఈ పథకం అమలౌతుంది

లాభం కొనసాగుతుంది:

ఈ పథకం మేం కొనసాగించినంతకాలమూ ఇప్పుడుచేరిన, చందాదారులు తమ చందాలను ఇదే పద్ధతిన కొనసాగించుకొని లాభం పొందవచ్చు

ఆలోచించండి! చిరకాలం లాభపడే అవకాశం ఇది!

బహుమతిపొందే అవకాశం కూడా ఉంది ఈ పథకంలో మునుముందుగా చందాదారులయ్యేవారికే ఈ అవకాశం మాకు ముందుగాచేరిన నూరు చందాలలో లాటరీవేసి అదృష్టవంతులైన ఇద్దరు చందాదారులకు ఒక్కొక్కరికీ రూ 50/- విలువైన బహుమతి ఇవ్వబడుతుంది.

జ్యోతి, ప్రమోద ప్రత్యేక చందా పథకంలో మీ నిబంధనలకు లోబడి చందాదారుడిగా చేరేందుకు ఇష్టపడుతున్నాను.

పేరు

చిరునామా

పిన్‌కోడ్

సంతకం

చందాపంపిన విధానం

[డ్రాఫ్టు నెంబరు లేదా మనియార్డరు రసీదు నెం. తెలుపవలెను]

కొత్త సీరియల్

'పడమటి సంధ్యారాగం'

సంఘర్షణ.

ఇది లేనిదే జీవితం లేదు

రోడ్డు ప్రక్క పేవ్‌మెంట్ మీద చెట్టుకింద కాలం గడిపే రోగిష్టి బిచ్చగాడి దగ్గరనుంచీ, అద్దాల మేడలో అందమైన జీవితం గడిపే కుసుమారమయిన ఐశ్వర్యవంతురాలి దాకా ప్రతి ఒక్కరికీ తమ తమ జీవితాలలో వివిధ సంఘర్షణలు తరచూ ఎదురౌతుంటాయి.

అనుభూతీ, స్పందన కంటికి కనిపించకపోయినా, ఆ భావన - కోపమో, ద్వేషమో, ప్రేమో, దయో, జాలో - ఇలా మనిషి చర్యలద్వారా మాత్రమే అర్థమవుతుంది.


జీవన పోరాటంలో విజయం సాధించి సమస్యల నన్నిటినీ పూర్తిగా పరిష్కరించుకోవడం అందరికీ సాధ్యమయేది కాదు.

మరి - ఈ నవలలోని కథానాయకుడి జీవనపోరాటం ఏవైపు మొగ్గింది. విజయం వైపా? అపజయం వైపా.?

కథ కాదిది. ఒక నిజమైన జీవితమన్న అనుభూతి కలిగించే కల్పనా చాతుర్యంతో మలచబడ్డ యీ నవల నెలనెలా మీకు చక్కని అనుభూతులు కలుగజేసి, మిమ్మల్ని స్పందింపచేస్తుంది.

రచన:

మల్లాది వెంకటకృష్ణమూర్తి



మయసభ

స్వాతంత్ర్యం వచ్చి మూడు దశాబ్దాలు దాటాక, ఇన్నివేల కోట్ల రూపాయలు వెచ్చించాక, సోషలిజాలు ప్రజాస్వామ్యాలు వాగ్దానాలు, ఎన్నికలు రుచిచూశాక-దేశం ఇంత అధ్వాన్నంగా ఏడుస్తూందే నన్న బాధతో నా మిత్రుడు కేదారనాథ్ ఒకసారి అన్నాడు:

"సంజీవీ! మనల్ని సరిగ్గా పాలించుకోవడం మనకు చేతగావడం లేదు. అట్నుంచేమో అమెరికావాళ్ళూ రష్యావాళ్ళూ ఎప్పుడెప్పుడు ఈ దేశం తమ ఒడిలో వాల్తుందా అని పొంచిచూస్తూ వున్నారు. అంచేత ఈ దేశ ప్రజలయిన మనం అయిదేళ్ళకోసారి ప్రపంచ విపణిలో ఒక వేలం పాడదాము. ఈ అయిదేళ్ళకాలంలోనూ దేశప్రజలకు కనీస అవసరాలు సమకూర్చడం, దేశం ఆదాయాన్ని పెంచడం ఉద్యోగావకాశాలను కల్పించడం—ఇవి ఎక్కువగా సమకూర్చడానికి ఒప్పుకుని మన దేశానికి ఎక్కువ 'కప్పం' ఎవరు చెల్లిస్తే వారికి ఐదేళ్ళ పాలనాధికారం అప్పగిస్తాము. తమ ప్రయత్నంమీద, పెట్టుబడిమీద వచ్చే లాభాలలో ఏ పది శాతమో, పాతికశాతమో వాళ్ళు ఈ దేశం నుండి బయటకు తీసుకుపోవచ్చు—అని పరిమితి పెడదాము.

"ఇట్లా చేయడం వలన మనకు అనేక లాభాలున్నాయి. రాజకీయాల బెడద తగ్గుతుంది. ఎన్నికల పేరుతో తగలేసే కోట్లాది రూపాయలు మిగులుతాయి. అసెంబ్లీలకు, పార్లమెంటుకు అయే ఖర్చు ఆదా—అవుతుంది. సిఫారసుల పేరిట పరిపాలనలో వేళ్ళుదూర్చే ఆషాఢభూతులు వుండరు. ఒళ్ళువంచి పని చేయకుండా జనందబ్బు మెక్కి, వాళ్ళ నెత్తిమీదే సవారీచేస్తూ వారికే నీతులు అప్పచెప్పే సోమరిపోతుల జాతి సమూలంగా నాశనమవుతుంది. ఈ దబ్బాదాయిళ్ళు వుండరు గనుక దిన పత్రికలలో బోలెడంత ఖాళీ స్థలం వుంటుంది. వాటినిండా వారి చెత్త వుపన్యాసాల బదులు మంచి వార్తలు, సినిమా బొమ్మలు, రంజయిన ప్రకటనలు చదువుకోవచ్చు.

"అంతర్జాతీయ రంగంలో మనగురించి

వి. రామసంజీవి

స్పర్థ వుండదు. మనదేశం పాలించడానికి రష్యా అమెరికాలమధ్య పోటీ ఏర్పడి— 'వారికంటె మేమెక్కువ చేస్తాం' అనే ధోరణిలో మన దేశానికి కావలసినవన్నీ ఒకరికి మించి ఒకరుగా సరఫరా చేస్తారు. చాల కొద్ది కాలంలో మన దేశం చకచక ముందడుగు వేస్తుంది ఏమంటావు—" అని తన అభిప్రాయాన్ని వివరించాడు మిత్రుడు కేదారనాథ్.

ఈ సలహా వెనకవున్నది వ్యంగ్యమా, హాస్యమా, బాధయా, కోపమా అన్నది మీరే ఆలోచించండి. దృష్టిని దేశంనుండి రాష్ట్రానికి, రాష్ట్రంనుండి జిల్లాలకు మరల్చండి. తెలుగు దేశపు పట్టణాలనబడే మురికి కూపాల గురించి ఆలోచించండి. మనం ఎంత అనాగరికంగా జీవిస్తున్నామో, ఈ ప్రభుత్వాలూ, మున్సిపాలిటీలూ అనేవి మనల్ని ఇన్ని దశాబ్దాలుగా ఎంత ఘోరంగా మోసం చేస్తున్నాయో తెలుస్తుంది.

ఏ తెలుగు పట్టణం చూచినా ఏమున్నది గర్వకారణం?

మున్సిపాలిటీల చరిత్ర సమస్తం కస్తీ లేని కశ్మలం!

గతుకులు లేక శుభ్రంగా నాలుగు పెద్ద రోడ్లు వున్న తెలుగు పట్టణాలు ఎన్ని వున్నాయి? ఈ రోడ్లు దేనితో వేస్తారు? వెన్నతోనా, డాల్డాతోనా లేక ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తోనా లేక తోటకూర కాడలతోనా? వేసిన వారం తర్వాత వర్షం వస్తే రసి కారుతున్న కురుపుల్లాటి నీటి పల్లాలతో దర్శన మిస్తాయే? ఎవరు ఈ దగాకోరుతనానికి కారకులు?కంట్రాక్టరా, ఇంజనీరా, మున్సిపాలిటీయా, రాష్ట్రప్రభుత్వమా?

శ్రమించిన ఉద్యోగి, కార్మికుడు, మహిళ సాయంకాలం అలా హాయిగా వెళ్ళి కూర్చోదగిన పచ్చికబయళ్ళు, తోటలు, ఉద్యానవనాలు వున్న తెలుగు పట్టణాలు ఎన్ని? నదులతో అలరారే ఈ సీమలో, ప్రతి అంగుళమూ పచ్చగా ప్రకృతి పులకించే ఈ నేలలో ఆమాత్రం మొక్కలు పెంచలేని మున్సిపాలిటీలుంటేనేమి, లేకుంటేనేమి?


త్రాగేనీటికోసం ఇల్లాళ్ళు నానా అవస్థా పడని తెలుగు నగరాలు ఎక్కడున్నాయి సార్! గోదావరి ప్రక్కన వుంచుకుని కూడా రాజమండ్రిలో తాగేనీటి ఇబ్బందిని కల్పించడం మన అచ్చ "తెలుగుతనానికి" కేవలం ఒక్క తార్కాణం! ఓటువేస్తే అరచేతిలో వైకుంఠం వూడ పొడవక్కర్లేదుగాని ఆ నీళ్ళరాని కుళాయిల దగ్గర పాట్లుపడే ఆ గృహిణుల జీవితాన్ని ఆ మేరకు సుఖమయం చేయండి చాలు!

ఒకమనిషి ఎంత ఏకాంతాన్ని పొందగల్గితే, ఎంత ప్రైవసీ పొందగల్గితే ఆ సమాజం అంత ముందడుగు వేసినట్లు లెక్క. ఆ లెక్కనచూస్తే తెలుగుదేశం చాల అనాగరికదశలో వుందన్నమాట. మీరే ఢిల్లీనుండో రైల్లో వస్తుంటే, బెర్త్ మీద పడుకుని నిద్రపోతున్న మీ ముక్కు చెబుతోంది—తెలుగుదేశం వచ్చిందని. తెలుగుదేశం ఒక సువిశాల బహిర్భూమి! నిజానికి భారతదేశంలో ఈ "చెంబు హస్తుల" పెరేడ్ చూసి మండిపడి వి. ఎస్. నాయ్‌పాల్ అన్నాయన "ఎన్ ఏరియా ఆఫ్ డార్క్‌నెస్" అని ఒక పుస్తకం రాశాడు. చిన్న చిన్న వూళ్ళ,

తాలూకా కేంద్రాలూ అలా వుంచండి జిల్లా కేంద్రాలలో ఈ "చెంబూరు"లు ఎందుకు? బజారులోకి వెళ్ళిన నాగరిక పురుషుడుసరే ఏ గోడనయినా ఖరాబు చేయడానికి సిద్ధపడతాడుగాని, మహిళకు ఆ ప్రైవసీని కల్పించేపాటి నాగరికతగల జిల్లా ముఖ్యపట్టణాలు ఎన్నివున్నాయి ఈ "గంతమెంతో వైభవంగల" త్రిలింగ దేశంలో? గుడిసెలవాడల పక్కగా కమ్యూనిటీ లెట్రిన్స్ కట్టించి, వాటికి భూగర్భంనుండి నీటిని అందే ఏర్పాట్లు చేయరు, ఎందుకని?

బజారులోని దుకాణాల దీపాలన్నీ ఆర్పేస్తే మీ నగరపు పెద్దవీధులు ఎంత చీకటిగా వుంటాయో పరిశీలించండి. తల ఎత్తి పైకిచూడండి. పురపాలక సంస్థ వారి దీపస్తంభాలమీద వెలిగే హరికేన్ లాంతర్లను చూడండి. అందులో వత్తులు లేనివి ఎన్నో లెక్కపెట్టండి. చట్టం పేరిట మనజేబుల్ని ఎలా కొడుతున్నారో ఆలోచించండి.

మీ వూరిలో మార్కెటు ఎంత విశాలంగా, ఎంత శుభ్రంగావుంది? మీ వీధులు ఎలా వున్నాయి? మీరు నడవ



డానికి రోడ్లపక్కన కాలిబాటలు ఎలా వున్నాయి? బడికి వెళ్ళివచ్చే మీ పిల్లలు సురక్షితంగా రోడ్డు దాటడానికి వున్న ఏర్పాట్లు ఏమిటి? మురికినీటి పారుదలకు సరయిన కాలవలున్నాయా?

ఈ మున్సిపాలిటీలనే వాటికి అధి కారాలే కాని బాధ్యతలు వుండవా? వారి వేతనాలూ భృత్యాలూ పెరిగిన కొద్దీ ఆస్తి పన్ను, రోడ్ పన్ను, వృత్తిపన్ను అని పెంచుకుంటూ పోతున్నారే, ఆ పన్నులను నక్షత్రకుడిలా వసూలు చేస్తున్నారే, ఆ చెల్లిస్తున్న వారికి మీరు చేస్తున్న సేవలు ఏవిటి? అవి నానాటికీ క్షీణించడానికి కారణం ఏవిటి? చేర్మన్‌లను, స్పెష లాఫీసర్లనూ నగరంలోని నలుగురి ఎదుట వేదిక మీదకు పిలిచి గట్టిగా అడగండి!

పన్ను కట్టకపోతే శిక్షిస్తాం అనే ఆ చట్టంలోనే ఎక్కడన్నా—మా నెత్తిమీద వూరేగే ఈ అధికారులకు, సంస్థలకు, ప్రభుత్వానికి కూడా బాధ్యతలున్నాయి. కనీసం ఈ సౌకర్యాలను కల్పించాలి, అన్న గ్యారంటీ ఏమయినా వున్నదా? ఆ విధంగా కల్పించలేని మున్సిపాలిటీలను నగరపాలకులను కోర్టుకీడ్చిశిక్ష వేయించే అవకాశం పురజనులకు వుందా? కనుక్కోండి?

తెలుగుదేశం వ్యావసాయిక రంగం లోనే కాక, పారిశ్రామిక వాణిజ్య రంగాల లోనూ ప్రగతిని సాధిస్తోంది. మనకు వున్న పట్టణాలు స్థూలతరం అవు తున్నాయి. కొత్తపట్టణాలు ఆవిర్భవిస్తు న్నాయి. విద్యార్థికుల సంఖ్య పెరుగు తోంది. పత్రికల పుస్తకాల కొనుగోళ్ళు హెచ్చుతోంది. కనుక మన మన వూళ్ళల్లో ఈ కనీసావసరాలకోసం పోరాడడానికి ఇదే అదను.

నాగరిక పౌరులుగా మన హక్కులను మనం తెలుసుకోవాలి; మన బాధ్యతలనూ తెలుసుకోవాలి. మన పట్టణాలలో— పొరుగు రాష్ట్రాలయిన తమిళనాడు, కర్నాటక పట్టణాలలోవలె—శుభ్రత వస తులు కల్పించడానికి స్థానిక ప్రభుత్వాల పైన ఒత్తిడి తీసుకురావాలి.

మన తర్వాతి తరంవారికి ఇంతకన్న పరిశుభ్రమైన వాతావరణాన్ని, పరిసరా లను, వసతులను అందించాలి. విద్యా వంతులు, బాధ్యతగల యువకులు, ఆయా పట్టణాలలో మేధావులూ కలిసి ఏ రాజ కీయ పక్షానికి చెందకుండా, కేవలం వూరి బాగే ధ్యేయంగా గల పౌరసంఘాలుగా ఏర్పడాలి. అప్పుడు మనగొంతు వస్తుంది. దానితో ఈ డాన్‌క్విక్ సెట్లను నిలవేద్దాం; 'నా రూపాయకి సరిపడానాగరిక జీవం నాకియ్యి' అని డిమాండ్ చేద్దాం; పొందుదాం.

అలా మనంతట మనమే పూనుకోక పోతే బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఇంకో ఇరవై యేళ్ళ తర్వాత తెలుగు పట్టణాలలో పందులెవరో మనుషులెవరో కను క్కోడం కష్టం.

ఆ తర్వాత, మీ ఇష్టం! □

నగ్నరూపసందర్శనయోగం

రాజకీయ వ్యవహారే లజ్జానకారే

* మచ్చెకంటితో మరుల సర్దుబాటు మరేం మహాపరాధం కాదంటుంది పరాశరస్మృతి

చీకటింటి సర్దుబాటు సీరియల్‌కి రవిచేతే శంఖుస్థాపన చేయించింది కుంతి

మొన్నటి ఎన్నిక సర్దుబాటు పార్టీలో అన్నిట్లో గొప్పది అవకాశవాదమని తేలింది

పెద్దలు చెప్పే నాలుగుముక్కల్లో సహా సర్దుబాట్లు చేసుకుంటే సత్యం బోధపడుతుంది

మా జాతికి తొలిప్రార్థన 'మూత్ర'దేవోభవ!

* తన తల్లికి వైరిమ్మని దీర్ఘరోగి తల్లడిల్ల
మరో మంచి కిటుకుందని తిరోగామి అడ్డుపుల్ల;
'జబ్బుపడిన మనజాతికి జనతాసుధ గొప్పలక్క
నీది నువ్వు తాగిచూడు ఇది ఒకటే జన్మహక్కు'
'కులనిర్మూలనా నిషేధం'లో గొప్ప కృషి చేస్తున్నాం స్మా!

* హరిజనులూ మనవాళ్ళే అనిపించే సృష్టిమాది,
అందుకనే వేరేగా ఊరుచివర ఇళ్ళిచ్చాం!
అగ్రకులం ప్రజలన్నా సరిసమాన దృష్టిమాది,
ఒకటో రెండో నూటికి ఉద్యోగా లిస్తున్నాం!
మరో పదేళ్ళలో మహత్తరమైన 'బావి'

* 'పరమార్థం ప్రవచించే జోడుకొంగలు
వ్యాపారులు నాయకులూ తోడుదొంగలు'
అని కిట్టని వాళ్ళంటే సరిపోతుందా;
పెరుగుతున్న ధరపట్టిక ప్రగతిచాటదా!
మేం ఎప్పుడూ అంతులేని 'బూతుదయ' కలిగివుంటాం

* 'ఆంధ్రులారా, అఘోరించండి!' అనిపిస్తుంది ఇటీవలి ఓ సినిమా చూసొస్తే

'రాక్షసులారా, రాణించండి!' అని శపించక తప్పదు ఆ గ్రాండ్ సక్సెస్ గమనిస్తే

'ఆస్తికులారా, హాయిగా ఉండండి!' అనే సందేశమే ఆ విజయ రహస్యమా? కాదోయి!

'అరగజంచీరా? అంతెందుకండీ?' అనే ఆ దేవత పలుకే మన అభిరుచికి గీటురాయి!

పగిలిన అద్దంలో రెండు ముఖాలు

* కావిలిపాటి విజయలక్ష్మి

పొన్నచెట్టువైపు చూస్తూ కూర్చుంది అరుంధతి. ఆమె శ్రీ కూర్మం రావటం ఇదే తొలిసారి. ఆలయ శిల్పాలు చూసి ముగ్ధురాలయింది. ఆమెకు అమ్మమ్మ చెప్పిన మాటలు గుర్తు వచ్చాయి 'దేవాలయానికి మొదటిసారి చేసే ప్రదిక్షణం శిల్పులకి, రెండవ ప్రదిక్షణం ధర్మకర్తలకి, మూడవ ప్రదిక్షణం దేవుడికి' అని.

సాధారణంగా ప్రతిమనిషీ ఆదరాబాదరా హడావుడిగా ఒక్క ప్రదిక్షణమే చేస్తారు కనుక. శిల్పులే అందుకుంటారు ప్రదిక్షణ నమస్కారం. 'న్యాయం అంతే' అనుకున్న అరుంధతి పెదవులపై హాసరేక విరిసింది.

పిల్లలు అల్లరిగా పొన్నచెట్టు ఆకులూ కాయలూ తెంపుతున్నారు. ఒక అమ్మాయి పిర్యాదుచేసింది. 'చూడండి మేడమ్! రాధి చెట్టు ఎక్కుతూంది' అని.

"ఏయ్, రాధి!" చీర కుచ్చెళ్ళు సవరించుకుంటూ పిల్చింది అరుంధతి.

రాధి చప్పున చెట్టుమీంచి దిగింది.


అరుంధతి ఒక గరల్సు హైస్కూలు హెడ్‌మిస్ట్రెస్. విహారయాత్ర కని, పిల్లల్ని తీసుకొని ప్రయాణమైంది. ఉదయం అరసవెల్లి సత్రంలో బసచేసి కాఫీ టిఫిన్లూ అయ్యాక, 'కూర్మం' వచ్చారు. ఆమెతో మరొక ఐదారుగురు టీచర్లు, రైటరూ, ప్యూను, పనిమనిషీ వచ్చారు. మూడేళ్ళ కొడుకుని కూడా వెంటపెట్టుకు వచ్చింది అరుంధతి. ఆ పిల్లాణ్ని అమ్మాయిలే ఎత్తుకు తిప్పుతున్నారు.

శ్రీకాకుళం, అరసవెల్లి, కూర్మం, ముఖలింగం చూసి మళ్ళీ వెంటనే వెళ్ళిపోయే ప్రోగ్రాం అది. 'ఇహ పోదామా!' అని అరుంధతి అడగటం: ఇంకాసేపుందాం మేడమ్ అని పిల్లలు బ్రతిమలాడే ధోరణిలో అనటం అప్పటికి రెండుసార్లయింది. చెట్లు ఎక్కేవారు కొందరు వంశధార నదివైపు వెళ్ళేవారు కొందరూ. ఆలయ శిల్పాలు శ్రద్ధగా పరికించేవారు కొందరు, అక్కడ స్థలపురాణంచెప్పే బ్రాహ్మణ్ని ఏవో కొంటెప్రశ్నలుచేసి ఆట పట్టించేవారు కొందరు.

వారివైపుచూసి నవ్వుకుంటూంది అరుంధతి! 'యిదే జీవితంలో విలువైన కాలం. తాను బాల్య జీవితం ఎంత

హో యిగాగడిపింది!' అనుకున్న అరుంధతి కనుల్లోకాస్సేపు నీలి నీడలు తారట్లాడాయి.

మళ్ళీకూర్చుంది అరుంధతి. తెలుగు టీచరు గంగాభవాని గలగలాఏదో మాట్లాడుతూంది. దస్కుముందు కూర్చున్న



గుమస్తా. 'అమ్మా. మీరు ఎన్నిటిక్కెట్లు కొన్నారు?' అని అడిగాడు తెలుగు టీచర్ని. అతను అడగటం. ఆమె చెప్పటం. అప్పటికి ఐదవసారి.

"అరవైముగ్గురం. ఆ పుస్తకంలో వ్రాసేసుకోండి జ్ఞాపకముంటుంది" అందామె విసుగ్గా.

ఇంతలో ఒక వ్యక్తివచ్చి టిక్కెట్టు అడిగాడు గుమాస్తాని.

అప్రయత్నంగా అటువైపు చూసిన అరుంధతి చూపులలా నిల్చిపోయాయి. "కేశవ్! ఎంత కాలానికి చూసింది అతన్ని?"

యధాలాపంగా తలెత్తి చూసిన కేశవ్....'మీరు .... నువ్వు' అన్నాడు తడబాటుగా. అదేక్షణంలో, 'మీరు.... నువ్వు' అంది అరుంధతి.

తర్వాత ఇద్దరూ ఒకేసారి నవ్వారు.

"నేను అరుంధతిని" అంది అరుంధతి.

"గుర్తుపట్టానులే .... ఏమిటిలా వచ్చావ్? నువ్వెక్కడ?" అడిగాడు కేశవ్.

గడగబా దేవుని దర్శనం చేసుకు

వచ్చిన కేశవ్‌కి తనకో టీచర్స్‌తో, కలసి సింహద్వారం దాటి వెళ్ళిపోతూన్న అరుంధతి కనిపించింది.

ఆలయం ముందు చిన్న మంటపంలో చతికిలబడ్డాడు కేశవ్. అరుంధతికి ఇంకా నామీద కోపం పోలేదయి ఉంటుంది. నేను తిరిగి వచ్చేలోపల వెళ్ళిపోయింది. పోన్లే. అడ్రసు చెప్పిందిగా. వెళ్తాను' అనుకొని మళ్ళీ లోపలికి వెళ్ళి దేవాలయంమీద చెక్కిన శిల్పాలు చూశాడు. మరొకసారి గర్భగుడిలోని దేవుణ్ణి చూశాడు. మళ్ళీ వచ్చి ఇవతల కూర్చున్నాడు. అతని దృష్టి పొన్నచెట్టుమీద పడింది.

"అదేం చెట్టు?" అడిగాడు అక్కడ కూర్చున్న గుమాస్తాని.

"పొన్నచెట్టు" చెప్పాడతను.

పొన్నచెట్టు అని వినేసరికి అతని ముఖమెందుకో ఉదాసీనంగా మారింది. 'పొన్నచెట్టులో పొద్దుదూరింది' అని తను పాడితే 'ఛీ, పో! చెట్టులో పొద్దుదూరట మేమిటి? అదేం పాట' అని గలగలా సెలయేటి రొదలా నవ్వేది అరుంధతి. ఆ నవ్వుకోసం తనా పాట పాడేవాడు. ఈ చెట్టు ఆమెకు గతాన్ని గుర్తుచేసి ఉంటుంది. అరుంధతి పెళ్ళి అయి అత్త వారింటికి వెళ్ళిపోయిందని విన్నాడు. అమ్మ తనను పెళ్ళి చేసుకోమని బ్రతిమిలాడింది. తిట్టింది. ఏడ్చింది కాని తను అంగీకరించలేకపోయాడు. అరుంధతి తన మమతని మనస్సుని గాయపరిచింది. ఆమె లేని జీవితం తనకు అక్కరలేదనిపించింది. ఆమెతోడిదే జీవితమని నమ్మి కమ్మని కలలు కన్నాడు తను. తన అభిప్రాయాలు ఆమె ఇంత సీరియస్‌గా తీసుకుంటుందని, తననొక హృదయంలేని మనిషి క్రింద జమకడుతుందని, వివేకశూన్యుడి క్రింద అంచనా కడుతుందని, ఇంకా తనమనస్సుతో చెలగాటమాడిందనీ ఊహించలేకపోయాడు.

ఓనాటి తమ సంభాషణ దృక్పథంలో మెదిలింది కేశవ్‌కి.

విశాఖలో, బీచ్ ఒడ్డున సిమెంటు బెంచీమీద కూర్చుని గలగలా ఏవో కబుర్లు చెప్పే అరుంధతి "అతనెవరు?" అనే తన ప్రశ్నకు కంగారుపడినట్లయి, "ఎవరు?" అని ఎదురుప్రశ్న వేసింది.

"అతను....నువ్వు హాస్యం చేస్తున్నావు. అతను నీ జబ్బ పట్టి లాగుతున్నాడు. మీ పెరటిలో జామిచెట్టుక్రింద గుర్తురావటంలేదూ? నిన్న సాయంత్రం" అన్నాడు కేశవ్.

"ఓ" అని నవ్వి, "అతనా?మా బావ" అంది తేలిగ్గా అరుంధతి.

కేశవ్ ముఖం ఉదాశీనంగా, గంభీరంగా మారిపోయింది.


"ఏం? ముఖం అలా పెట్టావు జెలసీనే!" కవ్వించింది అరుంధతి.

"జెలసీ అనుకో. మరేమన్నా అనుకో. ఆ సంఘటన చూసిన నా గుండెల్లో మంట లేచింది. అరూ, ఎంత బావైనా నువ్వలా ప్రవర్తించటం బాగోలేదు."

అతనిముఖంలోకి పరిశీలనగా చూసింది అరుంధతి. అతనిలోని అసలు మనిషిని చదవటానికి ప్రయత్నిస్తూ.

అతనామెను గమనించలేదు. "నాకు ఎవరన్నా సరే, అలా పరాయి మగ

జ్యోతి కథకార్టూన్ — పగిలిన అద్దం....



వాడితో చనువుగా మాట్లాడటం గిట్టదు. ఇంకా షోకులు చేసుకొని బజార్లంట తిరగటం, సోషల్ పేరుతో మగవాళ్ళ బుజాలు కలిపి తిరగడం, ఇవన్నీ నాకు ఇష్టం కాదు. నువ్వు వీధి గుమ్మం దాటాలంటే ముస్తాబవుతావు. అందమైనదానివేమో! అందరి కళ్ళూ నీమీదే ఉంటాయి. అప్పుడు నేనెంత బాధపడతానో చెప్పటానికి నాకు మాటలు చాలవు" అన్నాడు కేశవ్.

"అయితే నీతో కష్టమేనే!" అంది అరుంధతి. అతని ముఖంలోకి సూటిగా చూస్తూ.

నవ్వి! "నా అభిప్రాయాలు దాచకుండా చెప్పాను. అంతే. నన్ను పెళ్ళిచేసుకుంటే నేను ఒక రాక్షసుడిలా ప్రవర్తిస్తానని అనుకోకు" అన్నాడు అరుంధతివైపు చూసి, చూపులు వాల్చేస్తూ.

"ఒకవేళ నీ ఇష్టానికి అనుగుణంగా ప్రవర్తించలేకపోతే?"

"ప్రవర్తించ గలిగేటట్లు ప్రయత్నిస్తాను."

అరుంధతి మాట్లాడలేదు. తల వంచి నేలచూపులు చూస్తూ మౌనంగా ఉండిపోయింది.


"కొట్టి తిట్టి హింసిస్తానని అనుకోకు. సరే. మీ బావవాళ్ళు వెళ్ళిపోయారా?" అడిగాడు కేశవ్.

"నిన్న రాత్రి ట్రెయినులో వెళ్ళిపోయాడు. ఇంతకీ అతనికి పెళ్ళయింది. ఇద్దరు పిల్లల తండ్రి." అంది అరుంధతి నవ్వబోతూ.

"అతనికి బుద్ధిలేదు. వయసువచ్చిన పిల్లను అలా తాకవచ్చా."

"మామయ్య కూతుర్ని గదా!"

"ఐతేమాత్రం? హద్దుండాలి దేనికయినా."





కేశవర్ధినిని

మీరు తలకు రాసుకొనే నూనెలో కలిపి ఉపయోగిస్తే అధికంగా మంచి గుణాన్ని పొందుతారు. మీ తల వెంట్రుకలు ఒత్తుగా రోజు రోజుకీ పొడుగ్గా పెరుగుతాయి,

దక్షిణ భారతదేశపు సాంప్రదాయిక కేశ సౌందర్య రహస్యమే కేశవర్ధిని. మీరు వాడుకొనే తలనూనెలో కేశవర్ధినిని కలిపి ప్రతీ రోజూ తలకురాసి తల చర్మానికి అంటేటట్లు చేయండి. మీ తల వెంట్రుకలు ఊడి పోకుండా జేసి ఆరోగ్యవంతంగా అందంగా పెరిగించడానికి ఇదేమంచి మార్గము ఇప్పుడే కేశవర్ధినిని ఉపయోగించడం మొదలు పెట్టండి. కేశవర్ధిని సాధారణ తల నూనెకాదు. దీన్ని కొబ్బరినూనె లోనో లేక మీరు వాడే ఇతర తల నూనెలోనో కలిపి వాడాలి.

కేశవర్ధిని ప్రొడక్ట్స్, ఆర్కాటు రోడ్డు, మద్రాసు-600 087

OBM 3B37 TG

"వెళ్దామా" లేచి నిల్చుంది అరుంధతి.

తానూ లేచి నిల్చున్నాడు.

తమ ఇంటివైపు రోడ్డు చివర ఇద్దరూ విడిపోయారు. ఎవరి ఆలోచనలతో వారు నడిచారు కాని తోవలో ఏమీ మాట్లాడుకో లేదు.

అరుంధతి కేశవ్ ఇరుగు పొరుగు ఇళ్ళ వారు. చూపులతో ప్రారంభమైన ఆ వారి ప్రేమ మాటలవరకూ వచ్చింది. పెళ్ళి అంటూ చేసుకుంటే అరుంధతినే చేసుకుంటాను లేకపోతే జీవితాంతం ఇలానే వుండిపోతాను అనే నిశ్చయానికి వచ్చాడు కేశవ్. అంతేకాదు. ఆ అభిప్రాయం తల్లి దగ్గర వ్యక్తంచేసి చీవాట్లు తిన్నాడుకూడా.

అరుంధతీ అదే నిశ్చయానికి వచ్చింది. కాని ఎవ్వరికీ తన అభిప్రాయం చెప్పలేదు. తల్లితండ్రులు తనకు ఏవో సంబంధాలు ఉన్నాయనుకోవటం వింటూంది. చూపులు వగైరా జరిగితే. తనకు నచ్చలేదని వాయిదా వెయ్యొచ్చని అనుకుంటుంది. ఉదయంలేస్తూనే తను కేశవ్ని చూడాలి. తను లేచి జామచెట్టు క్రింద పళ్ళు తోముకుంటూ కూర్చుంటుంది. అతను డాబామీద పచార్లు చేస్తూంటాడు. రోజు మొత్తంలో ఒకర్ని ఒకరు చూడందే నిలవలేని పరిస్థితికి వచ్చారిద్దరూ.

"వీడేమిటి ఇలా అంటున్నాడు. పరువు ప్రతిష్టలేంగాను." అని తల కొట్టుకు ఏడుస్తూంది కేశవ్ తల్లి. ఆమెకు అతను ఒక్కడే కొడుకు. పెద్దచదువు చదివాడు. బోలెడు ఆస్తులున్నాయి. మంచి సాంప్రదాయమైన కుటుంబంలోని అందమైన పిల్లను కోడలిగా తెచ్చుకోవాలని ఉందామెకు. అరుంధతిని చూస్తూంటే ఆమెకు ఒళ్ళు మండుతూంది. తన కొడుకుని వలలో వేసుకుందని బాధపడిపోతూంది. పిల్లచిన్నదైనా 'జాణ' తల్లితండ్రులైనా కూతుర్ని అదుపులో పెట్టుకోరు అని పళ్ళు కొరుకుతూంది.

మర్నాటి ఉదయం జామచెట్టు క్రింద కనుపించలేదు కేశవ్కి అరుంధతి. కారణం ఊహించలేక కలవరపడ్డాడు.

రెండుమూడు రోజులు గడిచాయి. అరుంధతికోసం, ఆమె చూపుల్లో చూపులు కలపడంకోసం ఆరాటపడుతూన్న కేశవ్కి నిరాశే ఎదురయ్యింది.

అరుంధతి అప్పుడప్పుడు అటూ ఇటూ తిరుగుతూ కనుపిస్తూంది. కాని తనవైపు చూడటంలేదు. తనవైపు చూడకుండా ఎలా వుండగలుగుతుంది? అతనికేమీ తోచటంలేదు. 'నువ్వు ఆ అమ్మాయిని ఏమైనా అనివుంటావు' అని తల్లి మీద కోపగించుకున్నాడు.

"నాకేం తెలుసురా ప్రారబ్ధం. ఆ పిల్లతో నేనెప్పుడు మాట్లాడాను?" అందావిడ.

తర్వాత మూడవరోజు అరుంధతి అన్నకొడుకు నాలుగేళ్ళ శ్రీను చిన్న కాయితం మడత కేశవ్ చేతిలోపెట్టి అతనిచ్చిన చాకెలెట్ తీసుకొని తుర్రున పారిపోయాడు. అసలు చిన్నపిల్లలంటె ముద్దు కేశవ్కి. బొద్దుగా తెల్లగావుండే శ్రీనంటే ఇంకా ఇష్టం. ప్రతి సాయంత్రం. 'మామయ్యగారూ' అంటూ వస్తాడు కేశవ్ ఇంటికి శ్రీను.

"మామయ్యగారూ" ఆ పిలుపులో ఏవో అర్థాలువెతికి పరవశమౌతాడు కేశవ్. కాస్సేపు కబుర్లుచెప్పి చాకెలెట్

తీసుకొని వెళ్ళిపోతాడు శ్రీను. అది ఐదారు నెలలుగా ఐన అలవాటు. అరుంధతిని ఆరాధించటం ప్రారంభించాకే శ్రీనుని మచ్చికచేసుకోవటం మొదలు పెట్టాడు కేశవ్. అంతకుముందు బుగ్గలు గిల్లి ఎత్తుకు ముద్దాడి వదిలేసేవాడు కాని అతను తనదగ్గరకు ప్రతిరోజు రావాలని చాకెలెట్లు ఇస్తున్నాడు ఇప్పుడు.

మీ అత్త ఏంచేస్తూంది? అడుగుతాడు కేశవ్. ఏదో చెబుతాడు శ్రీను. ఇంకా అత్తగురించి ప్రశ్నలువేసే కేశవ్‌కి ముద్దు ముద్దుగా జవాబులిస్తాడు శ్రీను.

ఇవ్వాళ కాయితమేమిటో? 'అత్త ఇమ్మంది' అని చేతిలో పెట్టాడు. ఇంత వరకూ తమ మధ్య ఉత్తరాలు నడవ లేదు, ఇద్దరికీ భయమే, ఐనా అవసరం లేదనిపించింది. ఏమిటవిరాపింది అరుం ధతి? అతని గుండెలు పీచు పీచు మంటు న్నాయి. కాయితం తీసుకొని గదిలోకి వెళ్ళి, తలుపులు మూసుకున్నాడు.

కాయితం మడత విప్పుతూంటె అతని చేతులు వణికాయి. పంక్తుల వెంట నడిచాయి చూపులు.

"కేశవ్, ఇవ్వాళనుంచీ మనం ఉత్త స్నేహితులం. లేదా ఇరుగుపొరుగువారం. అంతే. ఇదివరకు మనకు ఉండే అభి ప్రాయానికి స్వస్తిచెప్పు. నేను యెంతో ఆలోచించి నిన్న అర్ధరాత్రివేళకు ఈ నిర్ణ యానికి వచ్చాను. నేను కనిపిస్తాననీ, నన్ను చూడాలనీ, డాబామీద పచార్లు చెయ్యకు. మా అమ్మ అంటూంది ప్రతి రోజు—'ఆ అబ్బాయికి ఏం బుద్ధి లేదు! చదువుకున్నవాడు మళ్ళీ. పెరట్లో మెసిలే ఆడవాళ్ళవైపు అలా చూస్తాడేమిటి?' అని. కారణం ఏమిటి అని నన్ను ప్రశ్నించకు. ఐనా నీకు ఆ అవకాశం ఇవ్వటం లేదులే. ఈ ఉత్తరం నీ చేతికి అందేవేళకు నే నీ ఊర్లో ఉండను. మా పిన్నిగారింటికి వెళ్తున్నాను. మరి సెలవ్. గతం పీడకలగా విస్మరించు—

అరుంధతి."

రెండుసార్లు, మళ్ళీ మళ్ళీ, ఎన్నిసార్లు చదివాడో ఉత్తరం! 'అరుంధతి ఎందు కిలా అభిప్రాయం మార్చుకుంది? తా నేం అపరాధం చేశాడని?' ఎంత తల కొట్టు కున్నా కారణం ఊహకు అందలేదు' చాలాసేపు తర్వాత తట్టింది. 'తన అభి ప్రాయా లామెకు నచ్చలేద'ని.


తాను కట్టుకున్న బంగారు ఊహా సౌధాలు ఇసుకలో కట్టిన పిచ్చికగూళ్ళలా కూలిపోయాయి. 'తను అంత తొంద రగా బయటపడి ఉండాల్సింది కాదు. ఆమె తన స్వంతమైన తర్వాత, తన ఇష్టాయిష్టాలు ఆమెకు తెలిపి ఉండాల్సింది' అని నొచ్చుకున్నాడు.

ఇన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత అనుకోకుండా కనిపించింది ఇవ్వాళ అరుం ధతి. తనతో మాట్లాడటం ఇష్టంలేదో ఏమో, తనకు మాట్లాడే అవకాశమివ్వ కుండా వెళ్ళిపోయింది. దీర్ఘంగా నిట్టూర్చి లేచి నిల్చున్నాడు కేశవ్.

వాచ్ చూసుకొని బస్ టైమయ్యిందని అనుకొని గబగబా అడుగులు వేశాడు. ముష్టివాళ్ళు కాళ్ళకు అడ్డం పడితే తప్పించుకుంటూ.

*　　*　　*

తాను కేశవ్‌నిచూసి పది సంవత్సరాలు దాటింది. కాని అప్పటికీ ఇప్పటికీ ఓలానే



వున్నాడు కేశవ్. ఆ చూపు ఆ నవ్వు తనను ఓనాడు పిచ్చిదాన్ని చేసిన ఆ రూపంలో ఏమి మార్పు రాలేదు. 'వస్తానుండు' అని వెళ్ళాడు. వచ్చి ఏమి చెప్పాలని?' అతన్ని ఎంత పిచ్చిగా ఆరాధించింది? అతనితో జీవితం ముడిపెట్టుకొని ఎన్ని కమ్మని కలలు కన్నది? అతనూ తనలానే తనను ఆరాధిస్తున్నాడనుకుంది కాని, ఉత్త అనుమాన పిశాచమని ఊహించిందా?

గతం సుడులు తిరిగిందామె దృక్పధంలో.

అవ్వాళ 'విశాఖ' బీచ్‌లో ఏదో చెప్పకూడనిది నోరు జారినట్లు ఫీలయ్యాడు కేశవ్. అతను తన మనసును విప్పి అలా చెప్పకపోతే, అతనెలాంటి మనిషో తనకీ నాటికీ అర్థమయ్యేదికాదు. అతని చూపుల్లో ఆ ఆకర్షణలో ఉన్న మత్తులో కొట్టుకుపోయేది. అతనేమిటో తెలియకుండానే అతని సొత్తయిపోయేది. ఓహ్. భగవాన్. ఎంత దయామయుడివి నువ్వు! ఆ అనుమాన పిశాచం తన భర్త అయి జీవితం నరకం కాకముందే అతనేమిటో తెలియజేశావు. అని భగవంతుడికి కృతజ్ఞతతో నమస్కరించింది. గబగబా ఇంటికి వచ్చింది

ఆ రాత్రి తనకు అన్నం సయించలేదు. సరిగా నిద్రపట్టలేదు. ఉదయం లేస్తూనే, ఎదరింటి గోపాలం మేస్టారి కేకలు వినిపిస్తున్నాయ్.

"ఎన్నిసార్లు చెప్పాను. వెధవ్వేషం. అసలు నువ్వు సినిమాకు వెళ్ళింది ఎందుకే, వాణ్ణి చూడ్డానికి కదూ" ఇహ వినలేక పోయింది. ప్రతి రోజూ వినే మాటలే అవి. అతనికి భార్యమీద అనుమానం. మంచి చీర కట్టనివ్వడు. పువ్వులు


గంగ, యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
త్రివేణి వక్కపొడి
TRADE MARK
Regd No.169505
TRIVENI
PARIMALA
NUT POWDER
త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని
మేనేజింగ్ పార్టనర్... దేసు వెంకటసుబ్బారావు
పోర్టురోడ్ .... మచిలీపట్నం (ఆంధ్ర)
- బ్రాంచీలు హైదరాబాద్, సికింద్రాబాద్, ఏలూరు, కాకినాడ, గుడివాడ, విజయవాడ

ముడవనివ్వడు. వీధి గడప దాటనివ్వడు. ఆమె తన స్వంత అన్నదమ్ముడితో మాట్లాడినా ఏం మాట్లాడిందో ఎవరికి రాయబారం పంపిందో! అని ఊహించి ఆమెను హింసిస్తాడాయన.

కేశవ్ తన భర్త ఐతే! కేశవ్ రూపం గోపాలం మాష్టారులా కనిపించింది. వద్దు వద్దు త నలాటి ఊబిలో కూరుకుపోయి గిలగిల తన్నుకోకూడదు. తప్పించుకోవాలి. కేశవ్‌ని మరి చూడకూడదు. ఆ ఆకర్షణనుంచి తప్పించుకోవాలి, లేదు, కేశవ్‌కి దూరంగా ఎక్కడికన్నా వెళ్ళిపోవాలి. మరి, కాదు. వద్దు, అనకుండా పెద్దలు కుదిర్చిన సంబంధం వప్పేసుకోవాలి.

ఈ నిర్ణయాన్ని దృఢం చేసుకోటానికి రెండురోజులు పట్టింది. కేశవ్‌కి ఉత్తరం వ్రాసి పంపించాలనే నిర్ణయానికి వచ్చింది.

ఉత్తరం ఎన్నిసార్లు వ్రాసిచించిందని? 'అలా కాదు, అలా కాదు' అంటూ. చివరన ఒక ఉత్తరం బాగుందని శ్రీనుగాడిచేత పంపించింది. తర్వాత ఆ ఉత్తరం సారాంశం అతనికి అర్ధమవుతుందో కాదో ఇంకా విపులంగా వ్రాయవలసింది అనిపించింది. కాని నువ్వు అనుమానవు మనిషివి అని వ్రాసేస్తే మళ్ళీ కాదు. నేను మంచివాడినని నమ్మించబోవటం, క్షమాపణలూ, వేడికోలు. ఎందుకు ఇలా వ్రాయటమే మంచిది. మళ్ళీ అతని మాటల్లో మెత్తబడి. మళ్ళీ ఈ నిర్ణయం మార్చుకుంటే గోపాలం మాష్టారి భార్య జీవితానికీ, తన జీవితానికీ, పెద్ద వ్యత్యాసమేమీ ఉండదు. అప్పుడు తనవారంతా తననే నిందిస్తారు. మేము చెబితే విన్నావుకావు అనుభవించు అంటారు. పిన్నిగారింటికి వెళ్ళిపోయింది కేశవ్‌ని తప్పించుకోవటానికి. అమ్మ పిన్నికి సంబంధాలు చూడమని వ్రాసింది.

నరసింహంగారు తనకు నచ్చి పెళ్ళికి వప్పుకుందా? నల్లని ముఖం తెల్లని పలువరుస. ఒకసారి చూస్తే, మళ్ళీ అతన్ని చూడాలనిపించని రూపం. ఐతే అతను చాలా మంచిమనిషి. అని అందరూ అన్న మాట. పైగా అతను ఇంజనీరు. కట్నం ఇంత కావాలని అడగలేదు. బాబయ్య 'కట్నం యెంత?' అని అడిగితే పొడిగా నవ్వేసి 'మీ శక్తి. మీకు తోచినది ఇవ్వండి మీ అమ్మాయికి. ముందు ఆ అమ్మాయికి నేను ఇష్టం అవునో కాదో కనుక్కోండి' అన్నాడట. దానితో అతని మంచితనం మరో అంగుళానికి పెరిగింది.

ఆ నెలలోనే తన పెళ్ళయింది. సెలవు లేదంటే అటునుంచి అటే మద్రాసు వెళ్ళిపోయింది. అతని వ్యక్తిత్వం, ఉద్యోగం జీతం తనను ఆకర్షించాయి కాని అతని రూపం తనను ఆకర్షించలేదు.

నచ్చని అతని రూపాన్ని గురించి ఆలోచిస్తూ మౌనంగా ఉండిపోతే "ఏం? అరూ! డల్‌గా ఉన్నావు. ఎటన్నా వెళ్దామా!" అడిగేవాడు. ఆ గొంతులో ఎంత ఆప్యాయత! ఎంత అనురాగం!

అతను నెల మొత్తంలో యింట్లో ఉండేది కొద్ది రోజులే. ఆ కొంచం రోజులూ అతన్ని తను మనస్పూర్తిగా సంతోషపెట్టలేకపోయేది. 'మంచి మన

స్తున్న ఇతనికి దేవుడు మంచి రూపం ఎందుకివ్వలేదో! ఇతనికి కేశవ్ రూపం వస్తే ఎంత బాగుండేది' అనుకునేది.

చీరలూ, నగలూ, సినిమా, షికార్లూ, తను ఏం కోరినా అతను కాదనలేదు. తనకు జ్వరం వస్తే, జలుబుచేస్తే! ఎంత కంగారు పడిపోయేవాడని!

ఆప్యాయంగా అతన్ని తన చేతులు చుట్టుకోలేదెప్పుడూ. "పెళ్ళం... ఇంత కాలమైనా నీకు సిగ్గు పోలేదు" అని నవ్వుకుంటూ తన చేతుల్ని అతనిమీద అతనే పడేసుకునేవాడు వాడిన తోటకూరకాడలా తన చేతులు వ్రేలాడేవే కాని అతన్ని అత్తుకునేవి కావు. తన మనసు మందలించినా, అవి వినేవి కావు.

తను తల్లి కాబోతూందని తెలుసుకున్న రోజు, అతని ముఖం వెయ్యిరేకుల పద్మంలా వికసించింది.

తనను ఎంత అపురూపంగా చూసేవాడు! "మనిద్దరిమధ్యా పాపాయి. ఇహ డబ్బు దుబారా చెయ్యకూడదు" అని ఎన్నిసార్లు అనుకునేవాడు. అప్పుడే తన పేర పదివేల రూపాయలకు ఇన్సూర్ చేశాడు.

అతని ప్రతిరూపం తన కడుపులో కదులుతూంది. అప్పుడప్పుడే అతన్ని తను ప్రేమించటం నేర్చుకుంటూంది.

క్యాంపు వెళ్ళిన అతను తిరిగిరాలేదు. అతని శవాన్ని చూడటానికి తాను వెళ్ళింది.

విధి ఎదురుదెబ్బతీసిందని మ్రాన్పడిపోయింది. తన బ్రతుకేమిటో తను ఊహించలేకపోయింది. ఆ ఉన్మాదావస్థలోనే బాబుని ప్రసవించింది.

తల్లితండ్రులూ, తోబుట్టువులూ, తన బి. ఇ. డి. ట్రయినింగు గుర్తుచేశారు. తనకు ఉద్యోగంకోసం నాన్న- కాళ్ళు అరిగేటట్లు తిరిగారు.

తాను కొత్తజీవితం ప్రారంభించింది. పిల్లలు, స్కూలు, వారికి పాఠాలు చెప్పటం గతం మరవలేకపోయినా, విస్మరించటానికి ప్రయత్నిస్తూంది.

బ్రతికి ఉండగా తన హృదయంలో స్థానం సంపాయించుకోలేక పోయిన నరసింహంగారు ప్రపంచంనుంచి తప్పుకొని తన హృదయాన్ని ఆక్రమించారు.

బాబు ప్రతి కదలికలో అతని రూపం దోబూచులాడుతుంది. అతనితో తను గడిపిన రోజులు గుర్తు వస్తాయి. పశ్చాత్తాపం, బాధ మనస్సు వికలమౌతుంది. ఇప్పుడాయన కనిపిస్తే పాదాలు పట్టుకొని తన నిలా శిక్షించారెందుకు? అని ప్రశ్నించాలని. తన తప్పుకి ఇంత ఘోరమైన శిక్ష విధించటం న్యాయం కాదనీ, ఏడవాలనిపిస్తూంది.


అవ్వాళ సముద్రపు ఒడ్డున చూడటమే మరి కేశవ్‌ని తను చూడలేదు. తను పుట్టినింటికి మొదటిసారి వచ్చినప్పుడే అమ్మ చెప్పింది. కేశవ్‌కి ఉద్యోగమైంది, వాళ్ళీ ఊరునుంచి మకాం ఎత్తేశారని.

మళ్ళీ ఇవ్వాళ చూసింది కేశవ్‌ని.

"దిగండి మేడమ్" సన్నని గొంతు. ఆమె గతాన్ని చెరిపేసింది.

అరసవెల్లి ఆలయంముందు ఆగి ఉంది బస్సు. వాస్తవంలోకి వచ్చింది అరుంధతి.

* * *



వెయిటింగ్ రూంలో ఎవరో తనకోసం వచ్చి కూర్చున్నారని, ప్యూన్ చెప్పగానే గబ గబా అటువైపు నడిచింది అరుంధతి.

"సారీ—వర్కింగ్ అవర్సులో వచ్చి నిన్ను డిస్టర్బ్ చేసి ఉంటాను...." కేశవ్ గొంతు.

లోపలికి వస్తూనే ఉలిక్కిపడింది అరుంధతి

"ఓ. నువ్వా! లేదులే" అని నవ్వి, "కూర్చో కూర్చో ఏమిటిలా వచ్చావ్?" అతి మామూలుగా, ఎటువంటి తొట్రుపాటూ. వ్యక్తం కాకుండా అంటూ ఓ కుర్చీలో కూర్చుంది అరుంధతి.

"ఏంలేదు. అప్వాళ కూర్మంలో నేను వచ్చేదాకా నిలవకుండా వెళ్ళిపోయావు. నీ వెంట వచ్చి మాట్లాడాలనుకున్నాను. కాని అంతమందిలో బాగోదు. ఎప్పుడో మాట్లాడవచ్చు అడ్రసుందికదాని వెళ్ళిపోయాను. నేను శ్రీకాకుళంలో జాబ్ చేస్తున్నాను. రెండు నిమిషాలు నాతో మాట్లాడటానికి వీలుంటుందా?" గబ గబా అన్నాడు కేశవ్.

"ఉండు. క్లాసు సోషల్ టీచరుకి వప్పగించి వస్తాను" అని బయటకు వెళ్ళి మళ్ళీ ఐదు నిమిషాల్లో తిరిగివచ్చి కూర్చుంటూ, "ఆ చెప్పు ఏమిటి మాటలు? నీ భార్యా పిల్లలు అంతా క్షేమమేనా?" అడిగింది అరుంధతి నవ్వుతూ.

ఆమె కనుల్లోకి లోతుగా చూపి, అదోలా నవ్వి "భార్యా. పిల్లలూ. ఆ అదృష్టం నేను విశాఖ బీచిలో పారేసుకున్నాను. అరూ! సారీ.... అరుంధతీ! ఇప్పుడు మీవారెక్కడ?" అడిగాడు కేశవ్.

తల వంచిన అరుంధతి కనుల్లో నీలి నీడలు తారట్లాడాయి. వెంటనే నీటితో నిండాయి.

ఆమె ఫాలాన్న ఉన్న తిలకంవైపు అనుమానంగా చూశాడు కేశవ్.

రెండు నిమిషాలు నిశ్శబ్దం తర్వాత, కనులు వత్తుకుని ఒకసారి కేశవ్ ముఖం లోకి చూసి తన గురించి క్లుప్తంగా చెప్పి, "నువ్వు ఎందుకు పెళ్ళి మానుకున్నావు?" అడిగింది అరుంధతి.

"అమాయకురాలైన ఒక ఆడపిల్ల మెడలో తాళికట్టి ఆమెను అన్యాయం చెయ్యటం ఇష్టం కాక...." అన్నాడు కేశవ్.

"అన్యాయమా? ఎందుకు చేస్తావ్?" అన్న అరుంధతి ప్రశ్నకు—

"మనస్సు చొక్కా-లాటిది కాదు, అరుంధతీ...." అన్నాడు నవ్వుతూ.

"కేశవ్!...." అంది అరుంధతి కంపన స్వరంతో. ఆ నవ్వు ఆమె గుండెల్ని పిండింది.

"అవును. ఎప్పుడో నా మనస్సు ఒక స్త్రీ పాదాలముందు పారేసుకున్నాను. అది మరొక స్త్రీకి ఇవ్వటానికి తిరిగి రానం టూంది."

మౌనంగా తల వంచి ఉండిపోయింది అరుంధతి. ఆమె మనస్సు గందర గోళంగా ఉంది. ఐతే ఏమిటంటా డిప్పుడు! 'అసలు ఎందుకు వచ్చాడు.' ఆమెకు యిబ్బందిగావుంది. అతను తొందరగా వెళ్ళిపోతే బాగుండును అనిపిస్తూంది.

"ఇప్పుడైనా నాకు అభ్యంతరంలేదు అరూ, నిన్ను ప్రేమిస్తున్నాను. నిన్ను స్వీకరించగలను" అని ఆమెతో ఎలా చెప్పాలి? కేశవ్ గుండె ఎందుకో వేగంగా కొట్టుకుంటూంది. గుండె చీల్చుకు వచ్చే మాట పెదవుల దగ్గర ఆగి పోతూంది.

క్షణాలు దొర్లాయి బరువుగా.

"అరూ!"

తలెత్తి చూసింది అరుంధతి ఎదురుగా.

"నిన్నూ నీ బాబునీ పువ్వులో పెట్టి చూసుకుంటాను. నన్ను.... నన్ను.... అంగీకరించగలవా? పెళ్ళికి అంగీకరించ గలవా?" గబగబా తడబాటుగా అడిగేసి అరుంధతి ముఖంలోకి చూశాడు కేశవ్.

చివాలున లేచి నిల్చుని, గలగలా నవ్వేసి "ప్లీజ్ ఎక్స్‌క్యూజ్‌మీ కేశవ్.... మనస్సు చొక్కా-లాటిది కాదు నిజమే. అంతేకాదు, అద్దంలాంటిదని కూడా వినే వుంటావు. ఏదో సంకోచంతో పగిలింది. పగిలిన అద్దంలో రెండు ముఖాలు చోటు చేసుకున్నాయ్. అవి నా బతుకిని చిద్రా-చిద్రం చేశాయి. ఇప్పుడు నాకు చలించే మనస్సు, ప్రేమించే హృదయం రెండూ లేవు. ఇప్పుడు, నేను ఈ లోకంలోకి తెచ్చిన 'బాబు' కోసం జీవించి శ్రమించే యంత్రాన్ని అంతే, వెళ్ళిపో. కేశవ్, గతం మరచి జీవితం సుఖంగా మల చుకో" అని వచ్చిన అతిధిని వదిలి చర చరా, తన క్లాస్‌రూమ్‌వైపు నడిచింది అరుంధతి. □

మినీ కథ

ముక్తి

విష్ణువాలయం or విష్ణాలయంలో పురాణ కాలక్షేపం జరుగుతోంది. సుబ్రహ్మణ్య శాస్త్రి శ్రావ్యంగా చెబుతున్నాడు. అందరికీ అర్థమయ్యేలా చెబుతున్నాడు. అతని గొంతుకలో గంభీరతవుంది. మెత్తదనం వుంది. చూడగానే అందర్నీ ఆకట్టుకునే రూపం అతనిది. పసిమి పచ్చని ఛాయ. నిగనిగలాడే గడ్డం. మెళ్ళో బంగారు గొలుసు. తాంబూలం నములుతుండడం వల్ల ఎర్రగా కన్పించే పెదవులు.

జనం శ్రద్ధగా వింటున్నారు. మధ్య మధ్యలో చాలా చక్కగా చెబుతున్నాడు కదూ అనుకుంటున్నారు. పురాణకాలక్షేపం వారం రోజులనుంచి జరుగుతోంది. ఇవేళ ఆఖరురోజు కావడంతో జనంచాలా ఎక్కువ మంది వచ్చారు

జనన మరణాలగురించీ, పాపపుణ్యాల గురించీ, స్వర్గ నరకాల గురించీ చెప్పి, చివరగా మోక్షప్రాప్తి గురించి చెబుతున్నాడు. జనం తన్మయత్వంతో వింటున్నారు. మోక్ష సాధనానికి దైవచింతన అవసరమనీ, కామ క్రోధ మద మాత్సర్యాల్ని వదలుకోవడం ముఖ్యమనీ సుబ్రహ్మణ్యశాస్త్రి వుదాహరణలతో సహా చెబుతున్నప్పుడు శ్రోతలు బుద్ధిగా భయగా చెంపలేసుకుని మరీ విన్నారు.

రాత్రి పన్నెండు గంటలకి పురాణ కాలక్షేపం ముగిసింది. సుబ్రహ్మణ్యశాస్త్రి కార్యనిర్వాహకులు యిచ్చిన వెయ్యిరూపాయలూ తీసుకున్నాడు. ఈ వారం రోజులుగా ప్రేక్షకులు చదివించిన మరోనాలుగు వందలు ముట్టేయి. తర్వాత మోటార్ సైకిల్ స్టార్ట్‌చేసి దగ్గరలోనేవున్న పట్నానికి బయలుదేరాడు సుబ్రహ్మణ్యశాస్త్రి

ఒంటిగంటకు ఇంటితలుపు కొట్టేడు. సరోజ తలుపుతీసింది. బద్ధకంగా నవ్వుతూ చూపింది. తర్వాత తలుపు వేసింది. సుబ్రహ్మణ్యశాస్త్రి ఆమెని దగ్గరకు తీసుకున్నాడు. సంచిలోంచి ఓల్డ్‌టావరెన్ విస్కీ తీశాడు. ఆమె గ్లాసులు కడిగి తెచ్చింది. అమెకో గ్లాసు యిచ్చాడు. మొదట వద్దు అంది. తర్వాత అతని తృప్తి కోసం తీసుకుంది.

"మళ్ళీ రేపు వెళ్ళాలా"

"అక్కర్లేదు. ఈరోజుతో యిక్కడ ఐపోయింది "

"ఐతే మళ్ళీ ప్రోగ్రాం దొరికే వరకూ వుంటారన్నమాట."

"అబ్బే. రేపు పూరెళ్ళాలి"

ఇద్దరూ సీసా ఖాళీచేసారు. సుబ్రహ్మణ్యశాస్త్రికి కళ్ళు మూసుకుపోతున్నాయి. బలవంతంగా కళ్ళు తెరుస్తున్నాడు సరోజను మీదకు లాక్కున్నాడు. మంచం మీదకి వాలిపోయారు. అప్పుడు సరోజ అతన్ని వారించబోయింది. మళ్ళీ మనసు మార్చుకుంది. "ఈ మూడ్రోజులూ నేనింట్లోకి రాకూడదు" అని చెబుదామనుకునే అతని వుద్రేకంచూసి అయిష్టంగా కళ్ళు మూసుకుంది. సుబ్రహ్మణ్యశాస్త్రికి భార్యా బిడ్డలున్నారు. సరోజ అతని భార్యకాదు.

[illegible]

సీరియల్



భూమి గుండ్రంగా వుంది

వీణాదేవి సీరియల్

జరిగిన కథ :

జగన్నాథం ఇంట్లోవుండి 'ఇల్లు' కాపాడుతున్న ప్రకాశరావు, జగన్నాథం రాకవిని మరో ఊరు చెక్కేశాడు 'అతనెళ్ళాక నాక్కబురు పెట్టమని' పెళ్ళాంతో చెప్పి. 'అతను లేడుగా ఏం చేస్తాం' అన్న జగన్నాథాన్ని కోప్పడి అతని ఇంటి వైపు బయల్దేర తీశాడు రాజేశ్వరరావు. గోడలపై మొక్కలు మొలిచి, కిటికీలూ, దర్వాజాలూ చెదలు తినీ జీర్ణమైవున్న ఇంటిని చూసి కృంగిపోయారు దంపతులు. ప్రకాశరావుని ఇంట్లోంచి పంపించేందుకూ, ఇల్లు బాగుచేయించేందుకూ ప్రయత్నం మొదలైంది. జానకి దగ్గరుండి ఇల్లు బాగుచేయించే పనిలో, కూలీల జీవితాలను దగ్గరగా చూడగలిగింది. పని జరగడం మాటెలావున్నా, తెచ్చిన డబ్బు ఖర్చు మొదలుపెట్టిన వెంటనే 'హుష్‌కాకీ' అయిపోయింది. ఇష్టం లేకున్నా తప్పని స్థితిలో లాయరు విశ్వనాథం దగ్గరకు అప్పుకు బయల్దేరాడు జగన్నాథం.

—విశ్వనాథానికి ప్రాక్టీసుకొచ్చిన కొత్తలో "సి.పి.సి."కీ "సిఆర్.పి.సి." (C.P.C కీ, Cr.P.C కీ) తేడా వుంటుందని కూడా తెలీదు. ఆ తేడా వుందనీ, అదేవిటో కూడా అతనికి తెలియచెప్పింది జగన్నాథం తండ్రి నారాయణమూర్తిగారే. తనకొచ్చినది పదిమందికీ చెప్పడం, తనదగ్గరున్న డబ్బు పదిమందికీ పంచటం, నారాయణమూర్తిగారి నైజం. అంచేత ఆయనదగ్గరెప్పుడూ నలుగురైదుగురు జూనియర్లుండేవారు. కేవలం వాయిదాలడిగించేడమే కాక, జూనియర్లచేత చిన్నచిన్న కేసులు కూడా చేయించడం, పార్టీలచేత జూనియర్లకూ డబ్బిప్పించడం చేసేది ఆయనొక్కడే. మన జూనియరు మనకంటె గొప్పవాడైపోతాడేమో అన్న అసూయ,

భయం అతనికి తెలీవు. అంది స్తే చాలు అల్లుకుపోయే చాకచక్యంవున్న విశ్వనాధం ఆయనదగ్గర పని వేగంగానే నేర్చుకున్నాడు. జగన్నాధం డాక్టరుకోర్సులోకి వెళ్ళిపోవటం వల్ల, నారాయణమూర్తిగారికి మరింక పిల్లలు లేనందువల్లా ఆయన ప్రాక్టీసంతటికీ విశ్వనాధమే వారసుడయ్యేడు.

పెద్దఆస్తి ఆర్జించకపోయినా, ఏదో అయిదెకరాల పొలం, రెండిళ్లుకొన్నాడు. అరవై ఏళ్లన్నప్పటికీ, యిప్పటికీ వున్న ముగ్గురు, నలుగురు లీడింగ్ లాయర్లలో అతనొకడు.

జగన్నాధం కధంతా జాగ్రత్తగా విన్నాడు విశ్వనాధం. అంత గొప్పతండ్రికి పుట్టిన యింత మంచి కొడుక్కి రాదగిన కష్టాలు యివి కావని విచారించేడు. ఏవి రాదగిన కష్టాలో చెప్పలేదు. విచారించటం అయిపోయేక తన సలహాయిచ్చేడు. ఏమని?

"నాయనా జగన్నాధం నీకు మీ నాన్నెంతో నేనూ అంతే. పెద్ద ముండావాడ్ని. వాదస్తంగా చెప్తున్నాననుకోకు. అసలా యిల్లు నాన్నకంటె పెద్దది. బాగా పాతబడి పోయింది. దానిమీద వెయ్యి, రెండువేలు పెట్టడం పరమవేస్టు. మన్లాంటివాళ్ళం ముప్పైవేలు, నలభై వేలు పెట్టలేం. అలాగని ఒదిలీలేం. ఏవంటావ్? ...అంచేత ఏం చేస్తావంటే ...నా దగ్గర బాగా డబ్బు మలేరియా వచ్చినట్టు మూలుగుతున్న షావుకార్లు ఒకరిద్దరున్నారు. అఫ్‌కోర్స్ వాళ్ళు మీ ఫాదర్ క్లయింట్లే అనుకో. వాళ్ళ కబురు చేస్తాను. ఓ పాతిక, ముప్పైవేలు పెట్టి రీమోడల్ చేయించమందాం. వాడే ఎవరికైనా అద్దెకిచ్చుకొని అప్పులు చూసుకుంటాడు. నీకా డబ్బుగొడవా, రిపేర్లబాధా తప్పు తుంది ఇల్లూ బాగుపడుతుంది ఆలోచించుకొని ఏ సంగతి చెప్పు" అని ముగించేడు.

జగన్నాధం ఆలోచించదల్చుకోలేదు. ఏవుంది ఇందులో ఆలోచించుకోడానికి? తనో వెయ్యి అప్పలేడుగాని మరోడిచేత పాతికవేలు యిప్పిస్తాట్ట. ఏ షావుకారు దగ్గర ఎంత డబ్బు మూలిగినా తన ఇంటిమీద ఎందుకు పెడతాడు? ఒకవేళ పెట్టినా, అంతడబ్బు పెట్టిన వాడు వాడిష్టమొచ్చినట్టు రిపేరు చేయించి, వాడిష్టమొచ్చినంత అద్దెకిచ్చుకుంటాడు కాని తన మాటెందుకు వింటాడు? అన్నిటికంటె ముఖ్యం ఆ వచ్చే అద్దె వడ్డీకే చాలదు కదా, మరి అసలెప్పుడు తీరుతుంది? తీరదు. కొన్నాళ్ళకి ఆ పెట్టిన అప్పుకి ఆ ఇల్లు రాయించేసుకుంటాడు....

జానికి వచ్చేవరకు ఈ విషయాలే ఆలోచించి, మరింక లాభంలేదని గ్రహించి ఆలోచించడం మానేశాడు జగన్నాధం. ఇవేవీ రాజేశ్వర్రావుకి తెలియటం అతనికిష్టం లేదు. కాని ఆ ఊరివారి కమ్యూనికేషన్ పవర్ అమోఘం. ఏ పెళ్ళికాని అమ్మాయైనా వీధిగుమ్మంలో అయిదు నిమిషాలు నిల్చుంటే, ఆరో నిమిషంలో ఆ అమ్మాయికి ఆరోనెల కడుపని పుకారు పుట్టేస్తుంది. అంచేత అన్ని వార్తల్లాగే జగన్నాధం పాపారావు దగ్గరికీ విశ్వనాధం దగ్గరకు అప్పుకెళ్ళేడన్న వార్త రాజేశ్వర్రావు భోజనాని కొచ్చేలోపలే అతనికి చేరిపోయింది. అంచేత అతను ఇంటికి వస్తూనే

"నువ్వు ఫూల్‌వని మొదటినుంచి తెలుసు కాని ది బిగ్గెష్ట్ ఫూల్‌వని యిప్పుడే తెలిసింది. ఆ దరిద్రులందర్నీ అడగాలని నీకే తోచిందా? లేకపోతే చెప్పుడు బుద్ధా? గమ్మత్తు చూశేవా? నీకు నన్నడగాలని తోచలేదు. లేకపోతే వీడేవిఁస్తాడులే అనుకున్నావా? ఒరే జగన్నాధా ఒక్కమాట విను. ఎంచేతంటే మళ్ళీ మళ్ళీ చెప్పడానికి తీరికా, ఓపికా కూడా వుండవు. నీకు ఏదైనా కావలిస్తే ముందు నా చేత లేదనుపించు కున్నాక పైవాళ్ళదగ్గరకెళ్ళు. అంతేగాని అడ్డమాని వెధవల్ని దేహీ అని అడక్కు. ఇంత మోటుగా చెప్పకపోతే నువ్వు వినవ్. నీ దగ్గర డబ్బు అయిపోయిందనిగాని, యింకా కావాలనిగాని నాతో సూచనగానైనా అనలేదు. మరి నీ ఎకౌంట్స్ నా కలలో కొస్తాయనుకున్నావా? ప్రస్తుతానికి ఓ రెండువేలవరకు సర్దగలను. అంతకంటె సర్దలేనందుకు ఐయామ్ ఎషేమ్డ్ ఆఫ్ మై సెల్ఫ్ ఒకనెల పోయేక—అప్పటికింకా నీ కవసరం వుంటే మళ్ళీ చూస్తాను. ఇంకా కొంతమంది పేషెంట్సు వెయిట్ చేస్తున్నా, నీతో ఈ నాలుగు ముక్కలూ చెప్పిపోదావఁనే వచ్చాను. జానకిగారు కూడా వచ్చేటైమైంది కాబట్టి భోజనంచేసేపోతాను." అని ముగించిన అయిదు నిమిషాలకే జానకి వచ్చింది....

వాళ్ళని మాట్లాడుకోమని రాజేశ్వర్రావు వెళ్ళిన తరవాత అయిదు నిమిషాలు ఎవరూ మాట్లాడలేదు. జానకి అలా కళ్ళు మూసుకునే కూర్చుంది సోఫాలో.

"నీకేమైఁనా డబ్బు కావలిస్తే రాజేశ్వర్రావుని అడుగు" ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి అన్నాడు జగన్నాధం.

"అలా నూతిలో నీళ్లు తోడినట్టు తోడేటఁవేనా, ఇంతవరకు అని వుందా?" జానకి గొంతు నూతిలోంచి వచ్చినట్టే వుంది.

"రెండు దాటనంతవరకు.''


"దాటితే?"

"నువ్వీ ఊరు దాటెయ్."

"పోనీ ఆ డబ్బేదో మీరే పుచ్చుకొని యివ్వకూడదూ! ఎంత చనువుంటే మాత్రం నాకు డబ్బు కావాలి అని ఎలా అడగను?"

"నేను నా జీవితంలో చెయ్యనివి, చెయ్యలేనివి, చెయ్యబోనివి రెండే రెండు- ఒకటి మా నాన్న మాట కాదనటం, రెండు రాజేశ్వర్రావు దగ్గర డబ్బు తీసుకోవడం. నీకిష్టమైతే అడుగు, లేకపోతే ఓ స్లిప్ రాసి వాడి బల్లమీద పెట్టు. ఏదైనా చాద స్తంగా కూర్చోక అయిందనిపించుకొని వచ్చీ. ఇల్లు మాట దేవుఁడెరుగు గాని, నువ్వు మళ్ళీ మనిషవడానికి నీ మీద చాలా పెట్టుబడి పెట్టాలి. లే. లేచి స్నానం చేసిరా. ఫ్రెష్‌గా ఉంటుంది" అంటూ చెయ్యి పట్టుకొని లేవదీసేడు- లేకపోతే అలాగే నిద్ర పోతుందేమోనని.

ఆ మధ్యాహ్నం భోంచేసి పడుకున్న జానక్కి పీడ కలలొచ్చేయి. తనకీ, జగన్నాధానికీ మధ్య ఏదో విషపు సముద్రం పొంగుతోంది.



ఏదో నిప్పుల గాలి తను చిన్నప్పుడు కట్టుకున్న అట్ట ఇల్లుని తగలబెట్టేస్తోంది. తన ఆస్తంతా పోయి తను కూలీ అయిపోయింది.

తను పిల్లలకు వడ్డించిన అన్నం మొసళ్ళంత పెనుబల్లులు తినేస్తున్నాయి.

చర్మం పోయిన తన వీపు మీద ఎవరో కనిపించని మనుషులు ముళ్ళ కొరడాలతో కొడుతున్నారు.

నిద్రలో వెక్కి వెక్కి ఏడ్చింది జానకి.

కాని మేలుకున్న కాస్సేపటికే మామూలు మనిషి అయిపోయింది.

16

పాకిస్తాన్ వాళ్ళని 24 గం॥లోగా సరెండర్ అయిపోమని ఇండియావాళ్ళు మొదట వార్నింగిచ్చేరు. తరవాత అనవసరంగా సర్వనాశనం చెయ్యొద్దని బతిమాలేరు. లాస్ట్ ఎండ్ ఫైనల్‌గా చావగొట్టి చెవులు మూస్తామని బెదిరించేరు. వాళ్ళకి ఆఖరి క్షణంలో చావు తెలివి పుట్టి లొంగిపోయేరు. దానికి వాళ్ళని మనం అభినందించక తప్పదు.

కాని ప్రకాశరావు వాళ్ళకి ఎన్ని 24 గం॥ వార్నింగు లిచ్చినా వాళ్ళు శిలా విగ్రహాల్లా చలించలేదు.

"బాబ్బాబు. పాత బాకీ పైసా కూడా అడగం. మా ఇల్లు మాకు పారేయండి అదే మహా ప్రసాదం" అని బతిమాలేరు.

కంచు విగ్రహాలు కదల్లేదు.

పునర్నిర్మాణానికి పూనుకుందాం

1977 నవంబరు 19వ తేదీ శనివారం రాత్రి చిమ్మచీకటి. కోస్తా జిల్లాలలోని కొన్ని భాగాలలో ప్రళయ ప్రభంజనం వీచింది. ఒక్కసారి సముద్ర కెరటాలు విరుచుకుపడ్డాయి. ఆ పెనుతుఫానులో ప్రభుత్వ ఆస్తులకు కూడా విపరీత నష్టం వాటిల్లింది.

తుఫాను ప్రాంతాలలో వెంటనే ఉపాధి కల్పించటానికి, నీటి పారుదల వనరులు, రోడ్లు, భవనాలు మొదలైనవాటికి మరమ్మత్తులు చేసి, పునరుద్ధరించడానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 725 లక్షలు మంజూరుచేసింది

పంచాయతీరాజ్ శాఖ, రోడ్లు, భవనాలశాఖ, పబ్లిక్ వర్క్సుశాఖ, మునిసిపాలిటీలు మొదలైనవాటి ఆధీనంలోని నిర్మాణాలకు మరమ్మత్తులు, పునరుద్ధరణ చేపడతారు.

వివిధ శాఖలకు మంజూరు చేయబడ్డ మొత్తాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

	రూ. లక్షలలో
భారీ, మధ్యతరహా నీటి పారుదల ...	150
చిన్నతరహా నీటిపారుదల వనరులు (పి.డబ్ల్యు.డి.) ...	75
రోడ్లు, భవనాలు (రోడ్లు, భవనాలశాఖ) ...	150
భవనాలు (రోడ్లు, భవనాలశాఖ) ...	50
రోడ్లు (పంచాయతీరాజ్ శాఖ) ...	100
భవనాలు (పంచాయతీరాజ్ శాఖ) (పాఠశాల భవనాలతో సహా) ...	100
చిన్నతరహా నీటివనరులు (పంచాయతీరాజ్) ...	50
రోడ్లు, భవనాలు, నీటిసరఫరాల నిమిత్తం (పురపాలక సంఘాలు) ...	50
మొత్తం	రూ. 725 లక్షలు

పునర్నిర్మాణం, పునరావాసం అనేవి దీర్ఘకాలిక కార్యక్రమాలు. మనమంతా ఈ మహాకార్యక్రమంలో భాగస్వామ్యం వహిద్దాం.

ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధ శాఖ

33/77-78. డైరెక్టరుచే ప్రకటితము.

మరంచేత రేపు జగన్నాథం వెళ్ళిపోతున్నాడు కాబట్టి లాస్ట్ వార్నింగ్ యివ్వడానికి ఆ సాయంకాలం బయల్దేరేరు జానకీ, జగన్నాథం. పులితో మమ్మల్ని తినొద్దని చెప్పడానికి రిప్రజెంటేటివ్‌గా బయల్దేరిన కుందేలుపిల్లకి సపోర్టు కోసం అన్నట్టు, వాళ్ళకి మోరల్ సపోర్ట్ కోసం రాజేశ్వర్రావు కూడా వెళ్ళేడు వాళ్ళతో ఆస్పత్రిని అరగంటసేపు కాంపౌండరుకి అప్పచెప్పి.

అయితే ప్రకాశరావు వాళ్ళు పులికంటె తెలివైనవాళ్ళు.

తమ పుట్ట ఖాళీ చెయ్యమని చెప్పడాని కొచ్చిన చీమల వేపు పాము చూసినట్టు చూసేరు వీళ్ళ వేపు. చూసి పాము చెప్పిన జవాబే చెప్పేరు "మేము ఖాళీ చెయ్యం" అని. ఆ ముక్క అనేసిన పాము అతి డిగ్నిఫైడ్‌గా లోపలికి పోయి పడుకుంది. కానీ వీళ్ళు "ఖాళీ చెయ్యమనడానికి మీకున్న అధికారం ఏవిటన్నారు? ప్రతి నెలా అద్దె కడుతున్నంత కాలం ఖాళీ చెయ్యమనడానికి మీకే కాదు కదా మూడు కోర్టులకైనా లేద"న్నారు

"అద్దె ఏవిటి?" రాజేశ్వర్రావే ముందుగా మేలుకున్నాడు.

ఓ కాయితం అతని చేతిలో పెట్టేరు వాళ్ళు.

జగన్నాథంగారి యింటి అద్దెకుగాను గత మూడు నెలల అద్దె ముట్టినట్టు రసీదు కింద రాజేశ్వర్రావు భార్య భారతి సంతకం ఉంది. తారీకు చూసేడు. ఆ రోజే "నీకు సంతకం చెయ్యడం రాకపోతే ఎంత బావుండునే భారతీ" అని వాళ్ళావిడ చదువుకున్నందుకు తొలిసారి విచారించేడు రాజేశ్వర్రావు.

జరిగిన దేవిటంటె ...

ఆ మధ్యాహ్నం జగన్నాథం, జానకి నిద్రపోతున్నారు. ఏదో ఎమర్జన్సీ వుండడంవల్ల రాజేశ్వర్రావు ఆస్పత్రికి వెళ్ళిపోయేడు. అదుగో అప్పుడే ... ప్రకాశరావు కొడుకు భారతి దగ్గర కెళ్ళి అద్దె తీసుకోమన్నాడు. ఆవిడ జగన్నాథానికో డాక్టరుగారికో యివ్వండి. నాకేం తెలీదంది. కాని ఆ కుర్రాడు ఎవరు తీసుకున్నా ఒకటేననీ, మళ్ళీ తను అర్జంట్‌గా ఊరు వెళ్ళాలనీ చెప్పి ఆవిడకి డబ్బిచ్చి సంతకం చేయించుకున్నాడు ఆవిడకి యీ యింటి గొడవలేం తెలీవు. తెలుసుకోవాలన్న కోరిక, తీరికా కూడా ఆవిడకి లేవు. కేవలం వండటం, వడ్డించటం, పిల్లల్ని కనడం, పెంచడం తప్ప ఆవిడకి యితర ప్రపంచంతో సంబంధం లేదు.

బి. పి. లేకపోయినా రాజేశ్వర్రావుకి ఒక్కసారి తల గిర్రున తిరిగింది. ఎంత కాలం అద్దె బకాయి వుందో ఎవరికీ స్పష్టంగా తెలీదు జగన్నాథం ధర్మమా అని శతాబ్దాలది కాకపోయినా, కొన్ని సంవత్సరాలదైనా బాకీ ఉంది. కాని భారతి యిచ్చిన రశీదు ప్రకారం ఆఖరు మూడు నెలల అద్దె ముట్టింది. కాబట్టి అంతకు ముందు కూడా అద్దె బాకీ ఉన్నారంటే ఎవరూ నమ్మరు హమ్మ రాస్కెల్స్! ఎంత ప్లాన్ వేశారు? ఇది వీళ్ళకి పుట్టిన బుద్ధి కాదు. అలాగయితే ఏనాడో చేసేవారు యీ

కారుచీకట్లోంచి కాంతిలోకి

ఆంధ్రప్రదేశ్ కోస్తాజిల్లాలలో ఇటీవల సంభవించిన పెనుతుఫాను, ఉప్పెనల ఫలితంగా ఎందరెందరో ఆప్తులనూ ఆస్తులనూ కోల్పోయారు. ఈ సందర్భంలో జాలర్ల గాథలూ, బాధలూ హృదయవిదారకంగా వున్నాయి 1977 నవంబరు 19వ తేదీ శనివారం కాళరాత్రి కానవచ్చిన బడబాగ్ని గురించి కొందరూ జలప్రళయంలో సర్వం పోగొట్టుకున్న దీనులు కొందరూ వివరించే అనుభవాలు అందరినీ దుఃఖసాగరంలో ముంచి వేస్తున్నాయి. ప్రభుత్వం ఉదారంగా అందజేస్తున్న సహాయంతో వారు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు.

నష్టపోయిన పడవలను మళ్ళీ కొనుక్కోవడానికి, పాడైపోయిన వాటిని బాగుచేయించుకోవడానికి జాలర్లకు ఆర్థిక సహాయం అందజేసే నిమిత్తం కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, నెల్లూరు, ప్రకాశం, విశాఖజిల్లాల కలెక్టర్ల అధీనంలో ఒక కోటి 28 లక్షల రూపాయలు వుంచారు.


బి డి ఓ ల ద్వారా పరికరాలను పంపిణీ చేయడానికి వీలుగా రు. 35 60 లక్షల రూపాయలు కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల కలెక్టర్ల అధీనంలో వుంచారు.

కొల్లేరు ప్రాంతానికి చెందినవారు వెదురుబుట్టలు అల్లించుకోవడం కోసం 3 9 లక్షల రూపాయలు కేటాయించారు అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమాభివృద్ధి సంస్థకు రు 2 5 లక్షలు, గిలకలదిన్నెలోని పడవల నిర్మాణ పారిశ్రామిక సహకార పరపతి సంఘానికి పునరావాస నిమిత్తం రు. 5 లక్షల రూపాయలు కేటాయించారు

సాగరపుత్రులు సాహసంతో పురోగమించి భవిష్యత్తును సముజ్జ్వలం చేసుకుంటారనుటలో సందేహం లేదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధశాఖ
డైరెక్టరుచే ప్రకటితము

32/77-78



పవి ఎవరో మద్దతు యిస్తున్నారు లీగల్ ఎడ్వైజ్ కూడా యిస్తున్నారు ఎవరో? తనకి తెలిసినవాళ్ళందర్నీ ఓసారి జ్ఞాపకం చేసుకున్నాడు రాజేశ్వర్రావు ఆ ఊరి వాళ్ళు ఎంత చెడ్డవాళ్ళైనా జగన్నాధానికి ఉపకారం చెయ్యకపోయినా, అపకారం మాత్రం చెయ్యలేరు మరెవరై ఉంటారు?

అన్నట్టు నిన్ననో, మొన్ననోగాని ఇంటికి ఉత్తరంవైపు రమారమి రెండు గజాల వెడల్పున ఇంటి పొడవునా ఖాళీస్తలం వుండాలనీ, యిదివరకు అక్కడ మట్టిగోడకూడా వుండాలనీ, కాని యిప్పుడు అరంగుళం కూడా లేదనీ, అక్కడ ఎవరిదో కొత్తగా కట్టిన ఇల్లుందనీ వెరిఫికేషన్స్‌కోసం మున్సిపల్ ఆఫీస్‌లో ప్లాన్స్ వెతికించాలనీ జానకి జగన్నాధంతో అన్నది. ఒకవేళ ఆ ఇంటివాడు ఎందుకు కాకూడదూ?

చేతిలోవున్న కాయితాన్ని ఆ ఇంటివాళ్ళబ్బాయికి యిచ్చి "పోదాం"న్నట్టు మెట్లుదిగేడు రాజేశ్వర్రావు అతని వెనకే నడిచేరు జానకీ, జగన్నాధం

"ఒరే అబ్బీ మీ పక్కిల్లు ఎవరిదిరా? యీ మధ్య కొత్తగా కట్టినట్టున్నాడు నువ్వెళ్ళినతరవాత నాకు యీ వీధితో టచ్‌పోయింది" అడిగేడు రాజేశ్వర్రావు

"బావుంది ఊళ్ళోవున్నవాడివి నీకు తెలీకపోతే పొరుగూరివాడ్ని నాకేం తెలుస్తుంది?"

"నాకు తెలుసండీ లాయరు విశ్వనాధం దగ్గర గుమస్తా అట పేరు నాగయ్యట వీళ్ళతాత మావంగారి దగ్గర గుమస్తాట అంటే అసలు తండ్రికాదు లెండి ఇతన్ని ఈ మధ్యనే దత్తు తీసుకున్నాడుట" వివరించింది జానకి

"ఔను యిప్పుడు జ్ఞాపకం వస్తోంది కోర్టులో కట్టాల్సిన పార్టీల సొమ్ము వంటిపిల్లలు శనగపప్పు నవిలినట్టు నవిలేసేడని మీ ఫాదరు ఒక గుమాస్తాని

కదురు ఆడితే కరువే లేదు

ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమ అత్యధిక సంఖ్యాకులకు జీవనోపాధి కలగజేస్తున్నది కోస్తా జిల్లాలలోని తుఫాను బాధిత ప్రాంతాలలో సర్వస్వం కోల్పోయిన చేనేత పనివారు జీవన రంగంలో నిలదొక్కుకుని, దేశ విదేశాల ఆదరాభిమానాలు పొందిన రకరకాల. రంగురంగుల వస్త్రాలు మళ్ళీ తయారు చేయడానికి వీలుగా వారికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున సహాయం అందజేస్తుంది.

తుపానుకు గురైన చేనేత కార్మికులు ఒక్కొక్కరికి మగ్గాల మరమ్మత్తుకు 150 రూపాయల వంతున యివ్వడంతో బాటు, 100 రూపాయల విలువగల నూలు సరఫరా చేస్తారు ఈ సహాయం కృష్ణాజిల్లాలోని దివి బందరు తాలూకాల విషయంలో 75 శాతం సబ్సిడీ, మిగతా 25 శాతం రుణంగాను, తుఫానుకు గురయిన ఇతర జిల్లాల విషయంలో 50 శాతం సబ్సిడీ, 50 శాతం రుణంగాను, విశాఖపట్నం జిల్లా శారదా నది వరదలకు గురయిన గ్రామాల విషయంలో 75 శాతం సబ్సిడీగాను యిస్తారు

తుఫాను పీడిత ప్రాంతాలకు చెందిన చేనేత పనివారికి సహాయంలో భాగంగా 1 62 కోట్లు రూపాయలు మంజూరు చేసారు

చేయి కలుగజేసినా కదలితరంగం
చిరకాలం వర్ధిల్లాలి చేనేతరంగం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధ శాఖ
డైరెక్టరుచే ప్రకటితము

34/7‹-78

తీసేసేరు అయితే వాడి మనవండన్నమాట భేష్. తాతగారు పరాయిసొమ్ము పడేసుకుంటే, మనవడు స్థలాలు పడేసుకుంటున్నాడన్నమాట దత్తు అయి నా పేరు నిలబెడ్తున్నాడు వీడిని మనం కొంచెం వాచ్ చెయ్యడం అవసరం "

"దనివల్ల మనకొచ్చేలాభం ఏంవిటి?"

"అసలు మెయిన్‌స్విచ్ అక్కడే వుందని నా అనుమానం వుయ్ విల్ సీ ఇప్పుడు చెయ్యగలిగిందేమీలేదు మీరు ఇంటికో సినిమాకో పొండి" అని హాస్పటల్‌కి వెళిపోయేడు రాజేశ్వర్రావు

17

మర్నాడు జగన్నాధం వెళిపోయేడు

అతను వెళిపోగానే టైఫాయిడ్ పడినంత నీరసం వచ్చేసింది జానక్కి ఆ నీరసంమీదే పన్లు చేయించడానికెళ్ళింది తెల్లారి ఆరోగంట అయ్యేసరికి ఆ పూట గోడకోరుడు పని వాయిదావేసి, షరాబు తెచ్చిన కిటికీ బిగించేస్తామన్నారు మేస్త్రీలు అదైనా పనేకదా అని అలాగేనంది జానకి ముందు ముగ్గురూ కలిసి పుచ్చిపోయిన కిటికీని తవ్వేసేరు అంత చిన్నకిటికీ తవ్వడానికి ముగ్గురెందుకో బోధపడలేదు జానక్కి ఆ కిటికీ ప్లీడరు గుమాస్తా ఇంటివేపుంది అసలా కిటికీ తవ్వడనికి వంటింటిలోకి వెళ్ళడానికి ప్రకాశరావు వాళ్ళు ఒప్పుకోలేదు ఆ గది వాడకపోయినా దాన్నిండా ఖాళీసీసాలూ, విరిగిపోయిన కుర్చీలూ, చిరిగిపోయిన చాపముక్కలు, తుప్పుపట్టిన పాతబకెట్లు వగైరాలు వేలు మోపడానికి వీల్లేకుండా వున్నాయి వీటి అన్నిటికీ కలిపి ఒక్క అగ్గిపుల్లచాలు

మొదటినుంచీ జానకి ఒక విషయం కనిపెడ్తూనే వుంది వీధి కొళాయిదగ్గర గావంచాలు కట్టుకొని స్నానంచేసే ఈ ఇంటి ఆడవాళ్ళు, తనని చూడగానే పది తలల్తో సహా రావణాసురుడిని చూసినట్టు అందరూ గదుల్లోకి మాయమైపోతారు ఖర్మకాలి తను వాళ్ళకంటపడితే, తలలేని మొండేన్ని చూసినట్టు అసహ్యించుకొని, మొహం చాటు చేసుకుంటారు మొగాళ్ళ సంగతి మరీ గమ్మత్తుగా వుంటుంది తనో ఆడ రావణాసురుడైనట్టు, తను రావడానికి అరగంట ముందు ఇల్లొదిలేసి, తను వెళ్ళిన గంటతరవాత ఇల్లు చేరుతారు ఇద్దరో ముగ్గురో పిల్లలుమాత్రం అనుమానితుడ్ని కొత్త కానిస్టేబిల్సులా తన వెనకే తిరుగుతారు తను ఏమండిగినా వినిపించుకోరు సరికదా తనని బట్టలులేని పిచ్చి ముష్టిదాన్ని చూసినట్టు మాస్తున్నారు

వాళ్ళని చూస్తే జానక్కి వాళ్ళని చంపేసి ఉప్పూ, కారం అడకుండా కొల్చుకు తినేయాలన్నంత కోపం వస్తుంది ఇంక-తమదగ్గర ఇల్లు అద్దెకు తీసుకున్న ప్రకాశరావు బతికుండగా ఒకరిసారి అర్రోజుల క్రితం చూడబడ్డాడు తరవాత అతను ఏమైందీ ఎవరికీ తెలీదు

ధైర్యంగా ఎదుర్కొందాం

అన్నపూర్ణగా అందరి పొగడ్తలూ అందుకున్న ఆంధ్రప్రదేశ్ నేడు ఆపదలోవుండి ఆర్తనాదం చేస్తోంది తుఫానుకు గురియైన ప్రాంతాలలో అన్ని పంటలకు అపారమైన నష్టం కలిగింది. అందువల్ల భూమిశిస్తు మాఫీ, వ్యవసాయ పరికరాల సరఫరా, భూమి బాగుసేతకు సహాయం చేయడం ద్వారా రైతులకు చేయూత నివ్వడం యిప్పటి తక్షణావసరం. ఈ ప్రాంతాలలో రూ. 10 65 కోట్ల మేరకు భూమిశిస్తు మాఫీని ప్రభుత్వం అప్పుడే ప్రకటించింది.

దానికితోడు దిగువ విషయాలలోకూడా ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది.

(అ) ప్రాణనష్టం — మరణించినవారి సమీప బంధువులకు 1,000/- రూపాయల చొప్పున పరిహారం.

(ఆ) ఇండ్ల నష్టం — నివాసగృహం కోల్పోయిన ప్రతి వ్యక్తికీ రు 150/-ల చొప్పున పరిహారం.

(ఇ) పాత్రసామగ్రి నష్టం — రు. 50/-ల చొప్పున పరిహారం.

తుఫానుకు గురయిన చేనేత పనివారలు, మత్స్య పారిశ్రామికులు, వృత్తి పనివారలకుకూడా పెద్ద ఎత్తున పునరావాసం కల్పించడంలో తోడ్పడుతున్నారు. పునరావాసం నిమిత్తం చేనేత పనివారలకు రు 1 62 కోట్లు, మత్స్య పారిశ్రామికులకు రు. 1.28 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసింది పునరావాస కల్పన బృహత్తరమైన సమస్య పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొందాం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధ శాఖ
డైరెక్టరుచే ప్రకటితము

35/77-78

మరంచేత వాళ్ళు తనతో కోఆపరేట్ చేస్తారనుకోవడం కేవలం భ్రమ. అవసరం తనది కాబట్టి కాళ్ళు పట్టుకొనైనా పని చేయించుకోవాలి

"చూడు బాబూ ఈ సామాను కొంచెం జరుపుతారా? మేస్త్రీలు పని చేసుకోవాలి" ఒక్కడున్న కుర్రాడ్ని బుజ్జగించి అడిగింది జానకి

వాడు జానకిని చచ్చిపోయిన గొంగళిపురుగును చూసినట్లు చూచి "మాకేం తెలీదు కూలాళ్ళచేత చేయించుకోండి" అన్నాడు

రాజుగారి భవంతిలోకి రానివ్వడమే మహాభాగ్యమన్నట్టు, వంటింట్లోకి రానిచ్చిందే చాలనుకున్న జానకి కూలీలచేత సామానంతా గదిమధ్యకి చేరేయించింది అదంతా అయ్యేసరికి తొమ్మిదైంది ఇంతవరకు అరవీసం పని కాలేదు ఇప్పుడైనా పని ప్రారంభిస్తే కనీసం చల్దులకి దిగేవేళకైనా యీ కిటికీ పని అయిపోతుందని ఆశించింది

"ఊఁ ఊఁ గబగబా తెమలేండి ఒసే అమ్మలూ నువ్వెళ్ళి సిమెంటు కలప కూడదూ ఇదిగో మామ్మా నువ్వు నీళ్ళు తీసుకురా వాళ్ళిద్దర్నీ ఇసక మొయ్యమను నిన్న అలాగే ఒదిలేసి పోయేరు మీరు గుంటవెధవలంతా శుభ్రంగా కుమ్మేసేరు సగం కాలవలోనే పడిపోయింది" అంటూ గబగబా పనులు పురమాయించి వరండాలో కొచ్చి కుర్చీలో కూర్చుంది

బోయీలు పల్లకీలు మోసుకొస్తున్నట్టు మేస్త్రీలు కిటికీని అదేదో ఇనప కిటికీ అన్నంత బరువు మొహాల్తో మోసుకెళ్ళేరు

—కూలీల్లో ఒక ముసిల్దివుంది దానికి జానకంటే ఎంతో అభిమానం తరచు జానకిదగ్గరే అలా చూస్తూ నిల్చుంటుంది

"ఏయ్ ముసిల్దానా, కత్రాటలా ఏటలా నిలబడిపోనావు?" అనిగాని అంటే

"ఒల్లకుండు బాబూ ఈయమ్మ సల్లనితల్లి ఆ మొకం సూస్తావుంటే అసలు ఆకలేస్తాదెటి, ఒక్కపాలి నవ్వుతల్లీ (జానకి సన్నగా నవ్వుతుంది) ఆ నవ్వు సూస్తే సాలు ఇంకేటీ అక్కర్నేదు" అంటుంది

కూలీలందరికీ హెడ్‌కూలీలాంటిది ఆవిడ ఎవరైనా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నట్టు కనిపిస్తే "ఏటొరె గుంటా! ఏటా పకపకలు? పళ్ళిరగబొడిసేగల్ను ఆడదాని కంత యిరగబాటేటి? ఎవుఁడేనా కట్టుకుంటే సెరుగ్గడిరిసేసినట్టు పళక్‌మని నద్దిరిసేగల్డు తగ్గు తగ్గు" అని చీవాట్లేస్తుంది—

ఆవిడ జానకి దగ్గరకొచ్చి "కావేశం బాబింటికాడనుంచి కాపీ అట్టుకొస్తాను తాగు పనీయేల కాకపోతే రేపొద్దు నువ్వేం బెంగెట్టుకోకు అంతప్పురాల్లో వుండాల్సిన దానివి ఎండనబడి ఎలాగైపోనావో సూడు, నల్లగా కొరకంచులా" అని వెళ్ళిపోతున్న ఆవిడ్ని పిల్చి ముద్దుపెట్టుకోవాలనిపించింది జానక్కి

ప్రపంచంలో మంటల పొరలే కాకుండా అక్కడక్కడా మంచుతెరలు కూడా ఉన్నాయనిపించింది అరక్షణం కాని యీలోగా ఆ ఇంటిపిల్లలు స్తంభాలచాటు నుంచి

కిటికీల మాటునుంచి గుసగుసలాడ్డం వినిపించింది

"ఒరేయ్ ఏఁవిఁటో వచ్చేస్తోంది ''

"ఎక్కడ్నుంచిరా?"

"కావూఁగాడి ఇంటి నుంచి"

"ఏఁవిఁటొస్తుందిరా?"

"ముందు కాఫీ "

"తర్వాత?"

" "

ఈ ఆఖరిమాట వినగానే ప్రపంచం అంతా మండిపోయి తను కాలిపోయేలాగా తన కళ్ళముందే యీ గుంటవెధవలు తాపీగా కాలికాలి చావాలనిపించింది

మేస్త్రీలు కిటికీలు పట్టకెళ్ళి పది నిమిషాలు కాలేదు, మళ్ళీ పట్టకొచ్చేసేరు "ఆ బాబు ఎట్టనివ్వనేదండి కిటికీ ఎడితే కాళ్ళిరగ్గొడతాట్ట" అంటూ

"ఎవరు?"

"పక్కింటి పీడరు గుమాస్తా బాబండి కుక్కబుద్ధులూ, నక్క జిత్తులూనండి అరివి "

"సర్లే నువ్వెళ్ళి అతన్ని నేను రమ్మన్నానని పిలు "

వచ్చేడు అతను

అతను లాంగ్‌కోటూ, పంచె కట్టుకుంటె ప్లీడరు గుమాస్తాలా వుంటాడు పేంటు, షర్టువేసుకుంటే మఫ్టీలోవున్న ప్లీడరుగుమాస్తాలా వుంటాడు డ్రాయరు, బనీను వేసుకుంటే ఇంట్లోవున్న ప్లీడరుగుమాస్తాలా వుంటాడు అతను ఎలావున్నా ఎక్కడున్నా ప్లీడరుగుమాస్తాలా ఉండడమే కాకుండా ప్లీడరుగుమాస్తానే

అతనువచ్చి వరండాలో మారుమీద చెయ్యేసి నిల్చున్నాడు జానకి లేచేదు కూర్చునే మాట్లాడుతోంది ఏంని అడగాలో జానకి రిహార్సలు వేసుకునే లోపల అతనే "మిరా కిటకి పెట్టడానికి వీల్లేదు" అన్నాడు

అతని గొంతుక మైకు లేకుండా మైలుదూరం. మైకువుంటే మూడుమైళ్ళు వినిపిస్తుంది జానకి అతన్ని చూడ్డం యిదే మొదటిసారైనా, ఆ గొంతులో ధ్వనించిన అహం, పొగరు, నిర్లక్ష్యం చూసి అసహ్యంవేసింది

వీడితో ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది

"ఏం?" అంది


"ఆ కిటికీ మా ఇంటివేపుంది "

"ఈ ఇల్లు కట్టినదగ్గర్నుంచి అక్కడే ఉంది "

"ఇప్పుడుండడానికి వీల్లేదు "

"కారణం?"

"ఆ కిటికీ దగ్గర్నుంచి మా గదిలోవాళ్ళు కనిపిస్తారు."



"దానికి మేమేం చేస్తాం?"

ఇంక ఈ తగువు యింతవేగం తేలదనుకున్న కూలీలు, మేస్త్రీలు చద్దులు తినడం ప్రారంభించేరు వీళ్ళ మాటలు వింటూనే

"ఆ కిటికి మూయించెయ్యండి" నాగయ్య శాసించేడు

"పోనీ మీరే మీ కిటికీ మూసుకుంటే,"

"అసలు ఓ అడుగు స్థలం వుంచబట్టిగాని లేకపోతే మీ యిల్లు మూసుకుపోయేది"

"చూడండి మీ పేరేమిటో నాకు తెలీదుగాని మా ఇల్లు కట్టిన తర్వాతే మీ ఇల్లు వచ్చింది అంచేత ఆ కిటికీ మూయవల్సిన అవసరం వుండదు"

"కాని నేను ఒప్పుకోను" అంటూ పందెం గెలిచిన గుర్రంలా దర్జాగాను, నెమ్మదిగాను నడిచి వెళిపోయేడు అతను వెళ్ళిన గంట వరకూ అతని గొంతుక వీధిలోంచి వినిపిస్తోంది

అసలు గతంలో జరిగిన సంగతేమిటంటే

జగన్నాధం వాళ్ళ స్థలం రెండు గజాలు బారునా ఆక్రమించి తన ఇంటికి పదేళ్ళ క్రితమే పునాదులు తీయించేడు నాగయ్య స్థలం ఆక్రమించడానికి వీల్లేదని ప్రకాశరావు అడ్డుపడ్డాడు

"ఇల్లాక్రమించిన ప్రతి వెధవ స్థలం ఆక్రమించొద్దని సలహా చెప్పేవాడే నేనే నా స్థలం ఒక అడుగు మూరునీళ్ళకి వదిలి పునాది తవ్విస్తే రెండుగజాలు ఆక్రమించేనంటున్నాడు యీ పెద్దమనిషి, ఆఖరికి ఆ స్థలం తనదైనట్టు

నేను పునాదు తీసిన స్థలం ఒకటేనాది లేకపోతే జగన్నాథానిది నీది మాత్రం కాదు మధ్య వెధవల్తో మాట్లాడ్డం మా వంశంలోనే లేదు జగన్నాథంగారికి ఉత్తరం రాయి తగువు అతన్తో తేల్చుకుంటాను" అని ప్రకాశరావుని గదమాయించాడు నాగయ్య

ప్రకాశరావు జగన్నాథం కాళ్ళా. వేళ్ళా పట్టుకొని ఇల్లు చవంగ్గా అద్దెకు తీసుకొని, దానిలో రెండు వాటాలు అద్దెకిచ్చి (జగన్నాథానికి తను కట్టవలసిన దా...ంచే ఎక్కువే) వాళ్ళదగ్గర అద్దె ముక్కుమీద గుద్ది వసూలుచేసి జగన్నాథానికి ... కుండా బతికేస్తున్నాడు పైగా అద్దెకు తీసుకున్నప్పుడు ఇంటి రిపేర్లు ... భరిస్తాననీ, ప్రతి ఏటా సున్నాలు వేయిస్తాననీ కూడా వప్పుకున్నాడు ఇం... ఎప్పుడైనా ప్రకాశరావు సున్నం కొంటే అది తాంబూలంలోకే ఏనాడూ ... యలు మదుపుపెట్టి రిపేరు చేయించకపోవడంవల్ల ఇల్లంతా పుచ్చిపోయి... నికి సిద్ధమైంది అంచేత జగన్నాథం తన ఇంటికి వచ్చి చూడ్డం ప్రకాశరావు వుండదు

ఈ కథంతా నాగయ్యకి తెలుసు

తెలిసే జగన్నాథాన్ని తెప్పించమన్నాడు. ఆ తర్వాత ప్రకాశరావు మెదపలేదు

నాగయ్య పునాదు కదపలేదు

పునాదు ఇల్లైంది

ప్రకాశరావు, నాగయ్య మంచి స్నేహితులై పోయేరు

ఇది గతంలో కథ ఈ కథంతా జానక్కి తెలిపింది అంచేత మరింక ఆ కిటికీ పెట్టడం అంత మంచిది కాదేమో అనిపించింది

చల్దులు తినడం అయిపోయింది ఆ తరువాత అరగంటకూడా అవకుండానే

"అమ్మగారూ, సిమెంటు కావాల్ట" అంది ఓ కూలీ

"నేనేం ఒళ్ళో పోసుక్కూర్చున్నానా? బస్తాలో వుంటుంది తీసుకో" మొ... కనిపించిన వాళ్ళ మెడలో పూలదండ వెయ్యాలనుకున్న రాజకుమారిలా, కనిపించిన మొదటివాణ్ని చంపెయ్యాలన్నంత కోపంగా ఉంది జానక్కి

"బస్తాలన్నీ అయిపోయినాయండి"

"మరి నిన్ననే ఎందుకు చెప్పలేదు?"

"నిన్న అయిపోలేదండి"

"ఇప్పటికిప్పుడు ఎక్కడినుంచొస్తుంది సిమెంటు? అయినా అప్పుడే ఎలా అయిపోయింది?"

"బావుందండి అదేవన్నా శనగపిండేటండి తినేదానికి? అయి గోడలా... గుండంనాగ తినేసినాయిగదా సిమెంటంతా, మరిప్పుడు సిమంటు నేకపోతే పని జరగదు ఏటి సెయ్యమంటారండి?" సీనియర్ మేస్త్రీ అడిగేడు

"గుంజీలు తియ్యండి" పైకన్లేదు జానకి

హైము పదకొండైనా అవలేదు పని ఆపక తప్పదు—సిమెంటు లేని కారణంగా

"యీ వేళ వరండాలో చల్దులు తిని, చుట్టలు కాల్చుకున్నందుకుగాను డబ్బివ్వాలి వీళ్ళకి" అనుకుంటూ పర్సు తీయబోతున్న హైములో—

"ఇక్కడ ఏవో పోర్షన్సు అద్దెకిస్తారని విన్నాం ఎప్పట్లో ఇస్తారు?" అంటూ వచ్చేరు ఒక ఆడ, ఒక మగ

ఆడ ఇరవై ఏళ్ళు, 200 పౌన్ల బరువు, 5 అడుగుల పొడవు, కసరత్తు చేసి నట్టు కండలు గల కడుపుతోవున్న ఖడ్గమృగంలా ఉంది

మొగ ముప్పై ఏళ్ళు మూరెడు లోతు చొప్పి దవడలు, 100 పౌన్ల బరువు, 5 అడుగుల పొడవు గల టి బి వచ్చిన గుంటనక్కలా వున్నాడు

అంత చికాగ్గా వున్న జానక్కి కూడా వాళ్ళని చూడగానే నవ్వొచ్చింది వాళ్ళిద్దరూ మొగుడు పెళ్ళాం కాకుండా, అక్క తమ్ముడు, మామ్మ మనవడు, ఏదైనా సరే బావుండు ననుకుంది కాని యివేవీ కాదు కేవలం మొగుడు పెళ్ళా లవేసుమా అని డౌట్ తీర్చేస్తూ—

"మా వారికి పోర్షన్సులో ఉండడం అంటే ఇష్టం లేదండి కాని ఒక్కర్తెనూ ఉండాలంటే బయ్యంవేసి పోర్షన్సులో వుందామంటున్నానండి" అంది ఆవిడ

"నా తల్లే నిన్ను ఎత్తుకెళ్లాలంటే ఒక మిలిటరీ రెజిమెంట్ రావాలి నీకేం భయం" అని మనసులో అనుకొని, "ఔనండీ అద్దెకిస్తాం కాని రిపేరు పూర్తి అవ్వాలి అప్పుడు రండి" అంది జానకి

"అమ్మమ్మమ్మ అలా వీల్లేదండి రిపేరయ్యేక మాకే యిస్తానని మాటి వ్వండి లేకపోతే మళ్ళీ ఇంకోరికిచ్చేస్తారు" ఖడ్గమృగం కరకరమంది ఆ గొంతుక వింటే మెడ్రాస్‌మెయిల్ ఇంజను మంచమెక్కియ్యాల్సిందే

"బావుంది మీరు ఇల్లు చూసుకోలేదు నేను అద్దె చెప్పలేదు అప్పుడే మాట ఎలా ఇస్తాను? కాని ఒక మాట మాత్రం యిస్తాను—యింతవేగం ఎవరికీ మాట ఇవ్వనని"

"అయితే మరి మమ్మల్ని ఎప్పుడు రమ్మంటారండీ?" గుంటనక్క మొదటి సారి నోరు విప్పింది పీక గట్టిగా పిసికేస్తున్నప్పుడు పిచ్చికపిల్ల లాస్ట్ క్రై అలాగే ఉంటుంది

"నేను రోజూ పగలు 2 గం॥వరకు ఇక్కడే ఉంటాను తరవాత డాక్టరు రాజేశ్వరావుగారింట్లో ఉంటాను ఎప్పుడొచ్చినా సరే"

ఖడ్గమృగం గుంటనక్క చెయ్యి పట్టుకొని తీసుకొని వెళ్ళిపోయింది

(సశేషము)

విలువ

చందు సుబ్బారావు

పరీక్షలు జరుగుతున్నాయి

ముక్కు పచ్చలారని పిల్లలూ, పిల్లల తల్లులూ, తండ్రులూ—

రిటైర్ కానున్న తాతయ్యలూ, అమ్మమ్మలూ—

ఎద్దుపట్టెడలాంటి బెల్టూ, ఎడాపెడా పెరిగిన జుట్టూ, ఏ ఖూనీ కేసులోనో ఇరుక్కుని 'బెయిలు'మీద వచ్చి రాస్తున్నాడేమో ననిపించే 'పెద్దన్నయ్య'లూ-ఆడుకుంటానికి జేబులో అచ్చంగిల్లాలు తెచ్చుకున్నదేమో ననిపిస్తున్న చిట్టిచెల్లెళ్ళూ— మధ్యమధ్యలో పిప్పరమెంట్లు తింటున్న చిన్ని తమ్ముళ్ళూ—

అరగంటలో అయిదుసార్లు 'ఒకటి'కి పోయొస్తాననే బాబులూ—

ఆ బాబుల్తో కూర్చుని రాయటానికి సిగ్గుపడుతూ, బ్రతుకు వలలో చిక్కుపోయినట్లున్న బాబాయిలూ—

అంతా ఒకే హాలులో ఒకే పరీక్ష రాస్తున్నారు!

ఇలాంటి వింత సన్నివేశాన్ని సృష్టించగల ఏకైక పరీక్ష-మెట్రిక్-రాస్తున్నారు!

పదిమంది పంతుళ్ళం కాపలా కాస్తున్నాం.

హత్యచేయబడ్డ శవంచుట్టూ తిరుగుతున్న పోలీసుల్లా—

గాలంవేసి చేపకోసం చూస్తున్న వేటకాని కన్నుల్లా—

జరగపోయే 'అన్యాయం'కోసం కాచుకూచున్న కాటికాపరుల్లా — కాపలా కాస్తున్నాం! కాపీలు జరక్కుండా కాపలా కాస్తున్నాం!

ఒకవేళ వాళ్ళంతా బాధ్యతగల భారత పౌరులై, కాపలాలు, అవసరం లేని స్వచ్ఛంద విద్యార్థులైతేనో!

అయితే అయితే ఎలా అవుతుంది? ఇదేం ఆలోచన! వాళ్ళు తప్పులు చేస్తారు—'స్లిప్పు'లు తెస్తారు పుస్తకాలు పొట్టల్లో పెట్టుకొస్తారు సమాచారం జాకెట్లలో దాచుకొస్తారు! అంతా అవినీతి-నేరం-మోసం-అక్రమం—!

అందుకని కాపలా తప్పదు

మొన్న మాతమ్ముడు కాపీ రాయలేదూ-అల్లప్పుడు మీ చెల్లి దొరికిపోలేదూ— వాళ్ళు మనవాళ్ళేగాదూ — రేపు వాళ్ళే మనంకాదూ ! ఎందుక్కాదు?

అయినా కాపలా—కాపలా—తప్పదు

గొంగట్లో వెంట్రుకలు ఏరక తప్పదు స్టీలు పళ్ళేలు కాదు—వెధవది మట్టిమూకుళ్ళు కూడా లేని ప్రపంచం!

ఈ అతుకుల బొంత ధరించక తప్పదు!

ఈ గతుకుల త్రోవలో బండి నెట్టెయ్యక తప్పదు!

* * *

కాపీలు ఎక్కువ జరిగిపోతున్నాయ్ కాలేజీ పరువుపోతుందని కంగారుపడ్డారు

ప్రిన్సిపాల్ గారు!

ముఖం త్రిప్పితే బయటకు పంపించే యండన్నారు!

'కాగితం' దొరికితే నాకు కబురు చెయ్యండి—వెధవల్ని రెండేళ్లు డిబార్ చేస్తానన్నారు! అలాగే చేస్తున్నారు!

'రౌడీ మూకలు. రాళ్లు మోసుకునే కుంకలు పరీక్షలకు సిద్ధం—వీళ్ళ తాతెవడన్నా పుస్తకాలిస్తే రాసుకుని దేశాన్నుద్ధరిస్తారు పాపం!' విసుక్కున్నాడు ప్రిన్సిపాల్!

కాపలాదారులమైన మాకు కఠినమైన ఆదేశాలిచ్చాడు!


'కనబడితే కాల్చిపారేయండి' అనే తీరులో

అస్తవ్యస్తమైన జీవితంలో నుండొచ్చినవాళ్లు—వాళ్లు అమాయకులు కావచ్చు—కాకపోవచ్చు—

"పాలల్లో నీళ్లు కలుపుతున్నారు. డబ్బిస్తే సీట్లిస్తున్నారు కులం పేరుతో ఓట్లడుగుతున్నారు పదవికెక్కి కోట్లు లాగుతున్నారు పరీక్షలో కాపీ చేస్తే తప్పా ' అనుకునే వాళ్ళు కావొచ్చు—

'ఇది ప్యాసయిపోతే రిటైరయ్యే ముందు ప్రమోషనొస్తుంది—పెన్షన్ పది రూపాయలు పెరుగుతుంది' అనుకునే వాళ్లు కావొచ్చు—

'మున్సిపల్ డిస్పెన్సరీ'లో'ఆయా'గా పని చేస్తున్న ఆవిడ నలభై ఏళ్ళ జీవితంలో విసిగి ఇకనైనా కుర్చీమీద కూర్చొని మందులిచ్చే మహద్భాగ్యం అబ్బుతుందని' ఆశించి ఉండవచ్చు



ఆదేశాలు తూచ తప్పకుండా అమలు జరుగుతున్నాయి

'రోడ్డుమీద ఎన్ని నేరాలు పట్టుకున్నా ఈఒక్కసారి నన్ను కాపలాదారులు పట్టుకోకుండా ఉంటే

'స్పర్శ'

అక్కడ—
చెమటోడుస్తూ
హృదయాల విత్తుల్ని
'తూర్పార' పడుతున్న 'మార్పు జీవి'!
పిచ్చివాడా!
గాల్లేనపుడు 'తూర్పార'పట్టిఏంలాభం?
రుయ్యి మంటూ
ప్రభంజనంలా—
'స్లో' సైక్లోన్‌లా—
గాలి పెడితేనేగదా,
తాలు కొట్టుకుపోయేది—

ఆత్మకథ

ప్రకృతిలోంచే పుడుతుంది!
ప్రకృతి ఒడిలోనే ఎదుగుతుంది
ప్రకృతి బతుకుకోసమే బతుకుతుంది
? ?
గాలి!!
నేనూ అంతే —
జనం గుండెల్లోంచి పుడతాను
జనం ఒడిలోనే ఎదుగుతాను
జనం బతుకోక్కసమే
నాబతుకూ ఒలకబోస్తాను!!
? ?
నేను కవితని !

—నందిని సిధారెడ్డి.

హెడ్ కానిస్టేబులు అయిపోతాననుకునే' మామూలు కానిస్టేబులు కావొచ్చు

'నాన్న అనారోగ్యం అమ్మ కాలం చేసింది చెల్లి పెళ్ళిచేసుకోకుండా కాపరం పెట్టింది. తమ్ముడు కుంటివాడు. భార్య అర్భకురాలు పుట్టబోయే పిల్ల పుడుతుందో లేదో తెలియదు ఈ పరీక్ష ప్యాసయితే అప్పర్ డివిజన్ క్లార్కునవుదామనుకునే' లోయర్ డివిజన్ గుమాస్తా కావొచ్చు।

'బడుద్ధాయిలా తిరిగి. ప్యాసయి. కాలేజీలో చేరి పచ్చటిణీ అమ్మాయి జడ లాగుదామనుకున్న' కుర్రవాడు కాపీరాసి ప్యాసవటం అవసరం అని భావించవచ్చు

అశాంతులంతా- అనేకులింకా

రెండోపరీక్ష రోజున రెండేళ్ళు డిబార్ చెయ్యబడ్డారు।

మూడోపరీక్ష రాయకుండా నిషేధించబడ్డారు।

* * *

జీవితం అవసరాల్ని తప్ప పారాల్ని నేర్పదు.


మహాభారతకాలం నుండీ మనిషికి అహంకారం ఉంటూనే ఉంది।

రామాయణం నాటి నుండీ కైకేయిలుంటూనే ఉన్నారు। పశ్చాత్తాపాలవల్ల పాపాలు తగ్గితే, ఈ లోకంలో పరీక్షలూ చదువులూ ఉండకపోను।

మూడోరోజు కాపలా పగడ్బందీగా జరిగిపోతుంది ఆవులిస్తే నోట్లో 'స్లిప్పు'ల కోసం వెతుకుతున్నాం।

లావుపాటి మీసాల్తో, ముఖంపై కత్తి గాటుతో పట్టుకుంటే కత్తితో పొడుస్తాడేమోననిపించే 'కుర్రాడు' ఏమిటో గెలుకుతున్నాడు గేలవేంసాను। అదే బెంచీపై

జ్యోతి కథకార్టూన్ విలువ



ప్రక్కనో అమ్మాయి నల్లగావుంది కొంచెం పళ్ళెత్తు పన్నెండేళ్ళుంటాయి బాగానే రాస్తున్నట్లుంది ఆ అమ్మాయి చూపించటం లేదని 'కత్తిగాటు' కుర్రాడు అసహనం 'ఫీ'లవుతున్నట్లున్నాడు

ఒకసారి 'బయట'కన్నాడు।

ఒకసారి మంచీళ్ళన్నాడు

ఒకసారి ముగ్గురు కాపలాదారుల్ని పిలిచి రాస్తున్న బల్లలో నల్లులున్నాయి చూడమన్నాడు

ఆ వెధవ్వేషాలన్నీ రాయలేకో, కొంత సానుభూతికొట్టి కాపీ దట్టించేయాలనో తెలియటంలేదు

స్లిప్పులేమీ దొరకటం లేదు

"నల్లులుంటే మేం చేయగలిగిందేం లేదు-రాయి బాబూ" అన్నాం

మిగతా ఇద్దరు కాపలాదారులూ నవ్వుకుని మరోచోటకు వెళ్ళిపోయారు

"చూ. డ బ్బా య్, ప్రక్కన ఆ అమ్మాయి రాసుకోవటంలా - పేచీపెట్టక రాసుకో" అన్నాను

కుర్రాడు వెటకారంగా నవ్వి

"చేతిరుమాలులో స్లిప్పు పెట్టుకుని నేనూ రాయగలను" అన్నాడు ఆ అమ్మాయిని మింగేసేలా చూస్తూ।

హఠాత్తుగా తలెత్తి చూపింది ఆ అమ్మాయి।

త్రాచుపాముని చూసిన కప్పపిల్లలా- ఎలుగుగొడ్డు గుహలో చొరబడిన పసిపాపలా——


వెర్రిగా-వెకిలిగా-భయంగా-చూపింది।

చావు ముందువచ్చే చివరి వెక్కిళ్ళలా "కాదండి-లేదండి-" అంది।

మూడ్రోజుల్నాడు అన్నం తిన్నట్లున్న ముఖం——

వారం రోజుల్నాడు ఉతికినట్లున్న 'చీటీ' బట్టలు-నూనె రాసీ రాయని తల। ఎందుకోనమో తెలియని రెండు జడలు-।

జ్యోతి కథకార్టూన్ విలువ



అంటుకుంటే వాసన కొడుతుందేమో ననిపించే 'భయంకర'మైన చేతిరుమాలు।

ఒక్కొక్కడుగూ ముందుకువేసాను

ఆ పిల్ల కళ్ళనుండి నీళ్ళు మొద లయ్యాయి।

చేతిరుమాలు విదిలించాను।

ఆ అమ్మాయి 'గుండె' జారిపడింది-

"మాస్టారండీ దణ్ణం పెడతానండీ"

"గుండెతోపాటు ఓ అయిదు రూపా యలనోటు జారిపడింది।"

"గుండె"లో ఏముందో చదువు తున్నాను।

వెక్కిళ్ళతో ఏడుపు।

"మాస్టారండీ వదిలిపెట్టండి ఈ అయిదురూపాయలు తీసుకుని వదిలి పెట్టండి"

రక్కున తలెత్తి చూసాను।

అయిదురూపాయలు। జీవితం-కాపీ-జీవితానికి కాపీ। అభంశుభం తెలియని పిల్ల జీవితాన్ని కాపీ చేయబోతుంది।

చదువు నేర్పలేదు బ్రతుకు. బ్రతకటం నేర్పుతుంది బ్రతుకు కుంటివాని నడకలా అంధుని నిరంతర అన్వేషణలా-మూగ వాని సంభాషణలా—

ప్రయత్నం-ఆవేదన-కృషి-అనుక్షణం సాధన ఎందులో దేని విలువెంతో-ఏం తెలుస్తుంది। చీకట్లో నల్లపూసలరంగు ఎలా తెలుస్తుంది ?

"క్షమించు చెల్లీ, ధర్మాన్ని రక్షిం చేందుకు, న్యాయసూత్రాన్ని కాపాడేం దుకు, వృత్తి ధర్మం నిర్వర్తించేందుకు ఈ ఉరిత్రాడు నీకు తగిలిస్తున్నాను ఇందులో నా తప్పేంలేదు"

చెక్క లాగ బడింది □

ముగింపులేని కథ

సుస్మితా రమణమూర్తి

నాలుగు ఒకట్లు నాలుగు.

నాలుగు రెళ్ళు ఎనిమిది

నాలుగు మూళ్ళు తొమ్మిది

"రేఁయ్! శ్రీనూ! నాలుగు మూళ్ళెంతరా?"

"నాలుగు ఒకట్ల నాలుగు నాలుగురెళ్ల ఎనిమిది నాలుగు మూళ్ళు తొమ్మిది నాలుగు మూళ్ళు తొమ్మిదండీ మాస్టారూ!"

"వెధవా! నా దగ్గర చేరి అప్పుడే రెండు నెలలు కావస్తోంది ఇంకా నాలుగో ఎక్కంకూడా రాలేదంటే నాక్కాదట్రా నామోషీ? ఆ మూలకెళ్ళి గోడకుర్చీ వేయ్ అప్పుడుగాని నీకు ఎక్కం ఒంటబట్టదు"

ఆ నాలుగో ఎక్కం కుర్రాడు సీతాపతి చెప్పిందే తడవుగా గోడకుర్చీవేసి ఎక్కం చదువుకోసాగేడు సీతాపతి ఏ స్కూల్లోనూ మాస్టరుగిరీ వెలగపెట్టటం లేదు

తను చదువుకుంది పాత కాలంలో ఇంటర్మీడియట్ అయినా ఇప్పటి డిగ్రీ పిల్లలకుకూడా ప్రైవేటు చెప్పగల సామర్థ్యం గలవాడు సీతాపతి ట్రయినింగైన మాస్టార్లుకూడా చెప్పలేనంత సులభంగా అరటిపండు ఒలిచి నోట్లో పెట్టేంత సునాయాసంగా పిల్లలకు పాఠాలు చెప్పగలడు సీతాపతి అందుకనే చాలామంది కుర్రాళ్ళు తమకు తామే స్కూలు మాస్టార్ల దగ్గరకి ప్రైవేటుకి పోకుండా—సీతాపతి దగ్గరికే వస్తుంటారు

కొందరుతలిదండ్రులు సీతాపతి బోధనా పద్ధతిని-తన సామర్థ్యాన్ని గ్రహించి తమ పిల్లలను సీతాపతి దగ్గరకే పంపిస్తుంటారు.

వాళ్ళ విశ్వాసం సడలక పోవడానికి కారణం—సీతాపతి దగ్గర చదువుకునే పిల్లలు నూటికి ఎనభై మంది మంచి మార్కులతో పాసవుతుండటఁవే!

తను చేస్తూంది గుమాస్తాగిరైనా సీతాపతి బాధపడడు.

ప్రైవేట్లద్వారా మరో జీతం ఎలానూ వస్తోందిగనక-

ఇప్పటి పరిస్థితుల్ని బట్టి చెప్పుకోవాలంటే సీతాపతి బహు కుటుంబీకుడే!

ముచ్చటగా ముగ్గురబ్బాయిలు—ముగ్గురమ్మాయిలు ఆ తర్వాత ఫుల్‌స్టాప్!

ఇద్దరబ్బాయిల చదువులై పోయాయ్. మూడోవాడు ఇంకా చదువుని కొంటూనే వున్నాడు.

పెద్దమ్మాయి పదివేల కట్నంతో పెళ్ళికొడుకుని కొనుక్కోవడం-తన బ్రతుకుని సుఖమయం చేసుకోడం జరిగి ఏణ్నర్ధం దాటింది రెండో అమ్మాయి పెళ్ళికోసం తను ప్రయత్నాలు చేస్తున్నా ఫలించక పోవటంతో సీతాపతి అప్పుడప్పుడు బాధపడేవాడు

"ఎవఁడోయ్! తొమ్మిది కావస్తోంది ఇఁవేల్టికిక పాఠాలు చాలించండి మీతో అర్జంటుగా మాట్లాడాలంటూ కొంతమంది వచ్చేరు వరండాలో బెంచీలమీద కూర్చు

న్నారు. వాళ్ళొచ్చి అప్పుడే పదినిముషాలు కావస్తోంది ఎంతసేపని వాళ్ళనలా కూర్చో బెడతారు? వెంటనే వెళ్ళి వాళ్ళతో మాట్లాడండి " ఆర్డరేసింది-లోపల్నుంచే సీతాపతి భార్యామణి అన్నపూర్ణ

వెంటనే సీతాపతి వాళ్ళున్న దగ్గరికి వెళ్ళేడు

"నమస్కారమండీ!"

ప్రతినమస్కారం చేసి సీతాపతి ప్రక్కనే వున్న వాలుకుర్చీలో కూర్చున్నాడు

"బాబూ! ఏదో మీ దయవల్ల మావాడు పదో క్లాసు మెట్రిక్కగలిగేడు మా సంతోషంకొద్దీ ఈ చిన్న కానుక కాదనకండి " అంటూ ఒకతను వందరూపాయ ల్నోటొకటి సీతాపతికిస్తూ అన్నాడు

"మళ్ళీ ఎందుకండీ? అప్పుడెలాగూ ఐదొందలు ఇచ్చేరుగా!" ఆ నోటు తీసుకుంటూ అన్నాడు—సీతాపతి

"మీ కష్టం ఆ మాత్రం మాకు తెలవదా బాబూ? మార్కులేయించడంకోసం తమరు అయిదరాబాదు ఎల్లి ఎంత కష్టపడ్డారో?"

"సర్లెండి! ఇప్పుడవన్నీ ఎందుకు? నే చేయగలిగిందేదో చేశాను మీవాడు పాసయాడు నా కంతే చాలు" సీతాపతి

"వస్తాను బాబూ!" అంటూ ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు

ఇలాంటి 'డిటో' కేసులు పావు గంటలో ఓ అరింటిని పూర్తిచేసి, వాళ్ళిచ్చిన పెద్ద నోట్లను తన చిన్నజేబులో దాచుకున్నాడు సీతాపతి

ఆ తర్వాత మూడు కేసులూ ఫెయిల్యూర్ కేసులు!

"వెంకన్నా! వీవెందుకొచ్చావో నాకు తెలుసు ఏం చేయను? మీ వాడికి మరీ తక్కువ మార్కులొచ్చాయ్. ఓ నాలుగో, ఐదో మార్కులైతే వేయించేసేవాణ్ణి! పదులు, పాతికలు వస్తే ఎవరు మాత్రం ఏం చేయగలరు? ఇదేమైనా మామూలు స్కూలు పరీక్షా? ఎలాగోలా మళ్ళీ పేపరు రాయించడానికి పబ్లిక్ పరీక్షలు అలా కాదుగా? ప్రయత్నించినా లాభంలేక పోయింది కష్టపడి చదవమను ఈసారి గట్టిగా ప్రయత్నిద్దాం"అంటూ ఇదివరలో తను తీసుకున్న డబ్బు వెంకన్నకి ఇచ్చేశాడు సీతాపతి


ఓ వంద నోటు వెంకన్న సీతాపతి కిస్తూ అన్నాడు "ఈ వంద మీ దగ్గరుంచండి చేయాల్సిన ప్రయత్నం మీరెలాగూ చేశారుగా. మా వాడి గురించి హైదరాబాదు కూడా వెళ్ళొచ్చేరు మా పని జరిగినా జరక్కపోయినా—మా గురించి మీరు ఖర్చుపెట్టడం దేనికండీ!"

ఆ వ్యక్తి సంతోషం కోసమా?— అన్నట్లు తనిచ్చిన వంద తీసుకున్నాడు సీతాపతి

మిగిలిన ఫెయిల్యూర్ కేసుల్ని కూడా పది నిముషాల్లో పూర్తి చేశాడు సీతాపతి

'ఈ రోజైనా తను ఆఫీసుకి లేట్ కాకూడదు' అనుకుంటూ లేవబోతుంటే, "నమస్కారమండీ! సీతాపతిగారూ!" అంటూ ఒకతను వచ్చేడు.

"ఏమిటండీ, రామంగారూ! మీ వాడికి ఉద్యోగం వచ్చినట్లేనా?" అడిగేడు సీతాపతి



"మీలాంటివాళ్ళు పూనుకుం తర్వాత ఎందుకు రాదండీ ఉద్యోగం?" అన్నాడు రామం

"ఇందులో నాదేఁవుంది లెండి? మీ వాడికి వుద్యోగం వచ్చే యోగం వుంది కాబట్టి వచ్చింది"

"అలా అనకండి మీ ఆఫీసులో మీకున్న పలుకుబడి—మీ ప్రయత్నం మా వాడికి వుద్యోగం వచ్చేటట్లు చేశాయ్"

"నా దేఁవుంది లెండి. నా దంతా కేవలం మాట సాయంమాత్రఁవే. ఎన్నో ఏళ్ళనుంచి ఆ ఆఫీసులో పాతుకుపోయిన వాణ్ణి కాబట్టి—ఇదివర్లో ఇంటర్వ్యూలు ఎలా జరిగాయో—మోడల్ పేపర్స్ ఎలా వుంటాయో—మీవాడికి చెప్పగలిగేను మీవాడు కష్టపడి చదివిన చదువుకి ఫలితంగా మంచి వుద్యోగం వచ్చిందంతే."


"నిండుకుండ లెప్పుడూ తొణకవని మన పెద్దోళ్ళు వట్టినే అన్లేదు. మీ లాంటి వాళ్ళని దృష్టిలో పెట్టుకునే అనుంటారు. ఏదో మా తృప్తికోసం—మన పరిచయం కోసం—ఈ వుంగరం మీరు స్వీకరించాలి" అంటూ ఆ వ్యక్తి చిన్న అట్టపెట్టెలోంచి వుంగరం తీసి—సీతాపతికి ఇస్తూ అన్నాడు

"అబ్బే! ఇప్పు డెందుకండీ? మీ రెలాగూ వుద్యోగంకోసం ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా ఆఫీసరుకి వెయ్యి రూపాయలు ముడుపు కట్టేరుగా?"

"అలా అనకండి డబ్బు పోయినా ఈ రోజుల్లో వుద్యోగం దొరకడం అంటే మాటలా!? డబ్బుపోయినా మా వాడికి బంగారంలాంటి వుద్యోగం వచ్చింది కాదనకండి ఏదో మా తృప్తికోసం!" అంటూ తను సీతాపతి చేతిలో అట్టపెట్టె నుంచుతూ అన్నాడు

సీతాపతి కాదనలేకపోయాడు

జ్యోతి కథకార్టూన్ ముగింపులేని కథ



"మరి నాకు సెలవిప్పించండి" అంటూ తను వెళ్ళిపోయాడు

"ఏఁవిటండీ! మీ వుద్దేశం!? ఊళ్ళో వాళ్ళందరిపైన చూపించే శ్రద్ధలో కనీసం పదో వంతైనా మనవాళ్ళమీద మీకుందా? రెండేళ్ళనుంచీ రోడ్లు కొలుస్తున్న మన వాళ్ళకి ఆ మాత్రం వుద్యోగాలు మీరు తలచుకుంటే రాకపోవు ఏణ్ణర్థం నుంచి చేద్దాం, చేద్దాం అనుకుంటున్న మన రెండో అమ్మాయి పెళ్ళి జరక్కపోదు ఎలా జరుగుతుంది? ఎంతసేపూ వీళ్ళకి, వాళ్ళకి వుద్యోగాలు, మార్కులు వేయించడంతోనే మీకు రోజులు గడిచిపోతున్నాయ్

"మన మూడోవాడు రెండోసారికూడా పదోక్లాసు తప్పేడు కదా? కనీసం వాడి గురించైనా మీరు శ్రద్ధ తీసుకుంటున్నారా? ఎందుకు శ్రద్ధ తీసుకుంటారు? ఊళ్ళో వాళ్ళని ఆదుకుంటే చాలదూ? ?" అన్నపూర్ణ వాక్ప్రవాహం!

"దేనికైనా కాలం, ఖర్మం కలిసి రావాలే? మనవాళ్ళ బాగోగులు మనం పట్టించుకోకపోతే ఎవరు పట్టించుకుంటారు ఆ మాత్రం నాకు తెలవదనా?" అంటూ సీతాపతి ఆఫీసుకి వెళ్ళిపోయాడు


ఆ రోజు సీతాపతి ఆఫీసుకు పదినిముషాలు ఆలస్యంగా వెళ్ళేడు

తను సీట్లో కూర్చుని పదినిముషాలు కూడా కాలేదు ఆఫీసు బంట్రోతు రంగన్న వచ్చి "మిమ్మల్ని ఆఫీసరుగారు పిలుస్తున్నారు" చెప్పేడు సీతాపతితో

'ఈ మధ్య తను ఆలస్యంగా వస్తున్నాడు బహుశా ఆఫీసరు తనకు ఓ నాలుగు అక్షింతలు వేయడానికే పిలుస్తున్నాడు కాబోలు?' అనుకుంటూ సీతాపతి ఆఫీసరు దగ్గరకు వెళ్ళేడు

"మీ గురించి పావుగంట నుంచీ ఎదురుచూస్తున్నాను బహుశా మీరీవేళ రావడం లేదైందనుకుంటాను? అలా నిల్చుండి

జ్యోతి కథకార్టూన్ ముగింపులేని కథ



పోయారేం? కూర్చోండి" అంటూ ఆఫీసరు తనకెదురుగావున్న కుర్చీని చూపించేరు సీతాపతికి

'గురుడు డైరెక్టుగా అసలు పాయింటుకే వచ్చినా-ఆ మాటల్లో వ్యంగ్యంతో కూడిన ఎంత ఆదరణ? ఎంత ఆప్యాయత? ' సీతాపతి స్వగతం

"ప్లీజ్ సిట్ డౌన్?" ఆఫీసర్

'ఇక తప్పదు కూర్చుంటేనేగాని తనకు అక్షింతలు వేయడుకాబోలు?' అనుకుంటూ సీతాపతి కుర్చీలో కూర్చున్నాడు

"మా పెద్దవాడు హరిని మీకు తెల్సుగా? వాడు పదోక్లాసు చదువుతున్నాడు మొన్న హాఫ్‌ఇయర్లీ పరీక్షల ప్రోగ్రెస్ రిపోర్టు చాలా పూర్‌గావుంది

"అప్పుడే మీరు నాకు గుర్తొచ్చేరు ఎందుకైనా మంచిదని మీతో మాట్లాడదాఽవని మిమ్మల్ని పిలిపించేను."

"నాతో మాట్లాడ్డం దేనికండీ?" ఆశ్చర్యంగా అడిగేడు సీతాపతి

"మీ గురించి అంతా నాకు తెల్సండీ! తెల్సుకుం తర్వాతే మిమ్మల్ని పిలిపించేను. మీరు మా వాడికి మార్కులే వేయించి పాస్ చేయిస్తారో? — ప్రైవేటే చెప్పి పాసయేట్లు చూస్తారో? అదంతా మీకే వదిలేస్తున్నాను మా క్కావాల్సింది మావాడు పరీక్ష పాస్ కావడం! మీ పద్ధతికి నాకేం అభ్యంతరం లేదు పని జరగడం మాక్కావాల్సింది ఇది మీ దగ్గరుంచండి" అంటూ ఐదొందల రూపాయలకు 'చెక్' రాసిచ్చేరు

సీతాపతి కొన్నిక్షణాలు ఆశ్చర్యపోయాడు-తన విషయం అంత 'కరెక్ట్'గా ఆఫీసర్‌కి ఎలా తెల్సిందా?-అని

'చెక్' తీసుకుంటూ అన్నాడు సీతాపతి "మా పెద్దబ్బాయి రాజు బి కాం పాసై

రెండేళ్ళనుంచీ ఖాళీగా వుంటున్నాడండీ। మీకు అభ్యంతరం లేకుంటే మా వాడు మీ హరిబాబుకి ఉదయం - సాయంత్రం ఇంటికొచ్చిప్రైవేటు చెబుతాడు ఆ తర్వాత విషయ<వంతా నే చూసుకుంటాను "

"ఓ యస్। అలాగే కానివ్వండి" ఆఫీసర్ ఆమోదం।

"మరి నే సెలవు తీసుకుంటాను" అంటూ సీతాపతి పైకొచ్చేశాడు

సీతాపతి పెద్దబ్బాయ్ ఆఫీసర్‌గారబ్బాయికి క్రమం తప్పకుండా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రైవేటు చెప్ప సాగేడు

కొన్ని నెలలు ముందుకి జరిగాయ్

సీతాపతి ప్రతి సంవత్సరంలాగే హైద్రాబాద్ వెళ్ళడం—పరీక్ష ఫలితాలు పేపర్లో వచ్చిన మరుసటి రోజున తనింటికి రావడం కూడా జరిగింది

ఈ సారి కూడా సీతాపతి అనుకున్నట్లుగా అంత మందీ 'పాస్' కాలేదు

ఏమాటకామాటే చెప్పుకోవాలి సీతాపతి దగ్గరకు వచ్చిన వాళ్ళలో చాలా మంది పాసయేరు ముఖ్యవిషయమే<వంటే ఆశ వదులుకున్న ఆఫీసర్‌గారి అబ్బాయి కూడా మంచి మార్కులతో పాసయేడు

మళ్ళీ పాతకథే పునరావృతమైంది పాసైన వాళ్ళు, వాళ్ళపెద్దలు సీతాపతిని కలియడం-తమ సంతృప్తికోస<వంటూ కానుకలు సమర్పించడం - ఫెయిలయిన వాళ్ళకి తన నియమం ప్రకారం మాట తప్పకుండా నీతిగా నిజాయితిగా ఇది వరలో తను తీసుకున్న డబ్బు వాళ్ళకి తిరిగి ఇచ్చేయడం-వాళ్ళచేత కూడా తను మెప్పుపొందడం జరిగింది

ఆఫీసరుగారు తమ సంతోషానికి, సంతృప్తికి చిహ్నంగా సీతాపతి పెద్దబ్బాయ్‌కి ఉద్యోగం ఇవ్వడం— సీతాపతి భార్య అన్నపూర్ణ-"అబ్బ ఎంత కాలానికి మీకు ఇంటిబాధ్యత పట్టిందండీ" అంటూ ఆశ్చర్యపోవడం కూడా జరిగింది

ఈ కథకి మొదలేకాని ముగింపులేదు
ఇది అంతంకాని కథ।
అంతులేని కథ।।

సీతాపతి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం హైదరాబాద్ వెళ్తున్నది తన పెద్దమ్మాయిని చూడ్డానికి మాత్ర<వేనని గాని-నిజంగా తనకు పేపర్లు దిద్దే వాళ్ళెవరూ తెలియరనిగాని - ప్రైవేటు పిల్లలకు తన శాయశక్తులా పాఠాలు అర్థ<వయేలా చెప్పడం ద్వారానే వాళ్ళు పాసవుతున్నారన్న విషయంగాని—ఉద్యోగాల విషయంలో కూడా తనకు ఎటువంటి బలుకుబడీ లేదనిగాని—ఉద్యోగాలు రావడం, రాకపోవడం కేవలం అభ్యర్థుల అదృష్టంమీదేనన్న విషయంగాని సీతాపతిని అపద్బాంధవునిగా ఎంచి అతన్నిఆశ్రయిస్తున్న జనం తెల్సుకోలేనంత కాలం సీతాపతిలాంటి పెద్దమనుషుల కథలకి మొదలేగాని ముగింపు వుండదు।। □

మాకూ ప్రేమలున్నాయి

* అరిగే రామారావు

ఏదో పెద్దశబ్దమయ్యేసరికి గబుక్కున నాకు మెలకువ వచ్చింది కళ్ళు తెరిచి చూశాను అంతా చీకటిగా వుంది పెద్ద రొద ఎక్కడికో పడద్రోసుకుపోతున్నట్లుంది ఏదో అరుపులాంటిది వినిపించింది మొదట్లో ఎవరో ఏడుస్తున్నారనుకున్నాను. కాని, అది బస్సు హారన్ మ్రోత అని తర్వాత గుర్తుకొచ్చింది రోజూ నేను గుంటూరు బస్‌డిపోలో వినే మోత ఇది!

అయితే ఇందాక నేను ఎక్కి కూర్చున్న బస్సు పోతూందన్న మాట!

నాకు చెప్పరానంత భయమేసింది ఈ మాయదారి బస్సుతోపాటు నేనూపోతున్నా నన్నమాట! నా గుండెలు పీచుపీచు మన్నాయి 'ఎలారా దేముడా!' అని అనుకుంటూ మెల్లగా క్రిందకు గెంతాను క్రొత్తగా కాపురానికెళ్ళుతున్న ఒక పడుచు జంట నెత్తిన పడ్డాను పాపం, వాళ్ళిద్దరు చలికి ఒకరినొకరు పెనవేసుకుని కూర్చున్నారు. క్రొత్తకోడలు వులిక్కిపడి లేచి. భయం భయంగా, "ఇదేంటండి, బస్సులోకి పిచుక వచ్చింది?" అంది పాపం, అమాయకంగా!

నేను బయటికెగిరిపోదామని అటూ ఇటూ ఎగిరి చూశాను ఎటూ దారిలేదు చలికి బస్సు అద్దాలన్నీ మూసేశారు.

నాకప్పుడు నిజంగా భయంవేసింది. నా గుండెలు దడదడలాడాయి

బయటికి పోవడానికి ఇంకెటయినా మార్గం వుందేనేమోనని మళ్ళీ ఆ బస్సులో ఇట్నుంచి అటూ, అట్నుంచి ఇటూ ఎగిరిచూశాను ఎట్నుంచి ఎటెగిరినా బయటికి పోవటానికి ఎటూ దారి లేదు నాకు వణుకు పుట్టుకొచ్చింది ఏడ్పు ముంచుకొచ్చింది పైకి ఏడ్చేశా కూడ

నా ఈ గొడవకు బస్సులో నిద్ర జోగుతున్న మిగతా ప్రయాణీకులంతా నిద్రలేచారు నన్నుచూసి తలా ఒకమాట అన్నారు

"హైదరాబాదు దీలక్సులో కూడ పిచుకలు ఏంటి స్వామి?"

"ఆర్టీసీవాళ్ళు బస్సుల్లో పిచుకలను కూడ పెంచుతున్నట్లున్నారే!" అంతా గొల్లుని నవ్వేరు

అందరూ నవ్వేసరికి పాపం డ్రైవర్‌కు చిన్నతనమనిపించింది కాబోలు దాన్ని కప్పిపుచ్చుకోవటానికి, "అద్దాలు తీస్తే సరి, అదే బయటికి పోతుంది!" అన్నాడు

ఎవరో ఒక కిటికీ అద్దంకూడా తీశారు.

కళ్ళు చికిలించుకుని బయటివైపు చూశాను కటికచీకటి విపరీతమైన చలి గాలి మా గుంటూరుకు ఎంత దూరంవచ్చేశామో! ఈ కటిక చీకట్లో, ఈ దారుణ

మైన చలిలో, ఎటూకాని ఈ అడివిదారిలో ఎక్కడికి పోను? మన వూరా, పుకమా? ఈ బస్సులో ఇలా పోవడమే మంచిదని పించింది అందుకే నేను కూర్చున్న చోట్నుంచి కదల్లేదు

"బయటికి పోకుండా, పిచ్చిముండ ఎలా మునగదీసుకుని కూర్చుందో చూడండి! పాపం, ఈ చీకట్లో ఎక్కడికి పోతుంది?" అంది ఒక జాలిగుండె ముత్తయిదు

"అబ్బ! చలిలో చస్తోన్నాం కిటికీ మూసేయండి బాబు?" అని ఎవరో అన్నారు

కిటికీ అద్దం మూసేస్తూ, "మన్తోపాటు భాగ్యనగరం వస్తుందేమో రాసీయండి!" అని అన్నాడొక గిరజాల జుట్టాయన

బస్సులో ప్రయాణికులంతా నవ్వేశారు

నాకు మాత్రం ఏడ్పు ముంచు కొచ్చింది ఏడుపుతోపాటు నా మీద నాకు కోపం కూడ వచ్చింది మాయదారి సచ్చినదాన్ని మాంవపిచుక మీద అలగట మెందుకు, అలిగినదాన్ని ఆ గూట్లోనే ఒక మూల మునగదీసుకుని కూర్చోక ఈ బస్సెక్కడమెందుకు, ఎక్కినదాన్ని బస్సు కదిలిపోతున్నది కూడ తెలియ కుండా అంత ఆదమరచి నిద్రపోవట మెందుకు?

ఏదో శనిగ్రహం నా నెత్తిమీద ఎక్కి కూర్చుంది అందుకే ఇలా జరిగింది మనుషుల్లో అయినా, పిచుకల్లో అయినా ఈ మొగవాళ్ళబుద్ధి అంతా ఒకటే! వుత్త అనుమానరోగం కాస్త పెళ్ళాం ఎర్రగా బుర్రగావుంటే మరీన్నూ నేను కాస్త అందంగా చస్తానేమో మాంవకు మరీ అనుమానం పరాయి మొగాళ్ళతో మాట్లాడితే తంటా, కాస్త నవ్వితే రంకు! రోజూ ఇదేపోరు నీ అమ్మ అలాటిది. నీ అక్క అలాటిదీ అని నా పుట్టిం టోళ్ళను చులకనగా మాట్లాడతాడు, నీ దగ్గర సంసారచేసే లక్షణాలు లేవు అంటాడు

నిన్నమాత్రం నిన్న, మా పుట్టింటి వయిపు బంధువొకడు వస్తే వాడితో నవ్వుతూ మాట్లాడుతుంటే అదొక పెద్ద నేరమయిపోయింది ఆ వచ్చిన వాడికీ, నాకూ రంకూ! వాడికీ, నీకూ ఏదో వుంది లేకపోతే మాటమాటికి ఎందుకొస్తాడు అని లేచేడు మా అమ్మ ఒకతి—వుత్త పిచ్చి మాలోకం! ఆ బంధువు ఇటువయిపు వచ్చినప్పుడల్లా 'మా అమ్మాయిని చూచిరా, నీళ్లు పోసుకుందేమో కనుక్కో!' అని కబుర్లు పంపుతుంది

నిన్న మాంవ చేసిన రభసకు నాకు బలే బాధ అనిపించింది, ముళ్ళకంపలో చిక్కుకు పోయినట్లనిపించింది ఇన్నాళ్ళనుంచీ ఒకే గూటిలో కాపుర ముంటున్నాము ఆ మాత్రం నా గుణం తెల్సుకోలేకపోయాడు కదా అని మనస్సు చివుక్కుమనిపించింది, ఏరికోరి మనస్సుపడి కన్నవాళ్ళందర్నీ వది లేసి ఈయనగారి గూటికొచ్చేశా ననేగా ఇంత చులకనచేసి ఇన్నేసి మాటలంటున్నా డనిపించింది ఆఫీసుల్లో కాపురం వుండే వాళ్ళతో మనకెందుకే అని అమ్మ ఆ రోజే అంది నేనే వినలేదు

ఎందాకని వోర్చుకోను? నాకూ కడుపులో మండింది ఎదురు తిరిగి సమాధానం చెప్పాను మాంవ మరీ రెచ్చిపోయాడు,

నానామాటలు అన్నాడు నేను అలిగి. ఏడుస్తూ ఈ బస్సులో ఒకమూల పండుకున్నాను ఎప్పుడు పట్టిందో నిద్రపట్టింది. తీరా లేచిచూస్తే ఇలా బందిఖానాలో చిక్కుకున్నాను ఇలా ఆలోచిస్తోంటే మళ్ళీ కలత నిద్ర పట్టింది


* * *

బస్సు ఆగింది అంతా హడావుడిగా దిగుతున్నారు వాళ్ళ మాటల్నిబట్టి బస్సు అడంగుకు చేరిందని, హైదరాబాదు వచ్చేసిందనీ తెల్సుకున్నాను

నేనూ మెల్లగా బయటికి వచ్చాను

మాయదారి సచ్చినదాన్ని ఆ బస్సులో అలా కూర్చుండిపోయినా మళ్ళీ మా గుంటూరుకు చేరుకునేదాన్నేమో! శనిదేవత నెత్తిమీద కూర్చుంటే మన బుద్ధికూడ వక్రంగానే పోతుంది మరి?

బయట విపరీతమైన చలి పుట్టి బుద్ధెరిగేక నేనలాటి చలి ఎరుగను నేను ఉగ్రు



మని ఎదురుగుండా వున్న రేకుల షెడ్డులో అరుగు క్రిందకు చేరాను అక్కడకూడా చలే అయిసుగడ్డల మధ్య కూర్చున్న ట్లుంది అప్పుడు మాఁవ బలమైన రెక్కల మాటున వున్న వెచ్చదనం, ఆ సుఖమూ గుర్తుకొచ్చి ఏడ్పు ముంచుకొచ్చింది నా బ్రతుకే ఏడ్పుకొట్టు బ్రతుకయిపోయింది!

ఎండవచ్చేవరకు అక్కడే మునగదీసుకుని కూర్చున్నాను

చీకట్లు విచ్చిపోతుంటే మెల్ల మెల్లగా ఎండ వచ్చింది. ఎండను చూడగానే నా ప్రాణం లేచి వచ్చింది ఎదురుగా, క్రొత్త క్రొత్తగా వయస్సొస్తోన్న కన్నెపిల్లలాగా పచ్చని వేపచెట్టు కనిపించింది దానిమీద కెగిరాను

ఎండకు రెక్కలు ఆరపెట్టుకుంటుంటే ఎక్కడ్నుంచి తగలడ్డదో ఒక పిచుకల గుంపు వచ్చింది ఆ పిచుకలన్నీ నాచుట్టూ చేరాయి అవన్నీ పొగరుబోతు పిచుకలు, వుత్త రౌడీ సచ్చినోళ్ళు

అమాయకంగా, నున్ననున్నగా నవనవలాడుతూ కనిపిస్తోన్నానేమో, వెధవ పోకిరీ కూతలన్నీ కూయటం మొదలు పెట్టాయి—

పల్లెటూరి గుంటరోయ్, బాగా బలిసి కస్సు కస్సు మంటూందిరోయ్—ఏఁయ్ పిల్లా నాతో దోస్తుకట్టవా? నా గూటికి అస్తవా?— ఆడితో ఎందుకే, ఆడికి బీబీ వుంది, నా కెవరూలేరూ, నాకు 'రండి'గా వుండు!-ఇలా నోటికొచ్చినట్లు కూయటం మొదలుపెట్టారు


నాకయితే ఏడుపు ముంచుకొచ్చింది, మాఁవ గుర్తుకొచ్చాడు మా గూడు గుర్తుకొచ్చింది. మా అమ్మ గుర్తుకొచ్చింది. ఇన్నాళ్ళుగా నేను ప్రాణప్రదంగా చూచుకుంటున్న నా మానాన్ని వీళ్ళు మైలపర్చేటట్లు వున్నారు మెత్తగా వుంటే లాభం లేదు

మీకు అప్పలులేరా?-సెల్లెళ్ళులేరా?— అని లేచాను, నా పలుకులువిని రెచ్చిపోయారే కాని, ఎవరూ తగ్గలేదు ఎగిరిపోదామంటే చుట్టూ చుట్టుముట్టారు

ఇంతలో నా అదృష్టం బాగుండి మరో ఆడపిచుక అక్కడికివచ్చి వాలింది. నా పరిస్థితి గ్రహించింది వాళ్ళమీద. "వెధవల్లారా-రౌడీముండా కొడుకుల్లారా! ఆడపిల్ల బస్సుస్టాండ్‌కు వొంటరిగా రావటం భయం-మీ రెక్కలు రాలిపోను-మీరు మాడిపోనూ—" అంటూ లేచింది ఆమెను చూడగానే, "అరేయ్, రౌడీ రంగమ్మ వచ్చిందిరో! పదండిరో" అంటూ ఆ పోకిరి పిచుకలన్నీ తుర్రుమన్నాయి

అప్పుడు రౌడీరంగమ్మ-ఛీ, అదేం పేరు, ఆ రౌడి సచ్చినోళ్ళు పిల్చారని నేనూ అదేపేరుతో పిలుస్తానా? 'అక్కా' అంటాను అప్పుడు, అక్క నామీద ఎంతో జాలి చూపించింది తనింటికి తీసికెళ్ళింది తను కాపురముంటున్నఇంట్లో ఒక గదిలో చాల వడ్లబస్తాలున్నాయి. క్రిందన్నీ వడ్లగింజలు పడివున్నాయి ఒక్క గింజకూడ నా నోటికి పోలేదు. మాఁవ గుర్తుకొచ్చాడు, ఏడ్పు ముంచుకొచ్చింది అక్క నన్ను సముదాయించింది ఆమె బలవంతంమీద కాస్త ఎంగిలి పడ్డాను

జ్యోతి కథకార్టూన్ — మాకూ ప్రేమలున్నాయి



తర్వాత ఆ యింటి పెరట్లోవున్న జాంచెట్టుమీద కూర్చున్నాము అక్క మెల్లగా నా సంగతులన్నీ అడిగి తెల్సుకుంది 'ఎక్కడ గుంటూరు? ఎక్కడ ఈ హైదరాబాదు?' అని జాలిపడింది గుంటూరుపిచుక హైదరాబాదుకు ఇలా రావటం కేవలం విధివైపరీత్యమని అబ్బురపడింది మాఁవ గుణం తెల్సుకుని ఈ మొగ సచ్చినోళ్ళంతా ఇంతేనని మొగజాతినే ఈసడించుకుంది

—నేనీ వూరుకొచ్చి మూడ్రోజు లయింది, కాని నాకయితే మూడు యుగాలు అయినట్లుంది ప్రతిక్షణం నా మనస్సు మాఁవకోసం పరితపించి పోతూంది గింజ కొరుకుతున్నా, కునుకు తీస్తోన్నా, ఒకచోట కూర్చున్నా నా మనస్సంతా నా మాఁవమీదకే పోతూంది, మరో ధ్యాసలేదు

నన్ను మా వూరు పంపించేయమని రోజూ అక్కను జాలిగా బతిమాలు కుంటూనే వున్నాను 'చూద్దాంలే, అలాగే పంపిస్తాలే!' అని రోజులు గడుపుకొస్తోంది

ఇలావుండగా ఒకిరోజు ఒక కుర్ర పోతు పిచుకను వీడు మా తమ్ముడంటూ తీసుకొచ్చింది నన్ను ప్రక్కకు పిలిచి— మా తమ్ముడు చాల మంచోడు ఇంకా వాడికెక్కడా జత కూడలేదు నిన్ను చూచి లొట్టలు వేస్తోన్నాడు నిన్ను నెత్తి మీద పెట్టుకుంటాడు వాడితో జతకట్టు, వాడి గూట్లో కాపురంపెట్టు-అని మొదలు పెట్టింది

ఆమె పలుకులు వినేసరికి నాకు వళ్ళ మాలినంత దుఃఖం ముంచుకొచ్చింది ఆమెను కౌగిలించుకుని, "అక్కా, నా మనస్సును నీవు గ్రహించింది ఇంతవర కేనా?" అని భోరున ఏడ్చాను

"ఏంటే నీ మనస్సు పిచ్చిసన్యాసి? ఎవరైనా వింటే నవ్విపోయేరు ఈ రోజుల్లో మాలావు మనుషులంటోళ్ళే మనస్సులు విరిగితే మారు మనువులు చేసుకుంటున్నారు ఇక మనలాటి బక్క ప్రాణులు పిచుకులకు వచ్చిందా? మీ వూరే మన్నా దగ్గరా, దాపా? ఎలా వెళ్ళతావే పిచ్చి మొగమా?" అని సన్నసన్నగా కూకలేసింది

ఇక ఈమెతో లాభం లేదు—నాదారి నేను చూచుకోవాలి, నా ప్రయత్నం నేను చేసుకోవాలని నిర్ణయించుకున్నాను ఆ రోజే పొద్దుగూకుతుండగా ఎవరికీ చెప్పకుండా చల్లగా జారుకున్నా ఆర్టీసీ బస్సు స్టాండ్ కొచ్చా నేను గుంటూరు బస్సు దిగినచోటుకు ప్రక్కగా ఒక సొరంగం లాంటి దాంట్లో ఎన్నో బస్సులు నిల్చి వున్నాయి ఎక్కడచూసినా దీపాలు పట్టపగలులాగా వుంది అటుకేసి రివ్వున ఎగిరెళ్ళాను

లోపల మహాసందడి హడావుడి ఎక్కడ్నుంచో ఎవరో బిగ్గరగా ఏదో చెప్పతున్నారు నాయనోయ్? ఇవేం బస్సులు, ఇదేం కతా! మా గుంటూరు బస్సుస్టాండ్ ఎక్కడా? రాక్షసి నోరులాగా ఇదెక్కడా? ఈ బస్సులన్నీ ఎక్కడకి పోతాయో? వీటిల్లో మా గుంటూరు బస్సు ఎక్కడుందో? ఒకదాంట్లో ఎక్కబోయి, ఇంకోదాంట్లో ఎక్కితే అదొక ఏడుప్పు మళ్ళీ క్రొత్తకథ మొదలవుతుంది నాకు కంగారు పుట్టింది కాలు ఆడటంలేదు దిక్కు తోచటంలేదు

సరిగ్గా ఆ సమయంలో అక్కా, ఆళ్ళ తమ్ముడు నన్ను వెతుక్కుంటూ వచ్చారు

శ్రీ బాలాజీ వైద్యశాల



సెక్సుస్పెషలిస్టు డా॥ పి కుమారస్వామి దేవర
మార్వాడి గుడివద్ద, ఫోన్ 551, తెనాలి (ఎ. పి.)
బ్రాంచి 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు ఆకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నములు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, హెర్నియా (గిలక), పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. ఉబ్బసం, క్షయ, ఆయాసం దగ్గులకు ఉచిత వైద్యం-రండి.

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా బాగుచేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను

బ్రాంచీలు -తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరవబడును

"బలే పన్జేశావే!" అని అక్క నన్ను చివాట్లు పెట్టింది

"నీకంతగా పోవాలనుకుంటే అలాగే పోదువుగాన్లే! మా తమ్ముడు ఆ బస్సుల సమాచారం ఏదో కనుక్కుంటానన్నాడులే! ఇక గూటికి పద-రేపు రాత్రికే మీ వూరు పోదువుగాన్లె! ఈలోపల వాడు అన్నీ విచారిస్తాడు—" అని నన్ను గూటికి తీసుకుపోయింది

పాపం, అతడు నిజంగానే నన్ను మా వూరికి పంపించాలని అనేక ప్రయత్నాలు చేశాడు ఎక్కడెక్కడో తిరిగాడు ఎవరెవర్నో వాకూబు చేశాడు

మూడోనాటి రాత్రికిగానీ నాప్రయాణం ముడిపడలేదు

అక్కా, ఆళ్ళ తమ్ముడూ నన్ను గుంటూరు బస్సు ఎక్కించారు

అక్క కన్నీళ్ళు పెట్టుకుంది "వుండమంటే వుండకుండా పోతున్నావు కదా పిచ్చిముండా!" అంది "మొగుడ్ని ఇంతగా ప్రేమించేదాన్ని నిన్నొక్కదాన్నే చూశా!"

వాళ్ళిద్దరూ నా పాలిటి దేవదూతలులాగా కనిపించారు రెండు చేతులెత్తి దణ్ణం పెట్టి నా కృతజ్ఞత చూపించుకోవటానికి దేముడు మాకు మనుషుల్లాగా చేతులివ్వలేదు వాళ్ళ కాళ్ళమీద నా తలపెట్టాను వాళ్ళు కరిగిపోయారు

"క్షేమంగా చేరినట్లు తెలపటానికి, ఈ మనుషులకులాగా మనకు వుత్తరాలూ పత్తరాలూ లేవు గందా! ఏంటో మన బతుకులు!" అక్క కన్నీళ్ళు తుడుచుకుంది

బస్సు కదిలింది

నన్ను వదల్లేక వదిలి బస్సులోంచి బయటికి తుర్రుమన్నారు. నేను చివరి సీటు క్రింద మునగదీసుకుని కూర్చున్నాను

బస్సులో లైట్లు ఆరిపేశారు నా కంటికి కునుకన్న మాట రాలేదు నా మనస్సూ, నా ఆలోచనలన్నీ నా మావః మీదే! మావఃకు ఆ ఒక్క 'అనుమానం రోగం' తప్ప, నన్నెంత ప్రేమగా చూచుకునేవాడు! నన్నొదిలి ఒక్కక్షణం కూడ వుండేవాడు కాడు నేను కాసేపు కనిపించకపోతే గిలగిల్లాడిపోయేవాడు

అలాటిది ఈ పదిహేనురోజుల్నుంచీ నేను కనిపించకపోయేసరికి, నా జాడ తెలి

WHEN NATURE FAILS

H New Super eight మరింత ఎత్తు, పొడుగు కాగలరు 2 నుండి 8 అం. వరకు పూచీ మీరు పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి వయో పరిమితిలేదు స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు.

HYTEX is a great name and meant for popular people [Phail] (20 T A B S) Rs 7-50 advance By M O 3 Phails (60 Tabs) Rs 15/- money order by advance

M/s VICTORIA COMMERCIAL COY,
Beat No 1,
Ambala Cantt - 133001 (N I)
Correspond in English (JMM 3/78)

యక యెంత ఇదయి వుంటాడో? ఏద్దైనా నాకు తీసుకొచ్చి పెట్టనిదే తను తినేవాడు కాదు, మరి ఇప్పుడు సరిగ్గా తింటున్నాడో లేదో!

—ఇలా, ఎన్నో ఆలోచనలు! ఆ ఆలోచనల్లోనే ఎప్పుడు పట్టిందో కలత నిదుర పట్టింది ఆ కలత నిదరలో కూడ మామవమీద ఎన్నో కలలు!

* * *

బస్సు గుంటూరు డిపోలో ఆగి ఆగ గానే మా గూడువున్న ఆఫీసురూంలోకి ఎగిరెళ్ళాను

మా గూట్లో నే నుండవల్సిన స్థానంలో మరో ఆడపిచుక వుంది నా గుండెల్లో ముల్లు దిగబడినట్లయింది

నన్ను చూచి మామవ నానా మాటలు అన్నాడు

"ఎవరితోనో లేచిపోయి, ఇన్నాళ్ళూ ఎక్కడెక్కడో తిరిగి మళ్ళీ ఏం మొగం పెట్టుకుని వచ్చావే తప్పుడు ముండా!" అన్నాడు ఆ నా సవతికూడ అనేక మాటలు అంది ఇద్దరూ నన్ను తరిమి కొట్టేశారు

ఆ మధ్యాహ్నాం మామవ వంటరిగా వున్నప్పుడెళ్ళి ఏడ్చి జరిగినదంతా చెప్పాను "నీ కట్టు కధలు నమ్మేటంత శుద్ధ వెధవను కాను" అన్నాడు

మళ్ళీ తనే అన్నాడు "చిక్కి సగ మైన నిన్ను చూస్తోంటేనే తెలుస్తోంది—నీవు ఎక్కడెక్కడ ఎన్ని చెడు తిరుగుళ్లు తిరిగేవో?"

నేను విరక్తిగా నవ్వుకున్నాను

ఇంకేదో చెప్పబోతుంటే, "నీకూ నాకూ పొసగదే! నీదారి నీవు చూచుకో!" అని అన్నాడు పెడరసంగా

"అంతేనా?" అని అడిగేను

"అంతే!" అని రివ్వున ఎగిరి పోయాడు మామవ మనస్సు విరిగి పోయింది, నా మనస్సు చచ్చిపోయింది విరక్తి నన్నావరించింది


అవును, నా దారి నేను చూచు కోవాలి! నా దారి ఏంటో నాకు తెలుసు

మా గూడువున్న డి యస్ గారి ఆఫీసు గదిలోకి మెల్లగా వెళ్ళాను.

వెంటిలేటర్ తలుపుమీద కూర్చు న్నాను ఎదురుగా వున్న వెంటిలేటర్‌లో మా గూడు! నేనూ, నా మామవా కలసి కట్టుకున్న గూడు—ఇవ్వాళ, ఆ గూట్లో నాకు స్థానం లేదు యీ గూట్లో మామవ గుండెలమీద తల పెట్టుకుని, మామవ బలమైన రెక్కలక్రింద వొరిగి పోయి ఎన్నో చలిరాత్రుళ్ళు, ఎన్నో వర్షపు రాత్రుళ్ళు, మరెన్నో చీకటిరాత్రుళ్ళు వెచ్చవెచ్చగా—పచ్చపచ్చగా గడిపేనో ఎన్ని సరసాలు ఎన్ని సరాగాలు, కిత కితలు—కిచకిచలు ఈ గూట్లో ఇవ్వాళ నాకు స్థానంలేదు ఈ గూటికోసం, మామవ కోసం ఎన్ని పాట్లుపడి హైదరాబాదునుండి తిర్గి వచ్చాను మామవ, 'నీదారి నీవు చూచుకో!' అన్నాడు గూడునేదు, మామవా లేదూ!

ఆఫీసరుగారు తల వంచుకుని తదేకంగా పైళ్ళు చూచుకుంటున్నారు గోడ గడి యారం టిక్ టిక్ మంటూంది పైన

జ్యోతి కథకార్టూన్ — మాకూ ప్రేమలున్నాయి



పంకా గిరగిరా తిరుగుతూంది—మృత్యు దేవత బొంగరాలు త్రిప్పుకుంటున్నట్లు. సృష్టి స్థితిలయాలు ఒక వెలుగై ,ఆ వెలుగు నిరంతరం పరిభ్రమిస్తోన్నట్లు

నా దారి నేను చూచుకోవాలి!!

ఈ పంకారెక్కల సుడిగుండంలోకే నాదారి నా రెక్క లూపుకుంటూ దాని వయిపుకు పరుగెత్తాను

రప్పున క్రింద ఏదో పడ్డ శబ్దమయ్యే సరికి డియమ్ గారు ఉలిక్కిపడి తల ఎత్తి చూశారు లుంగచుట్టుకుని క్రింద పడ్డ పిచుక! బెల్ మ్రోగించారు

ప్యూను లోపలికి వచ్చాడు "దాన్ని తీసి అవతల పారేయ్!" అని మళ్ళీ పైళ్ళు చూచుకోసాగాడు □

[మనవి -

నేనొకసారి గుంటూరు నుండి హైదరాబాదుకు నైట్ డీలక్స్ బస్సులో ప్రయాణం చేస్తోంటే ఒక పిచుక ఆ బస్సులో ఇలా చాలా దూరం, బహుశా జగ్గయ్య పేటవరకు వచ్చింది ఇది అరుదుగా జరిగే సంఘటన, విచిత్రంగా కనిపించింది ఆ రోజే ఈ కధకు నా మనస్సులో మొలక పడింది. కాని, ఇది కధ ఎలా అవుతుంది అనుకొని వూరుకున్నాను కాని, ఈమధ్య నా ఆఫీసురూంలో తిరుగుతున్న ఫ్యాన్ రెక్కలకు తగిలి ఒక పిచుక క్రిందపడి చనిపోయింది మొదలు మాత్రమే తెలిపిన ఆనాటి కధకు తుది కూడా తెలిపింది


—అరిగే రామారావు.]



వంటింట్లో పని ముగించుకొని, చేతులు తుడుచుకుంటూ, రేడియో స్విచ్ ఆన్ చేసింది.

"....." గారిగానం. ప్రక్క వాద్యాలు. ఫలానా....ఫలానా.

ఆమె ముఖం ఒక్కసారి సంతోషంతో వెలిగింది. గబగబా లైటు ఆఫ్‌చేసి రేడియో దగ్గరగా కుర్చీలాక్కుని కూర్చుంది. 'విరిబోణి' వర్ణంతో మొదలయింది కచ్చేరి. కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుని కూర్చుంది. గాయకుడు పాడుతున్నాడు. అత్యంత మనోహరంగా, హృద్యంగా, తీయగా, మత్తుగా. 'కళ్యాణి' అందుకున్నాడు. ఏం మాధుర్యం ఆ కంఠంలో. మంద్రస్థాయికొచ్చినప్పుడు ఆమె మనసు ఎందుకో ఝల్లుమంది. హృదయం లోపల ఏదో సుతిమెత్తని కదలిక. తనలోపలే పాడుతున్నాడు. ఎందుకిలా కదలిస్తాడు? మధ్యమస్థాయిలో రాగాలాపన. ఆమె మనసాతని గానంలో లీనమయిపోతోంది. ఏవో అందాల లోకాలలో విహరిస్తోంది. చెప్పరాని హోరు. చిత్ర విచిత్ర వర్ణాల కలయిక. రంగురంగుల పూలతో సందడి గొలుపుతున్న నందనవనంలో పువ్వు పువ్వుని పలుకరిస్తున్న అనుభూతి. అదిగో .... అంతలో ఎక్కడికలా తీసికెళ్తాడు తనతోపాటు! ఓహ్! ఎక్కడికి లాక్కుపోతున్నావు నా హృదయాన్ని? ఏ



లోకాలకి? ఏం చూపించదలచుకున్నావు నాకు? ప్రళయ ఝంఝామారుతంలా నీ గానం నన్ను నిలవనీయటంలేదు ఎందుకా విషాదం నీ గళంలో? అది మరీ నన్ను నిలువనీయదు తారస్థాయిని చేరుకున్న నాలోని ఆరాటం, ఆవేదన మెల్లమెల్లగా సేద దీరుతుంది. కాని దాన్నుంచి నాకేం విశ్రాంతి కావాలనిపించటం లేదే? నీ గానం కురిపించే మధురధారలతో తడిపి, మత్తెక్కి, మైమరచి, తూలిపోవాలి సొమ్మసిలిపోయే దాకా నీవు పలికించే విషాదంలో కరిగి నీరై ప్రవహించిపోవాలి ఇది కొన్ని గంటల, కొన్ని రోజుల అనుభూతి కాకూడదు. సదా నాలో నీ గానం మారుమ్రోగుతూ వుండాలి నా మనసు, హృదయం, నాలోని అణువణువూ నీ గంధర్వ గానాన్ని నాలోనే లయింప చేసుకోవాలి ఎలా ఎలా అది సాధ్యం?

ఆమె మూసుకున్న కళ్ళనుంచి బాష్ప ధారలు చప్పుడుకాకుండా ఆ గదిలో ప్రవేశించి, ఆ మసక వెలుతురులోనే ఆమె ముఖాన్ని పరిశీలనగా చూశాడు రేడియో వైపు ఓసారిచూశాడు. నవ్వుకున్నాడతను. కచేరీ అయిపోయింది. రేడియోలో ఏదో అనౌన్స్‌మెంట్ ఇప్పుడు. "కాన్సర్ వ్యాధీ దాని లక్షణాలూ శ్రీ .గారి ప్రసంగం" "ఛ" అంటూ రేడియో కట్టేశాడతను. నెమ్మదిగా ఆమె కళ్ళు తెరిచింది. చిరునవ్వు

నవ్వుతూ అతను వెళ్ళి లైటు వేశాడు.

ఆమె ముఖం మంచులో తడిసిన ముద్ద నందివర్ధనం పువ్వులా కళ్ళకి చల్లగా, మనస్సుకి ఆహ్లాదం కొలుపుతోంది. ఏ లోకంలోనుంచో దిగివచ్చినట్లుగా వుంది. ఆ లోకపు అద్భుత స్మృతులు ఆమెనింకా వదలనట్లుగా ముఖంలో వింత ఆనందపు ఛాయలు. అమూల్యమయిన ధనాన్ని గుప్తంగా యినప్పెట్టెలో పెట్టి తాళాలు బిగించి తృప్తిగా వెనక్కి వచ్చి మామూలు లోక వ్యవహారాలు చూసుకునే ఐశ్వర్య వంతురాలిలా, ఒక్కసారి తల విదిలించి, కుర్చీలోంచి లేస్తూ అడిగిందతన్ని "ఎప్పు డొచ్చారు "

"గంధర్వుడు పూర్తిగా నిన్నాక్రమించు కున్నప్పుడు" చిలిపిగా అన్నాడు.

"పదండి భోంచేద్దాం "

* * *

మృణాళిని తీరిగ్గా కూర్చుని తమల పాకుల యీనెలు తీస్తోంది ఆశ్చర్యంగా అడిగాడు ప్రభాకర్

"అదేమిటీ? ఇవాళ వీణ తీయలేదేం?"

కదలకుండానే "ఎందుకూ?" అంది

"బాగుంది మీ గంధర్వుడి గానం తిరిగి తిరిగి పలికిస్తూ ఆనందిస్తావుగా! విషాదం పలికించడంలో అతని గళం కురి పించే విషాదం గాంధారంలో అతని గమకంలోని సొగసు "

"వూరుకోండి.ఆ గానాన్ని అనుసరించి తిరిగి పలికించే శక్తి ఎవరికీ లేదు. శాస్త్రంలో పండితులు కావచ్చు. అతని కంఠంలో మాధుర్యం, మార్దవం ఎన్ని జన్మలెత్తినా, ఎవరికైనా వస్తుందా!"

"మిగిలిన సంగీత విద్వాంసులందరూ బలాదూరే అంటావు నీగాయకునిముందు." నవ్వుతూ కొంటెతనం వదలకుండా అన్నాడు.

అతని కొంటెతనం గమనించనట్టే ఉత్తేజంగా అంది "ఔను! అంటాను" అతనిలా హృదయపు లోతుల్ని స్పృశించి తట్టి లేపి తనతోపాటు లాక్కుపోయేశక్తి ఎవరికుంది? ఏ క్షణంలోనైనా, ఏ దిక్కు నుంచో అతని గానం విన్నవెంటనే హృదయం పురివిప్పిన నెమలిలా నాట్య మాడుతుందే! కొద్దిసేపు కనిపించకుండా పోయిన తల్లి మాట ఎక్కడో వినపడితే అవైపు పసిబిడ్డ ఎలా చూస్తుంది? గమనిం చారా ఎప్పుడైనా! అదిగో అలా అవు తుంది నా మనసు అతని గానం విన్నప్పుడు "

ఆ గాయకునిపట్ల ఆమెకుగల ఆరాధన ఆమె కన్నుల్లో ప్రకాశవంతంగా వెలుగు తోంది అతని పట్ల గొప్ప మెప్పుదల ఆమె ముఖంలో.

"ఏది ఏమైనా కాని అతను గొప్ప అదృష్టవంతుడు. నీలాంటి అందగత్తెల హృదయంలో "

"మీ వేళాకోళం చాలు జరగండి "


* * *

"మృణా మృణా" ఆఫీసు నుంచి వస్తూనే హడావుడిగా కేకేశాడు అతను.

చిరునవ్వుతో ఎదురు వచ్చిందామె "ఏమిటీ విశేషం? వస్తూనే నా నామస్మరణ ప్రారంభించేరు?"

"మంచి విశేషమే మృణాళినీ! నీ ప్రియాతిప్రియమైనగాయకుడికి మా క్లబ్బు వాళ్ళు, ఇంకా కొన్ని సంఘాలు కలిసి సన్మానం చేస్తున్నారు యీ వూళ్ళో "

జ్యోతి కథకార్టూన్ భ్రమ



"ఈ వూళ్ళోనే?" ఆమె అరచినంత పని చేసింది ఆనందంతో సంతోష తరంగాలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేశాయి ఆనందంతో కళ్ళు మిలమిలా మెరిశాయి.

ఉల్లాసంగా అతని చేతులు పట్టుకు ఊపేస్తూ అంది "ఎంత తియ్యటి కబురు చెప్పేరండీ! ఎప్పుడండీ సన్మానం?"

"రేపే"

"ఏమండీ! స్టేషనుకి మీ క్లబ్బువాళ్ళే వెళ్ళి రిసీవ్ చేసుకుంటారనుకుంటాను"

"ఔను నేనూ వెళ్ళాలి ఏం? నాతో పాటు నువ్వూ వస్తావా?"

"వద్దులెండి. అలా ఆ స్టేషన్‌లో మీ వాళ్ళ మామూలు మర్యాదల, పలకరింపుల మధ్య ఆయన్ని చూడాలనిలేదు మనింటికి విడిగా ఆయన్ని ఆహ్వానించాలి. మంచి విందు ఏర్పాటు చేయాలని."

"తప్పకుండా! ఆయన ఒప్పుకుంటే."

తల వంచుకుని సాలోచనగా తన గోళ్ళ కాంతి చూసుకుంటోంది. ఆమె ఆలోచనా ధోరణి గమనించాడు ప్రభాకరం

"ఏమిటాలోచిస్తున్నావ్?"

"ఏం లేదూ " దీర్ఘంతీసి ఏదో ఉందన్నట్లు ఆగింది.

"ఊ చెప్పు "

"ఏమండీ ఒక్కటడుగుతాను. నిజం చెప్తారా?"

"అలాగే!"

"నేనింతగా అతని గానాన్ని మెచ్చుకుంటూ, అభిమానిస్తూ అతన్ని చూడ్డానికి తహతహలాడుతుంటే మీకు అసూయ కాని కలగటం లేదుకదా!" సూటిగా చూస్తూ అంది

"లేదు మృణా! నీకు సంగీతమంటే

ఉండే అభిరుచికి నాకెంతో సంతోషం. ఏదైనా కళని హృదయ పూర్వకంగా ఆస్వాదించగలగడం, గొప్ప అదృష్టం. అందులో తన్మయులై, యీ నిత్యజీవిత వ్యవహారాలని కొంతసేపైనా మర్చిపోగలుగుతారు నీలాంటివాళ్ళు. ఆ రసాస్వాదనవల్ల కలిగిన ఆనందం, పారవశ్యం మనిషిని మళ్ళీ క్రొత్త ఉత్సాహంతో, చైతన్యంతో నింపుతాయి ఈ తియ్యని అనుభూతులే లేకపోతే జీవితం మహా చప్పగా వుంటుంది"

తేలిగ్గా నిట్టూర్చి "అందరు మగవాళ్ళూ మీలా ఉండరు భార్య కాస్త పరాయి మగవాణ్ణి ఏ కాస్తయినా మెచ్చుకుంటే కళ్ళెర్రజేసి, పళ్ళు కొరికే అర్భకులే కాని ఆమెలోని కళాతృష్ణని అర్థం చేసుకోగలిగే మగవాళ్ళెంతమంది?" అంది భర్తవైపు ప్రేమగా చూస్తూ.

"కాని మృణా! ఒకటి. కళమీద గల ఆరాధనతో ఆ కళాకారునిమీద ఒక విధమయిన ఆకర్షణ పెంచుకుంటారు కొంతమంది"

లోలోన ఉలికిపడిందామె. బెదిరిన పిట్టలా, రెపరెప లాడించింది కనురెప్పలు. నిజమా? తా నా స్థితిలో ఉందా? సందేహం ఊపిందామె హృదయాన్ని. ఎందుకో మరి అతన్ని సమక్షంలో ఊహించుకుంటే పులకరించి పోతోంది మనసు ఎల్లప్పుడూ వెన్నెల్లో, చల్లని రాత్రి, పువ్వుల తోటలో అతని అద్భుత గానానికి తను ఏకైక శ్రోతగా నిలవాలని హృదయం ఉవ్విళ్ళూరుతుంది నిర్జనమయిన, ఆహ్లాదకరమయిన సాయంత్రాలన్నీ, ఏ సముద్ర తీరాన్నో అతని గాన మాధుర్యాన్ని తల్చుకుంటూ గడిపేయాలనిపిస్తుంది ఇదేమిటి? ఇది వ్యక్తిమీద ఆకర్షణా? కాదు కాదు తనకే అర్థం కావటంలేదు.

* * *

వేకువఝామునే కళ్లు తెరుస్తూనే తోటలోకి చూపింది కిటికీలోంచి ఉదయం విచ్చుకున్న తెల్లని పూలమీద పడి మెరు

మినీ కథ

పరిష్కారం

"ఏమిటమ్మా యిది? శుభలేఖా? వెరీ గుడ్ కంగ్రాట్యులేషన్స్" మందపాటి కళ్ళద్దాల్లో నుండీ చూస్తూ అన్నాడు ప్రిన్సిపాల్.

కల్పన మొహం మరింత ఎర్రబడింది.

"సార్! అది రామకృష్ణ నన్నల్లరి పెట్టటానికి వేయించాడు మీరు తగిన చర్య తీసుకోవాలి అతనిమీద"

షాక్ తిన్నట్లుగా ఆయన చేతిలోంచి 'వెడ్డింగ్ కార్డు' జారి క్రింద పడింది

"ఈజిట్? అతను బ్రిలియెంట్ స్టూడెంటనుకున్నా నింతకాలమూ ఐ విల్ సీ హిమ్ నౌ" డిసిప్లిన్‌లో చండప్రచండుడని పేరు పొందిన ప్రిన్సిపాల్‌గారిలో దుర్వాసుడు కన్పించాడా క్షణంలో.

స్తోంది. చల్లని పిల్లగాలులు చెవిదగ్గరగా 'అద్భుతమయిన గానంతో నిన్ను మురిపించే గంధర్వుడు ఈ రోజే నీకు దర్శనమిస్తాడు' అని గుసగుస లాడినట్లనిపించి పులకించింది

సాయంత్రమయింది. ప్రభాకర్ గాయకుని సన్మానపు ఏర్పాట్లలో మునిగిపోయాడు వేదిక నలంకరించారు ప్రేక్షకులలో మొదటి వరుసలో కూర్చున్న మృణాళిని కళ్లు ఎవరో దివ్యపురుషుణ్ణి చూడబోతున్నాననే మహదానందంతో వెలిగిపోతున్నాయి. వేదికకటువైపునుంచి ఎవరో వేదికమీదికి అడుగుపెట్టారు. తెలియని ఉద్వేగంతో గభాలున ముందుకు వంగి కూర్చుంది గాయకుడు నడచి వచ్చి తన కేర్పాటు చేసిన ఆసనంలో కూర్చున్నాడు మృణాళిని దృష్టి గాయకునివేపు కేంద్రీకరించబడింది సభ ముగిసే పర్యంతమూ ఆమె తన్మయ స్థితిలోనే ఉంది. గాయకుని ప్రతి పలుకూ ఆమె మనసులో గంధర్వ గానంలా వినిపించింది అతని ప్రతి కదలికా ప్రత్యేకతని సంతరించుకుందామె దృష్టిలో.

"ఎంత గొప్పగా పాడతాడు."

"దైవ కృప "

"పూర్వజన్మ సుకృతం."

"అందరికీ రమ్మంటే వస్తుందా?"

"కన్న తల్లిదండ్రులదృష్టవంతులు."

"కట్టుకున్న భార్య మరీను "

ప్రశంసా వాక్యాలు గుసగుసల్లా వినిపిస్తున్నాయి.

'సన్మానం ముగిపించి. ఆ గానమూర్తికీ సన్మానమేపాటిది?' అనుకుంటూ పెదవి విరిచింది మృణాళిని భర్తతో కలిపి ఇంటికి వెళ్తూ

'కళాకారుడికి తన కళా మాధుర్యాన్ని అనుభవించగలిగే రసిక హృదయాలే నిజమైన సన్మానం! కళకు ఏమిచ్చి విలువ కట్టగలం?'

"ఇంతకీ రేపు " కుతూహలంగా, ఆశగా చూపింది భర్తవైపు

"ఆ! అన్నట్టు చెప్పలేదు కదూ! రేపురాత్రి భోజనాని కాహ్వానించేను

కల్పన లేచి వినయంగా "థాంక్యూ సర్ " అని వెళ్ళిపోయింది

ఈ సంఘటన జరిగిన కొన్నాళ్ళకి—

రామకృష్ణ కల్పనతోపాటు ప్రిన్సిపాల్ రూమ్‌లో కొచ్చాడు

ఆయన చేతికి 'వెడ్డింగ్ కార్డు' ఇచ్చాడు.

"యస్—వాటీజ్ దిస్?" అన్నాడు కోపంగా చూస్తూ ఆయన.

మళ్ళీ ఆయనే "అయ్ మళ్ళీ ఇంకోటి వేయించావా? యూ " అని ఏదో అనబోతుంటే—

"క్షమించండి సార్, నేను వేయించింది యిదొక్కటే! మేమిద్దరం నిజంగానే పెళ్ళి చేసుకుంటున్నాం " అన్నాడు రామకృష్ణ.

"అయితే మొన్నటి శుభలేఖ వేయించిం దెవ్వరు?" అయోమయంగా అడిగేడు.

"కల్పనే!"

—కాటూరి రవీంద్ర త్రివిక్రమ్

మనింటి కాయన్ని. వస్తానన్నారు "

"అబ్బ కృతజ్ఞురాలిని మీకు."

"ఎందుకూ!"

"ఎందుకేమిటి? ఆయనకు మన ఇంట ఆతిధ్య మివ్వగలగటం ఎంత అదృష్టం! భోజనాలయ్యాక మన తోటలో ప్రశాంతంగా కూర్చోవాలి ఆయనచేత 'మా జానకి ' పాడించుకోవాలి."

"అన్నట్లు మా క్లబ్ ప్రెసిడెంట్ రాఘవరావుని కూడా పిలిచేను భోజనానికి."

అయిష్టంగా చూసింది

"పర్వాలేదులే మృణా! అతను వెంటనే వెళ్ళిపోతాడు మన ముఖ్య అతిధితో మనం కావలసినంతసేపు కాలక్షేపం చెయ్యవచ్చు!"

"తలుచుకుంటేనే నాకేదో తెలియని ఉద్వేగం కలుగుతోంది సుమండీ! ఏమిటో మనం అంత గొప్పగా గౌరవించి ఆరాధించే వ్యక్తులముందు కనీసం నిలబడాలన్నా అపురూపంగా, పెద్ద గౌరవంగా భావిస్తాం. అలాంటిది అంతటి వ్యక్తి మనింటికి రావటం, ఆయనదగ్గర కూర్చుని చూస్తూ, ఆయనతో మాట్లాడడం, నిజంగా జీవితంలో, అతి గుప్తంగా భద్రంగా దాచుకునే చక్కని స్మృతి "

"ముందే అన్నీ వూహించుకుని మురిసిపోతున్నావే! అది అంత ఆరోగ్యకరమయిన అలవాటు కాదు సుమా!" మందలించినట్టుగా అన్నాడు.

* * *

"రండి! రండి!" గేటు తీసుకుని లోపలికి అడుగుపెడుతున్న రాఘవరావునీ గాయకుడ్నీ అత్యంత ఆదరంగా ఆహ్వానించారు దంపతులిద్దరూ. సంతోషంతో పువ్వులా విప్పారిన ఆమె ముఖంలో గాయకునిపట్ల భక్తి గౌరవాలు స్పష్టంగా కనపడుతున్నాయి. డ్రాయింగురూములో కూర్చున్నారు నల్గురూ.

పట్టరాని కుతూహలంతో గాయకునివైపు చూస్తున్నది మృణాళిని అతని నోటివెంట ఏం పలుకు వెలువడుతుందోనని

చిరునవ్వుతో అన్నాడు "మీ రిద్దరూ మంచి సంగీతాభిమానుల్లా కనపడుతున్నారు."

"మా మృణా వీణ కూడా వాయించ "

"ఏదో కొద్దిగా నేర్చుకున్నాను" సంకోచంగా, సిగ్గుపడుతూ అంది మళ్ళీ నెమ్మదిగా అన్నది "ఐనా మీ వంటివారి ముందు మాలాంటివాళ్ళు."


"ఆ! అలా అనకండి ఎవరి విద్య వారిది "

ఇంతలో రాఘవరావు కల్పించుకుని అన్నాడు

"విద్య అందరికీ రమ్మంటే వచ్చేదా? పూర్వజన్మ సుకృతం అన్నట్టు మీరీమధ్య యిల్లు కట్టించినట్టున్నారు. పిమ్మెంతెలా సంపాదించారూ?"

"ఏముంది రాఘవరావుగారూ! లంచం అనేది లక్ష పన్లు చేయిస్తుంది కదా! కంట్రాక్టరుగాడు కొంచెం పేచీ రకంలెండి. ఏదో యిల్లు కట్టాం పెళ్ళిచేసేం అనీ మా అమ్మాయి పెళ్ళి కూడా చేసేను అబ్బ యేం ధరలు పెరిగిపోయాయండి. మా అమ్మాయి పెళ్ళికి అను

జ్యోతి కథ కార్టూన్ భ్రమ



కున్న దానికన్న 8 వేలపైన అయింది ఖర్చు" ప్రభాకర్ వేపు తిరిగి అన్నాడు "ఇది మీ స్వంత యిల్లే నేమిటండీ!"

చిరునవ్వుతో "అవునండీ! యీ మధ్యనే కట్టుకున్నాం" అన్నాడు

గాయకుడు మళ్ళీ కుతూహలంగా, కాస్త ముందుకు వంగి రహస్యంగా అడిగాడు "అన్నట్టు యీమధ్య మీ ఆఫీసులో రంగనాధాన్ని ఉద్యోగంలోంచి ఊడబీకేశేట్టగా"

"మీకెలా తెలుసు?" రాఘవరావూ, ప్రభాకర్ ఒక్కసారే అడిగేరు ఆశ్చర్యంగా


"వాడు మాకు బంధువే లెండి! దూరపు చుట్టరికం మా అమ్మాయిని వాడి తమ్ముడికి చేసుకోమంటే తెగ నీలిగేడు"

చటుక్కున లేచింది మృణాళిని. "లోపల ఏర్పాట్లు చూపి" మాట సగం చెప్తూనే వెళ్ళిపోయింది

లోకాభిరామాయణంలో పడ్డారు మగాళ్లు ముగ్గురూ పెరిగే ధరలూ, లంచాలూ, ఆఫీసులూ, పెళ్ళిళ్ళ మోసాలు ఎన్నో దొర్లుతున్నాయి వారి సంభాషణలో

గంటపోయాక మృణాళిని మెల్లగా ఆ గదిలోకి వచ్చి అంది "భోజనాలకి లేవండి"

ఆ కంఠపు తీరు క్రొత్తగా తోచి ఆమె ముఖంలోకి చూసేడు ప్రభాకర్ పాలిపోయి ఉన్న ముఖం బాధ ఏదో రెపరెప లాడుతోంది కన్నుల్లో. క్షణం చూసి అర్థమయినట్లుగా తలపంకించి, లోలోన నవ్వుకున్నాడు



పిచ్చాపాటి మాట్లాడుతూనే భోజనం చేస్తున్నారు ముగ్గురూ. మధ్యలో ఓసారి మాత్రం మృణాళిని నుద్దేశించి అన్నాడు గాయకుడు "అద్భుతంగా ఉన్నాయండీ వంటకాలు చాలా హడావుడి చేసారే!" అవి. చిన్నగా నవ్వి వూరుకుంది వెంటనే రాఘువరావువైపు తిరిగి తను యిందాకా ఆపేసిన విషయం గురించి అందుకున్నాడు " అదే మా అన్నయ్యగారబ్బాయికి పోలియో వ్యాధి వచ్చినప్పుడు " అంటూ.

మోహనరాగాన్ని జగన్మోహనంగా ఆలాపించగల నోరు అనుకుంటూ అతని పెదవులవైపు చూసింది మృణాళిని. భోజనాలు ముగిశాయి.

మౌనంగా తాంబూలం పళ్ళెం డ్రాయింగ్ రూంలో పెట్టి వేరే గదిలోకి వెళ్ళిపోయింది మృణాళిని మరో గంట అవీ, యివీ మాట్లాడుకున్నారు మగాళ్లు.

"శలవుతీసుకుంటానింక మీ ఆతిధ్యానికి కృతజ్ఞుడ్ని" అన్నాడు గాయకుడు లేవడానికి సిద్ధపడుతూ

"అప్పుడే వెళ్తారా? ఉండండి మా మృణాళిన్ని పిలుస్తా "

కిటికీలోంచి వెన్నెల్లోకి చూస్తూ నిల్చున్న మృణాళిని వెనుకగా వెళ్ళి భుజంమీద చెయ్యివేశాడు

"ఆయన వెళ్తానంటున్నారు."

"ఊఁ!!"

"నువ్వు సంగీత చర్చ ఏదో చేస్తావనుకున్నాను."

గబుక్కున తల వూపుతూ అంది. "వద్దు వద్దు వెళ్ళనివ్వండాయన్ని "

"ఎందుకలా నిరుత్సాహంగా "

ఉద్వేగంగా, మాటి మాటికీ తల తిప్పుతూ అంది. "వద్దు. నే భరించలేను "

"ఏమిటి?"

"ఏమిటా? అవేం మాటలు అతనలా మాట్లాడ్డం లంచాలు, కంట్రాక్టర్లు, జబ్బులు, ఆఫీసులూ అయ్యో! కలుసుకోకపోయినా బాగుండేది. నా చక్కటి కల కలగానే వుంటే "

వెనక్కి తిరిగేడు ప్రభాకర్ గాయకుణ్ణి రాఘవరావునీ సాగనంపడానికి. □

పిస్తోలు

జగన్నాధం నా బెస్ట్‌ఫ్రెండ్ ఆఫీసుపని మీద హైద్రాబాద్ వచ్చినపుడల్లా నా బస వాడి ఇంట్లోనే సీత నాకు వరుసకు చెల్లె లవుతుంది సీతే జగన్నాధం శ్రీమతి అవ్వటంవల్ల నాకు వాడింట్లో మొహ మాటంకూడా ఏమీ లేదు

జగన్నాధానికి ముగ్గురు పిల్లలు నా దగ్గర పిల్లుల్లా వున్నా, పేరెంట్స్ దగ్గర పులుల్లా వుంటారని విని నమ్మేవాడ్ని కాదు నేనిచ్చే బొమ్మల్ని చూసి నామీద ఇష్టపడుతున్నారని అనుమానం వచ్చి క్రిందటిసారి ఏమీ ఇవ్వలేదు అయినా నా చుట్టూ తిరిగి గంటల్ని నిముషాల్లా మార్చారు

ఈసారి మళ్ళీ ఓ వారంపాటు హైద్రా బాద్ ప్రయాణం పడింది రైలు దిగి, ఆటోను అబిడ్స్‌లో ఆపి బొమ్మలు కొన టానికి టాయ్ ఎంపోరియమ్‌లో దూరేను నల్లగా తళతళలాడుతూ బొమ్మపిస్తోలు నా కంట పడింది దొంగలు దడుచుకునేలా నిజం పిస్తోలులా వుంది కొన్నాను దీని ముందు మిగతావన్నీ దిగదిడుపులావున్నా, ఒకటే ముగ్గురకు ఇవ్వటం సాధ్యంకాదు కాబట్టి ఇంకో రెండు బొమ్మల్నికూడా కొన్నాను

జగన్నాధం ఇంట్లో కుశలప్రశ్నల తరు వాత సూట్‌కేస్‌నుండి పిస్తోలునూ, రెండు బొమ్మల్నీ బైటకు తీసి టేబుల్‌మీద పెట్టాను ముగ్గురి కళ్ళు పిస్తోలుమీదే వున్నాయి డైలమాలో పడ్డాను

—నిజంగా పిస్తోలుముందు బొమ్మలు వెలవెల బోతున్నాయి

పిస్తోలు ఎవ్వరికివ్వాలో చెప్పమన్న ట్లుగా సీత వంక చూసేను సీత జగన్నాధాన్ని చూసింది జగన్నాధం నన్ను చూశాడు

మళ్ళీ డైలమాలో పడ్డాను

—వంకీ కత్తి అంచు పదునులా చక్కటి ఆలోచన మెరుపులా నా మెదడులో తళుక్కుమంది

సిగరెట్ వెలిగించి, రెండు సార్లు గట్టిగా పొగపీల్చి మాట్లాడేను—

"మీ ముగ్గురిలో ఎవరు ఎక్కువ బుద్ధి మంతులో నాకు తెల్సు క్రిందటిసారి వచ్చి నపుడు కనిపెట్టేశాను నేను ఒకళ్ళకు ఇచ్చిన తర్వాత, మిగతా ఇద్దరికీ నామీద కోపం రాకూడదు"

గది నిశ్శబ్దంగా వుంది మనుషులు వున్న ఇంట్లో—రాత్రుళ్ళు నిద్ర వేళతప్ప, అంత నిశ్శబ్దాన్ని నా జీవితంలో ఎరుగను మళ్ళీ మాట్లాడాను

"మీ అమ్మ మాట ఎవరు ఎక్కువగా వింటారో మీ అమ్మ చెప్పినట్లుగానే ఎవరు ఎక్కువగా నడుచుకుంటారో వాళ్ళకే పిస్తోలు మరి ఇవ్వనా ?"

నన్నూ, జగన్నాధాన్ని, సీతనూ, పిస్తోలునూ మళ్ళీ మార్చిమార్చి చూసి ముగ్గురూ కోరస్‌గా తుపాకులు పేల్చి నట్లుగా అన్నారు—

"అలా అయితే అంకుల్ పిస్తోలు డాడీకే! డాడీకే ఇచ్చెయ్ పిస్తోలు"

—వి ఆర్ శశిధరుడు

సుధనిద్రలేచింది

కె మాధురి

ఎన్నో అసంతృప్తులు సుధకి జీవితంలో

అనుకున్న ప్రకారం ఇంగ్లండ్ వెళ్ళలేకపోయారు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తే ఏ సిటీలోనన్నా సెటిల్ అయ్యేపని అదీ లేకపోగా యీ వూరువాడా కానిచోట-సినిమాలూ షికార్లూ లేని చోట—కానీ డబ్బు తీసి ఖర్చుపెట్టాల్సిన అవసరంలేని చోట యిట్లా వొచ్చి పడ్డారు

"నీకు ఏ వ్యాపకం లేక యిట్లా తయారయ్యావు" అంటాడు మోహన్ ఆమె యిబ్బందులేవీ చెవినపెట్టకుండా

కాలక్షేపానికి కొన్నాళ్ళు కధా రచన మొదలుపెట్టింది ఆ పత్రికలనాళ్ళు అదేం మనుషులో వాళ్ళ నిర్వాహణ ఎంత లక్షణంగా వుందంటే వాళ్ళు వేసుకునేదీ తెలియదు పోనీ వేసుకోనిదీ తెలీదు ఎవళ్ళనని ఏం లాభం? వాళ్ళ రాజ్యం అల్లా వుంది

'మనం ఈ ఫోన్ పెట్టించుకున్నందుకే మురిసి చస్తున్నామా మా జర్మనీ బావకి మూడు ఫోన్లున్నాయి ' అంటుంది ఆమె

'మధ్యాహ్నం ఎవళ్ళో యిళ్ళు కాలిపోయాయని వొస్తే వొద్దంటున్నా వినకుండా పదిరూపాయలిచ్చారు వాళ్ళకి నిజంగా యిళ్ళు కాలినయ్యో లేదో యీ మధ్య ఇట్లా దొంగకబుర్లు చెప్పి డబ్బులు పట్టుకోవటం నేర్చారు ' అని తర్కించుకుంటుంది

'యివ్వాళ నేను చూస్తుండగానే నలుగురు రిప్రజెంటేటివ్స్ వొచ్చారా శాంపిల్స్ అమ్ముకుంటే ఓ మేడ కట్టొచ్చు మొన్న హైమ నాతో అనలేదూ వాళ్ళాయనకి శాంపిల్సు వొచ్చిన డబ్బుతో అదిరవ్వలసెట్టు కొనుక్కుందిట" అని వాదం వేసుకుంటుంది భర్తతో

యీయనకో మనిషి కనపట్టం పాపం వాడి చేతిలో ఓ సీసా పెట్టాల్సిందే పెళ్ళాం పిల్లలు ఎలా పోయినా పర్వాలేదు అదే మంటే ఇప్పుడు మనకి ఏం తక్కువైందని ప్రశ్న యీ సాధింపులు మోహన్ మరిపెంగా వింటాడు విని యీ చెవితో విని ఆ చెవితో వొదిలేస్తూ వుంటాడు

ఆ వేళ ఆదివారం మోహన్ టవున్ కెళ్ళాడు ఎప్పటిలాగే తన వాహనంమీద అతను అలా వెళ్ళినప్పుడల్లా పనిపిల్లని తోడు పడుకోబెట్టుకోవటం ఆమెకి అలవాటే వాళ్ళ యిల్లు అతి సమీపంలో వుంది ఏవేళప్పుడు పిలిచినా పలుకుతారు ఆవేళ సుధ పనిపిల్లని తోడు పడుకోబెట్టుకుంది పక్కగదిలో పిల్లలు మంచి

నిద్రలో వున్నారు ఆమెకి ఎంతకీ నిద్ర పట్టక టేప్ వేసుకుని విన్నపాటలే మళ్ళీ మళ్ళీవింది పొద్దుపోయేవరకూ పాతపుస్త కాలే, చదివిన కథలే చదివింది లైట్ ఆఫ్ చేసి మాగన్నుగా కన్నుమూసింది

ఒకరాత్రివేళ పిలుపులు తలుపుమీద దబాదబా చప్పుళ్ళు ఆమెకి అలవాటే ఈ పిలుపులు అర్ధరాత్రివేళ ఏ అర్జంటుకేసో రావటం, లేదా తలనొప్పి కయినా వొచ్చి డాక్టర్ని లేపటం వాళ్ళకి అలవాటే అయితే ఆదరాబాదరా వొచ్చామని చెప్పి డబ్బులు తేవటం మాత్రం మర్చిపోతారు





రోగం ఎంత ముదరబెట్టుకుని వొచ్చినా పరవా లేదుగాని తలుపు తీసేలోపల ప్రాణం పోయినట్టు చేస్తారు.

"ఎవరూ?" అందిమంచంమీదినుంచే.

"నే నమ్మా, వేలాద్రిని" అంది బయట నుంచి

వేలాద్రి పనిపిల్ల తల్లి పనిపిల్ల పేరు తిరపతి

"ఏమిటే, ఏంకావాలి? నిద్ర మధ్యలో లేపటం మీకు బాగా అలవాటయి పోయింది" అని విసుక్కుంది

"తమరు కోప్పడతారనే ఇందాక ట్నుంచీ చిన్నగా పిలుస్తున్నానమ్మా తిరపతిని తీసుకుపోదామని వొచ్చా" నందది

"ఇప్పుడేం పనొచ్చి పడింది దాంతో" అని మళ్ళా విసుక్కుంది లేచి కూచుని

"ఇందాక అన్నం తినకుండా వొచ్చిం దమ్మగారూ ఎక్కడా పైసలు దొరకలేదు వాళ్ళ అయ్యా వూళ్ళోకి వెళ్ళి ఏ అయ్య కాడనో డబ్బులు అడుక్కొచ్చేసరికి యీ జామైంది ఇది కూచుని కూచుని

ఆలస్యమైతే అమ్మగారు కోపం చేస్తారని వొచ్చేసింది "

"మరి యిది యిందాక తిని వొచ్చా నని చెప్పిందే నాతో" అంటూనే దానికేసి చూసింది

అల్మారు పక్కగా చాపమీద బుట్ట కింద కోడిపిల్లలా ముడుచుకుని పడుకుని వుందది దానికి పన్నెండేళ్ళుంటాయేమో ఎప్పుడయినా అది మురిగ్గా కనిపిస్తే కేక లెయ్యటం, రోజూ స్నానం చేసిందా లేదా అజ కనుక్కోవటం తప్ప—ఎప్పుడూ దాన్ని కడుపులోకి తిన్నావా అన్న పాపాన పోలేదు మరి

తలుపు తీసింది

చుట్టూ వేలాద్రి సంతానం—

"వీళ్ళంతా నిద్రపోలేదూ యింకా?"

"లేదమ్మా ఇప్పుడే అన్నం వొండి, యింత కారం నూరి వీళ్ళందర్నీ అన్నా నికి లేపా దీన్ని కూడా పిల్చుకు వెళ్దా మని వొచ్చా "


పదేళ్ళవాడూ—ఎనిమిదేళ్ళ వాడూ- ఆరేళ్ళదీ—మూడేళ్ళదీ అంతా- టైము చూపింది ఒంటి గంట

సుధకి కడుపంతా కెలకవేసి నట్లయింది

"పిచ్చి మొహం దాన్లా వున్నావే సాయంత్రం వచ్చి డబ్బులు తీసుకు పోగూడదూ?"

"నిన్నే తమరు కోపం చేశారు గదా మళ్ళా ఫస్టువరకూ రావొద్దని "

బయట అనంతంగా చీకటి పరుచుకుని వుంది లోకమంతటికీ కమ్మని నిద్రకై నిర్దేశింపబడిన యీ సమయంలో నిశా చరుల్లా వీళ్ళు—ఆకలి మొహాలతో—



చొక్కా లేకుండా వొకడూ—లాగులేని వాడొకడూ—

బీరువామీద బుట్టనిండా పళ్ళున్నాయి.

అల్మారులో డబ్బాల నిండా తిను బండారాలున్నాయి ఆర్నెల్లకి సరిపడా బియ్యం వున్నాయి వాటికి అతి సమీ పంలో పుట్టెడు ఆకలి కడుపులో దాచు కుని యీ చిన్నది—తినని అన్నం తిన్నా నని చెప్పి. తీరని ఆకలి కప్పిపెట్టుకుని దీని కింత నిబ్బరం, గుట్టూ ఎక్కడ్నుంచి వొచ్చాయి? ఆ యీడువాళ్ళే అయిన తన పిల్లలు శుభ్రంగా తిని నిద్రపోతున్నారు వాళ్ళకీ వీళ్ళకీ ఎంత వైరుధ్యం? వేలె డంతలేని వీళ్ళకి జీవితంలో ఎంత పెనుగు లాట?

తెల్లారి లేస్తే ఆకలికి అన్నం లేని కష్టం—వొంటినిండా గుడ్డలేని కష్టం— కంటినిండా నిద్రలేని కష్టం

చీకట్లో చీకటై కలిసిపోతున్న వాళ్ళని చూస్తూ బూచిని చూసి జడసుకున్నదానిలా నిలబడిపోయింది సుధ □

తారాపథం

ఎన్ ఆర్ నంది

ఏదో అడుక్కు(తి)నే సీను సీన్ నంబర్ థర్టీఫైవ్, లొకేషన్, అవుట్ డోర్, అడుక్కునే వీధి టైమ్ పగలు ఆ సీన్లో ప్రఖ్యాత తార అడుక్కోవాలి అడుక్కోడానికి మంచి సాంగ్ వుంది దానికి మరీ మంచి ట్యూన్ కట్టాడు మ్యూజిక్ దర్శకుడు ఎనభై మంది ఆర్కెస్ట్రావాళ్ళు ఎనిమిది గంటలు తంటాలు పడి అడుక్కు(తి)నే పాట టేప్‌చేసేశారు ఇక తార అడుక్కు(తి)నే లొకేషన్‌లో అడుక్కుతినాలి

తార అవుట్‌డోర్‌లో అడుక్కుతిన్నంది అందరూ చూస్తారంది రిలీజయ్యాక ప్రేక్షకులు చూడరాతల్లీ? అని నిర్మాత అడగలేకపోయాడు దర్శకుడూ అడగలేదు-చిత్రం రిలీజ్ అయాక నిర్మాత ఎలానూ అడుక్కు తింటాడు గాబట్టి!

లైట్సాన్ అని అరిచాడు అసిస్టెంట్ ఫేన్స్ ఆఫ్ అని కూడా వెంటనే గాండ్రించాడు తార, ఆ సాంగ్‌కి లిప్ మూవ్‌మెంట్ యిస్తూ అడుక్కోవాలి తార, పాత్రలో చాలా ఘోరంగా (సినీ) పేదరికాన్ని అనుభవిస్తోంది మెడలో బంగారపు గొలుసుంది ముఖంమీద రంగుంది

తలమీద హేర్‌స్టయిల్ వుంది పెదవులకి లిప్‌స్టిక్‌వుంది వంటిమీద కంచి పట్టుచీరవుంది కాళ్ళకి ముఖమల్ చెప్పులున్నాయి చెవులకున్న సొంత రింగుల్ని రిమూవ్ చెయ్యలేదు

ఇంత డబ్బుండగా ఎలా అడుక్కుతింటుంది డైరెక్టరూ? అని నిర్మాత అడగలేకపోయాడు అందరూ కల్పితన్పేత ఖర్చుపెట్టిస్తున్న తీరుచూసి, ఆ అడుక్కుతినడం తనకి తప్పదని, నిర్మాత ఘట్టిగా అనుకోలేదు ఈ అడుక్కు(తి)నే సీనే పిక్చర్‌కి హైలైట్ అన్నారు కాకా సినీ రాయుళ్ళు, బృందగానం పాడేరు ఛోటా కాకారాయుళ్ళు! ఈ అడుక్కు(తి)నే సీను, జనాన్ని జీడిలా పట్టేస్తే-జనంనించి జలగలా రక్తాన్ని పీల్చినట్టు-లక్షల్లక్షల డబ్బు పిండెయ్యొచ్చనుకున్నాడు (కొత్తగా చిత్ర నిర్మాణంలో పడిపోయిన) నిర్మాత

అన్నిటికీ సై అన్నాడు గొలుసులు రోల్డ్‌గోల్డ్‌వి పెట్టినా ఫర్వాలేదుగాని, ఈ అడుక్కు(తి)నే సీన్లో మాత్రం హీరోయిన్ విధిగా అందమైన కంచి పట్టుచీర కట్టుకోవాలని, నటిగారు పట్టుపట్టేశారు

ఆమెగారు మామూలు అడుక్కుతినే వాళ్ళలాగ, అడుక్కుతినే చీర కట్టుకుంటే ప్రేక్షకులు బాధపడతారంది అభిమానులు ఆత్మహత్యలు చేసుకుంటా రనుకుంది

'ప్రేక్షకులంతా ఉప్పెనలో కొట్టుకుపోయినట్టు చచ్చిపోతే ఎవరికి ఈ సినిమా చూపిస్తారు నిర్మాతగారూ?' అని కూడా అనేసింది

'అమ్మమ్మమ్మ! తన సినిమా రిలీజ్ అయేవరకూ జనం బతికుండాలి' అని వేయి దేవుళ్ళని మొక్కుకున్నాడు నిర్మాత సెట్‌లో వున్న దేవుడికి, సినిమా గ్లామర్ వుంటుందో వుండదో అని భయపడి అసలు సిసలైన సినీ దేవుడైన తిరపతి వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నాడు తన గ్రామంలోవున్న కన్నమ్మతల్లికి రెండు ఏటపోతుల్ని బలిస్తానని కూడా మొక్కుకున్నాడు చిత్రం రిలీజైన ఏడాది తర్వాత జనం చచ్చినా ఫర్వాలేదని, అతని అత్తారింట యిలవేల్పు 'మాలచ్మి' తల్లినీ మొక్కేసుకున్నాడు!

ఆ అందరు దేవతలు కూడబలుక్కుని ఈ కొత్తనిర్మాతకి ఓ ఖరీదైన వరం యిచ్చారు అందువల్ల, నటి అడుక్కు(తి)నే సీనుకి కావలసిన కంచి పట్టుచీర పదిహేను వందలికి అతిసునాయాసంగా దొరికిపోయింది నిర్మాత పది షాపులు తిరక్కుండానే

ఆ అడుక్కు(తి)నే చీరను తీసుకొచ్చి మేకప్‌మాన్ మొహంమ్మీద కొట్టాడు మేకప్‌మాన్ చీరని తార వంటికి కట్టింపించాడు డైరెక్టర్ స్టార్ట్ చెప్పాడు కెమేరా లాగేస్తోంది—చీరనికాదు! అడుక్కు(తి)నే సీన్‌ని!

చీరను చూసి తార ముచ్చటపడిపోయింది ఇలాంటి చీరగురించే మొన్నొచ్చిన జర్నలిస్ట్ ఇంటర్‌వ్యూ చేశాడు 'చీరల తార' శీర్షిక కింద, చీరనీ తారనీ తెగపొగిడి రాసేసుకున్నాడు ఆ రాతకోతల్ని పత్రికలో ప్రింట్ చేసేసుకున్నాడు ప్రేక్షకపాఠకులు ఆ పత్రిక తెగ చదివేశారు

ఆ వ్యాసం చదివిన ఒక సరోజ అచ్చు అలాంటి చీరే కావాలని మొగుణ్ణి పట్టుకుని అడిగేసింది

"దాని ఖరీదు పదిహేనువందలు వరకైనా వుంటుందే" అని ఆ సదరు సరోజ మొగుడు ఏడ్చాడు!

"ఆ చీర కొనలేకపోతే ఉరెట్టుకు ఛస్తా' నని సదరు మొగుడిగారి (ప్రేక్షకపాఠక) భార్య సరోజ మరింత ఏడ్చేసింది


ఆమె ఏడుస్తూవుంటే, ఆమె వెనకాల, పాట ఎవరూ పాళ్ళేదు ఏ మ్యూజిక్కుదర్శకుడూ అప్పాటకు ట్యూన్ కట్లేదు ఏ లిరిక్ రైటరూ 'కొక్కెత్తుకెళ్ళింది ముండ గాలి' అని పాట రాయలేదు, ఏ ఆర్కెస్ట్రా, వెనక, కుయ్ కుయ్ మన్లేదు అందువల్ల సరోజే ఒంటరిగా కూచుని రెండ్రోజులు తిండి మానేసి ఏడ్చేసింది ముందు మెల్లగా ఏడ్చింది తర్వాత గట్టిగా ఏడ్చింది తర్వాత సైక్లోన్‌లా ఎడ్చింది అది ఉప్పెనలా మారిపోతుందేమోనని భయపడి మొగుడుగారు, భార్యగారి నోటికి బిరడా పెట్టేసి, ఆమెను లాక్కుని బజారుకి పోయాడు

ఇక్కడ (సినిమా) స్టుడియో సెట్లో నటి అడుక్కు(తి)నే ఎరువు పాట పాడేస్తోంది! చాలా సెక్సీగా పాడేస్తోంది అడుక్కోవడంలో కూడా సెక్స్ వుందని ఫ్రాయిడ్ అన్లేదు అతనికి సినిమాసెక్స్ గురించి తెలీదేమో మరి! సినీ జనరల్ నాలెడ్జి లేని ఫ్రాయిడ్ ప్రపంచ ప్రఖ్యాతు

డెలా అయాడో(మరి) అని అనుకోలేదు నిర్మాత జనరల్ నాలెడ్జ్‌లేక ఫ్రాయిడ్ అంటే 'ఏంవిటి' అని దర్శకుడు ఎవర్నీ అడగలేదు దర్శకుడిగా అయిపోవాలని ఉవ్విళ్ళూరుతున్న ఎప్రెంటిస్ డైరెక్టర్ ఎవర్నో తర్వాత అడిగాడు 'ఫ్రాయిడ్ అంటే ఏవిం'టని 'ఆయన గొప్ప మనస్తత్వ శాస్త్రవేత్త' అని మరొకరెవరో చెప్పి వుండి వుండాలి ఆనక ఆ ఫ్రాయిడ్ పుస్తకాలు క్షుణ్ణంగా చదివేశాడు ఎప్రెంటిస్ డైరక్టర్ ఫలితం మర్నాడే ఫిలిమ్ రంగాన్ని వొదిలేశాడు

సినీనటి అసలేం సెక్సీగా వుండదు ఆమెలోకి. మేకప్ మాన్‌నించి కెమేరా మాన్‌వరకూ సెక్స్‌ని 'ఇంజెక్ట్' చేసి తెరమీదికి. సెక్స్ బాంబ్‌గా వొదిలేస్తూ వుంటారు: పత్రికలు ఆ సెక్స్‌ని అఫ్‌సెట్ మీద ముద్రించేస్తూ వుంటాయి ప్రేక్షకపాఠకుల గుండెల్లో, ఆ సదరునటి సెక్స్-చంద్రుడి మీద మనిషి పెట్టిన మొదటి పాదంలా హత్తుకుపోతుంది

అడుక్కు(తి)నే సీన్‌లో యింత సెక్సీగా ఎందుకుండాలి? అని డైలాగ్ రచయిత అడగలేదు డైలాగ్ రాయడం వరకే ఆ మాటల రచయిత



డ్యూటీ దాన్ని తెరమీద కెక్కించే బాధ్యత దర్శకుడిది అందువల్ల స్క్రిప్ట్‌లో లేని సెక్సీ మేకప్‌ని సెక్సీగా చూపించు కుంటాడు దర్శకుడు

'అడుక్కు(తి)నే తారకు యింత సెక్సీ మేకప్ ఎందుకు?' అని మాటల 'కవి'గారు అడిగివుంటే-

'అమ్మమ్మ! అంత సెక్సీగా వుండక పోతే సినీవిలన్ ఆమెను రేప్ చెయ్యడు' అంటాడు దర్శకుడు

'రేప్ చెయ్యకపోతే నష్టమేవిటట?' అని మాటల రచయిత అడిగితే—

'హీరోయిన్‌కి నెల తప్పదు' అనొచ్చు డైరక్టర్

'హీరోయిన్‌కి కడుపు రావడం ఎందుకు?' అని రచయిత అడిగితే 'హీరోయిన్‌కి పిల్లడు పుట్టడు అంటాడు దర్శకుడు

'వాడు పుట్టకపోతే దేశంలో కరువొస్తుందా? సైక్లోన్ వస్తుందా?' అని రైటర్ అడగలేడు

అడిగితే మటుకు దర్శకుడు ఖచ్చితంగా ఆ రైటర్‌గాణ్ణి తన నెక్స్ట్ పిక్చర్లోకి రానివ్వడు-తన(అతుకులబొంత) కథని విమర్శించేస్తున్నాడని

అందుకే ఈ రేపులు సినిమాల్లోనే జరుగుతాయి ఎందుకు జరుగుతాయంటే- అడక్కు(తి)నే సీన్లోనే హీరోయిన్ యింత సెక్సీగా వుంటే, 'బాగున్నప్పుడు' మరెంత సెక్సీగా వుంటుందో అని సినీ విలన్ భావిస్తాడు

అడుక్కు(తి)నే సీను మూడ్రోజుల్లో పూర్తయిపోయింది

అడుక్కు(తి)నే సీనుకోసం 'వచ్చిన కంచి పట్టుచీర కాల్‌షీట్, అరగంటలో అయిపోయింది ఇంకా ఆ అడుక్కు(తి)నే సీన్లో హీరోయిన్ అయిదు చీరలు మార్చింది ఎందుకు మార్చింది? టైమ్ లాప్స్ అంటే, ఆ అడుక్కు(తి)నే తార అలా రోజులు తరబడి అడుక్కు(తి)నే స్టుడియో సెట్లో అడుక్కుతింటూనేవుందని. మాంటేజెస్‌లో చూపించడానికి(ట!)


చీర 'పని అయిపోయాక, మొదటి చీర తిరిగి మొదటి బట్టల దుఖాణానికే వెళ్ళిపోయింది - మొగుడు వొదిలేసిన ఆడది పుట్టింటికి పోయినట్టు' అయితే బట్టల దుఖాణం యజమాని, రెండొందలు తగ్గించి పదమూడు వందలు తిరిగి యిచ్చేశాడు నిర్మాతగారికి

దుఖాణదారుడు తిరిగి, ఆ సినీతార వొదిలేసిన చీరని యిస్త్రీ చేయించేసి, మళ్ళీ అమ్మకానికి ట్యూబ్‌లైట్ల వెలుతుర్లో, ఏర్‌కండిషన్డ్ గదిలో, అద్దాల బీరువాలో పెట్టించేశాడు

ఆ చీర అలా, చాలా చిత్రాల్లో నటించింది కాదు, జీవించింది! కాదు, అవధుల మేరకు బాగానే నటించింది! కొండొకచో 'ఫరవాలేదు' అన్నట్టు నటించేసింది ఇంకా ఇంకా బాగా నటించివున్నా దాని స్టార్‌వాల్యూ పెరగదు అదీ దాని హిస్టరీ! ఆ చీర ఖరీదు పదిహేనువందలు అయినా రెండున్నర వేలు గడించింది అయినా ఆ చీరకి డివాల్యుయేషన్ రాలేదు ఆ పదిహేను వందల రేటే!

చీర కొనుక్కోడానికి బయల్దేరిన

జ్యోతి కధకార్టూన్ తారాపథం



సరోజ జంట-అంటే మిసెస్ అండ్ మిస్టర్ సరోజాదేవిగారలు, తిన్నగా ఈ సినీతారలు వాడే సిల్కు-షాపుకి వచ్చారు

సరోజ మొగుడిపేరు రోజారావు. మొదట్లో అతనిపేరు అప్పారావు అతనికీ సరోజకూ పెళ్ళయాక ఆమె సరోజప్పారావు అయిపోవలసింది కాని అప్పారావు పేరు అందంగాలేక, మొగుడుగారు, సరోజపేరునే తనకి తగిలించేసుకుని, రోజారావు అయిపోయాడు!

అతను 'స్థానిక' గవర్నమెంటులో, స్థానిక క్లార్క్- నెలకి నాలుగొందల ముప్పైతొమ్మిది రూపాయల జీతం వస్తుంది సరోజాదేవిగారు అంతలాంటి క్లార్క్-గారిని, అంతలావాంటి ఖరీదు చీరని కొనమని ఎందుకు 'రేప్' చేసే సిందీ అన్న అనుమానం రావొచ్చు అతను క్లార్కు-గా నెలకి నాలుగొందల ముప్పైతొమ్మిది రూపాయల జీతాన్నే తీసుకోవచ్చు 'స్థానిక' గవర్నమెంట్ నించి కాని స్థానికుల దగ్గర్నుంచి నెలకి పదిహేనువందల్నుంచి పాతికవందల వరకూ తీసుకుంటాడు ఈ డబ్బుతో ఆయన రెండులక్షల విలువచేసే 'చిన్న' ఇల్లు కట్టించుకున్నాడు భార్యగారు, సరోజాదేవిగారికి బాగా నగలూ చేయించాడు అదీ! అందుకు, ఆ నగల మేచింగ్ కోసం ఆమె పెద్దఖరీదుగల 'ఖంచి ఫర్ ఛీర' కోసం అతన్ని చీల్చేయడం మొదలెట్టింది అదీగాక, మొన్న ఓ సినిమా పత్రికలో, ఆమె అభిమానతార ధరించిన చీరని, రంగుల్లో ఆమెతోబాటు ముద్రించేయడంతో, అలాంటి 'ఖంచి ఫర్ ఛీరే' కావాలనుకుంది అదీ ఈ ప్రేక్షక పాఠకురాలి చీరకోసం అరిగిన చీర హిస్టరీ ఈ చీరకోసం ఆమె, రెండు మూడుసార్లు హిస్టీరియావచ్చి, అవధులమేరకు కిందపడిపోయింది పడి

పోయి చీర పూనకంలో, జీవించింది! ఫర్వాలేదన్నట్టు గింజుకుంది! భర్త రోజా రావుగారు, ఆమె ముఖంమ్మీద నీళ్ళు గ్రటాజల్లి, లాభంలేక 'కొంటానే బాబూ! కొంటాను' అనగానే, ఆమె అరగంటలో అద్దంముందు కూచుని హడావిడిగా తయారయిపోయింది

ఇక్కడ సీన్ని కట్ చేస్తే— 'సిల్కు షాపులో సరోజదంపతులు చీరలు సెలక్టు చేసుకుంటున్నారు

పందలకొద్దీ చీరలు ద్రౌపదీ వస్త్రాపహరణం సీన్లా గుట్టలుగా విప్పి పారేస్తున్నాడు సేల్స్మన్ దుశ్శాసనుడు

అన్నిటినీ చూట్టం-పెదవి విరచడం! సరోజ పస్తైపోయింది

ఇక పెదవి విరచలేక నొసలు విరిచింది కనుబొమలు విరిచింది

"అసలు మీకు ఏలాంటి చీర కావాలండీ?" అనడిగాడు చీరల దుశ్శాసనుడు

"మొన్న లా సిన్మాలో, లా సిన్మానటి కట్టుకున్న చీరలాంటిది" అంది ఆయాసంతో రొప్పుతూ

సేల్స్మన్ దుశ్శాసనుడు 'లా సిన్మాలో, లా సిన్మానటి, లా చీర కట్టుకోలేదండి! లా సిన్మాపత్రిక ఫొటోగ్రాఫర్, లా చీరతో ఆమెకు ఫొటో తీస్నాడు' అన్నాడు

"ఆ 'లా'ంటి చీరలేదా?" అన్నాడు సరోజ మొగుడుగారు

"లేవండి కాని లా సిన్మాలో లా సిన్మానటి మరింత మంచి చీరకట్టింది లా సిన్మా యింకా రిలీజ్ కాలేదు, మాకు మూడే చీరలు వచ్చాయి నిర్మాతగారు రెండు తీసుకుపోయారు, ఒకటి లా సిన్మానటికోసం, మరోటి అతని భార్య కోసం" అన్నాడు సేల్స్మన్ దుశ్శాసనుడు,

సరోజకు స్త్రీల్లాంటి జెలసీ వచ్చింది అచ్చు ఆడవాళ్ళకొచ్చే 'సుండుటోత్తనం' వచ్చింది దాంతో నిర్మాత పెళ్ళంమీద కోపమూ వచ్చింది

"మరో ఆ'లా'ంటి చీరవుందా?" అన్నది చిన్నది

"ఉందండి"—అని ఇస్త్రీచేసిన—అవధులమేరకు ఫర్వాలేదన్నట్టు, నటించి జీవించిన-చీరను ఆమెముందు పరిచాడు

చాలా బావుంది చీర

మంచి రేవలాన్ సెంట్ వాసన గుప్మంటోంది దాంట్లోంచి

మాంచి జాస్మిన్ వాసన వస్తోంది

బడ్జెట్ చిత్ర నిర్మాతలాగా బడ్జెట్ సెంట్—చవకది—కూడా గుప్మంది చీర్లోంచి

రేవలాన్సెంటూ, జాస్మిన్సెంటూ, బడ్జెట్ నిర్మాతసెంటూ-మూడూ కలగా పులగమైపోయి టెక్నికలర్ చీరలోంచి, క్షణానికోరకంగా వాసనల్ని విదజల్లుతోంది క్షణానికి లక్షసార్లు సరోజ రియాక్టు అవుతోంది


"ఈ చీర్లోంచి ఎంత మంచిసువాసన వస్తోందీ, చూడండీ!" అని మొగుడి ముక్కులో పెట్టింది

మొగుడు ఘట్టిగా ఆఘ్రాణించాడు సువాసనకి ఏవో లోకాల్లో తేలిపోయాడు

"ఎంత ఖరీదండీ?" అన్నాడు

"రెండువేలు" అన్నాడు సెల్స్మన్ దుశ్శాసనుడు-బేరానికి మార్జిన్ ఐదొందలు వేసుకుంటూ

జ్యోతి కథకార్టూన్ — తారాపథం



మొగుడుగారు మూర్ఛపోలేదు. కళ్ళూ, కాళ్ళూ, వొళ్ళూ తేలిపోయాయి.

అతనికి రెండేసివేలు 'తీసుకునే' ఎక్స్పీరియన్స్ వుంది.

కాని అతను బాధపడ్డాడు. లోలోపల ఏడ్చాడు. మొత్తుకున్నాడు.

అతనెప్పుడూ ఒకేసారి రెండువేలు ఎవరికీ యివ్వలేదు గనక.

మొగుడుగారు బేరానికి దిగాడు. (ఆఫీసులో అతనికి లంచాల బేరంలో కూడా చాలా ఎక్స్పీరియన్స్ వుంది.)

"వెయ్యి కివ్వరా?" అన్నాడు పెదవుల్ని చీల్చుకొంటూ బయటకొచ్చిన తడారిపోయిన నాలికతో.

"మాకు రావడమే పంధొమ్మిదివందల డభ్బైఎనిమిదికి వచ్చిందిసార్" అన్నాడు సేల్స్మన్ దుశ్శాసనుడు.

"అంతపెద్ద తారకి నచ్చిన చీరమీద బేరమాడతా రేవిటండీ?" అని గొణిగింది అతని భార్యగారు మెల్లగా.

"నేను సిన్మాలు చూడనని నీకు తెలుసుగా?" అని పళ్ళు బిగించాడు మొగుడుగారు.

"సిన్మా పత్రికలు చదువుతారుగా రాత్రుళ్ళు" అని పళ్ళు విప్పి అరిచింది భార్యగారు.

"ఊసుపోక" అని కోపాన్ని కదక్కాయలా మింగుకున్నాడు మొగుడుగారు

"అయితే ఊసుపోకకే కొనండి" అంది భార్యగారు ఊసుపోని ఊర్మిళాదేవి. నిద్రపోయి లేచినట్టు ఇదేం పట్టించుకోని దుశ్శాసన సేల్స్మన్ "పద్దెనిమిది వందల ఏభై ఏడు యిస్తారా?" అన్నాడు

పద్దెనిమిది వందలయాభై ఏళ్ళో సిపాయిల తిరుగుబాటు జరిగినట్టు రోజారావుకి గుర్తు అప్పుడే మహిళామణి ఝాన్సీ లక్ష్మీబాయి కత్తిపట్టింది ఇప్పుడు సరోజాదేవి చీరను పట్టింది

"పదకొండు" అన్నాడు మొగుడు గారు.

"పదహారువందల యిరవై రెండు" అన్నాడు శాసనుడు

అప్పుడు ఇండియన్ హిస్టరీలో ఏం సంఘటన జరిగిందబ్బా! అనుకుంటు న్నాడు మొగుడుగారు

"అబ్బ అదేవిఁటండీ ఆడాళ్ళల్లా బేరా లాడతారు?" అంది ఆడావిడైన పెళ్ళాం గారు "ఇంతపెద్ద షాపులో ఇవేం పీసు బేరాలు? సేల్స్‌మాన్ (దుశ్శాసనుడుగారు) ఏవనుకుంటాడు? ట్యూబ్‌లైట్లు ఏఁవను కుంటాయి? ఏర్‌కండిషన్ ఏవఁను కుంటుంది? తళతళ్ళాడే బీర్వా లేవఁను కుంటాయి? కింద మొజాయిక్ గచ్చు ఏవఁనుకుంటుంది?" అనుకుంది సరోజా దేవిగారు మనసులో

ఆమ్ముఖం చూసేసరికి, కోపం వచ్చినా, కొద్దిగా సిగ్గుపడ్డాడు, రోజారావు గారు తర్వాత తల్తిప్పి సేల్స్‌మాన్ వేపు చూశాడు

"ఒరే వెధవ దుశ్శాసనా!" అని సంబోధించకుండా "చూడండి సార్" అన్నాడు సేల్స్‌మాన్ చూస్తూనేవుండగా చూడండి అంటాడేవిఁటి? అనుకోలేదు భార్యాలలామగారు. ఆమె చీరనే మాస్తోంది గాబట్టి! ఆ చీర కట్టుకున్న అభిమాన నటిని వూహించుకుంటోంది

ఈ వూహలో వుండగా సేల్స్‌మన్ దుశ్శాసనుడికీ, కస్టమర్ భీముడైన రోజా రావుకీ బేరాల వాగ్యుద్ధం జరిగిపోయింది.

"లాస్ట్‌టైమ్ మరో యాభై వేసు కోండి."

"సార్ చివరిబేరం మరోవంద తగ్గించుకోండి"

"వీల్లేదు మేం పోతున్నాం"

రోజారావు వెనక్కి తిరిగిపోయాడు దుశ్శాసనుడు అతని కాళ్ళవేపు చూశాడు ఇది కనిపెట్టాడు మొగుడుగారు అత నిప్పుడు సరోజాదేవికే కాకుండా సేల్స్ మన్‌కి కూడా మొగుళ్ళానే వున్నాడు తన కాళ్ళమీద సేల్స్‌మాన్ పడిపోతాడని గ్రహించేసాడు

"రా సరోజా" అని భార్యాలలామ రెక్కపుచ్చుకుని లాగాడు

"నేన్రాను మీరెళ్తే వెళ్ళండి" అంది తన అభిమాన తారలా సినిమాలో అన్నట్టు

'అయితే పోతున్న' అని పోబోయాడు రోజారావు

హోమ్ మినిష్టర్ ఈవిడగారే అయినా ఫైనాన్స్ మినిష్టర్ మగాడని దుశ్శాసనుడికి తెల్సు అందువల్ల అతని కాళ్ళమీద పడ కండా, అతనడిగి నంతకి వొప్పేసు కున్నాడు


సరోజ ఎగిరి గంతెయ్యబోయింది పైన సీలింగ్ చూపింది ఏర్ కండిషన్ వున్న ఫేన్ పన్లేని మంగల్లా తిరుగు తోంది భయపడి భూమ్మీదే నిలబడి నవ్వేసుకుంది- సరోజ-మొగుడు తన అభి మాన నటికి నచ్చిన చీరనికొనేస్తున్నాడని!

దుశ్శాసనుడు చీరని పాక్ చేస్తూ సొద మొదలెట్టాడు

'సినిమా స్టార్స్ అందరూ మా షాపు లోంచే చీరలు కొంటారండి.' అని కొనే నటీనటుల దండకం మొదలుపెట్టాడు

సరోజ తన అభిమాన నటిపేరు విని యింత లావై పోయింది

'ఆమె నెలకెన్ని చీరలు కొంటారండీ?'



అంది

'నెలకేవిఁటండీ? పూటకో చీర కొంటారు గంటకో చీర మారుస్తారు. నిమిషానికో చీర చూస్తారు'

'అబ్బా! ఈ చీర్లన్నీ దాచుకోడానికి ఎన్ని బీరువాలు కావాలో! ఆమె యిల్లు చాలా పెద్దబంగళా అయివుండాలి "

'కాదు! గోడౌన్' అన్నాడు మొగుడు గారు డబ్బు లెఖెడుతూ

'మీరుండండి ఇంకా ఎలాంటి చీరలు కొంటారండీ ఆమె? ఇన్ని చీరలు కొన డానికి ఆమెకు ఎంత డబ్బుండాలంటారు?'

'అమ్మో! చాలా డబ్బు వుంటుం దమ్మ! వందలూ వేలూ కాదు! లక్షలు! లక్షలరూపాయ లుంటాయి '

"అమ్మో!" అని గుడ్లు తేలేసింది సరోజాదేవిగారు.

'సర్లే ఆవిడకు లక్షలుంటే మనకేం? కోట్లుంటే మనకేం? నడు' అని విసు క్కున్నాడు భర్తగారు - ఇంకాస్సేపుంటే మరిన్ని చీరలు తీస్తుందేమోనని!

'ఏవిఁటి సార్! ఇందాకట్నుంచి వింటున్నాను ఆ స్టారంటే మీకు యిష్టం లేదా?' అన్నాడు దుశ్శాసనుడు

'ఏ స్టారన్నా యిష్టం లేదు నాకీ స్టార్సంటేనే అసహ్యం' అన్నాడు రోజా రావుగారు

'తమరు సిన్మాలు చూడరా?'

'చచ్చినా చూణ్ణు' అన్నాడు కోపంగా రోజారావుగారు

'ఎలా బతుకుతున్నారండి?' అని గుడ్లలో ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. గుడ్డల దుశ్శాసనుడు

'ఏం? స్టార్స్ని సినిమాల్లో చూడక పోతే బతకలేవాఁ?' ఎదురుప్రశ్న వేశాడు రోజారావుగారు

'బ్రతకలేవంటే- బ్రతగ్గలవఁనుకోండి కాని ' అంటూ బుర్ర గోక్కోబోయి చీరని గోక్కున్నాడు సేల్స్మన్

'ఏమోనండి! నేనుమాత్రం సినిమాల్లేక పోతే క్షణం బ్రతకలేను రోజూ పిక్చర్లు పిచ్చిగా చూస్తాను అందులో నా అభి

మినీ కథ

గుడ్ బై

ఎండ మండిపోతోంది

'ఎవరెస్టు డ్రింక్' షాపు దగ్గర సుగంధిపాలు తాగుతున్న సాట్ రాట్ కులాసా కబుర్లు చెప్పుకుంటున్నారు 'గోగో' గ్లాసులు ముఖాల్ని సగం మింగేశాయి 'లూజ్' లాగూలు గాలికి రెపరెప లాడుతున్నాయ్

వాళ్ళిద్దర్నీ చూసి తెలుగు కుర్రాళ్ళను కున్నా, వాళ్ళ 'యాంకీ భాష వింటే అనుమానమొస్తుం దెవరికైనా! అలాంటి అనుమానంతోనే పాంధులు పక్కనుంచీ వెళ్తున్నారు వింతగా చూస్తున్నారుకానీ, వాళ్ళ కవేం పట్టలేదు

వాళ్ళిద్దరూ 'ఎంటర్‌ది డ్రాగన్'గురించి 'రన్నింగ్ కామెంటరీ'ఇచ్చుకుంటున్నారు ఉన్నట్లుండి వాళ్ళ దృష్టి నొక వ్యక్తి ఆకర్షించాడు

వీళ్లు చూస్తున్న సైముకి అతను సైకిల్ క్యారియర్‌మీద చిన్న బొగ్గుల మూట కష్టంమీద ఎక్కిస్తున్నాడు

మాన నటి ఊర్వశి నటించిన సినిమా అసలు వొదల్ను' అని పరవశత్వంతో చెప్పేసుకుంటోంది సరోజాదేవి!

'ఆ నటి సిన్మా చూసొచ్చాక, ఆవిడ గారు కట్టుకున్న చీర కొనిపెట్టమని నా ప్రాణం కొరికేస్తుంది అందుకే నాప్రాణం సగంపోతోంది అందుకే యిలా వెదురు కర్రలా అయిపోయాను '

'చాల్లెండి మీరు మరీ చెప్తారు!' అని సిగ్గుపడిపోయింది-రాత్రికి చీరకట్టుకుని, అభినయించాల్సిన సిగ్గుని షాపులోనే రిహార్సిల్స్ చేస్తూ

సేల్స్‌మన్ చీరని పాక్‌చేసి ఒకసారి విచారంగా చూసుకున్నాడు పాకెట్ వేపు

పది సిన్మాల్లో ఫర్వాలేదుగా అవధుల మేరకుగా, అద్భుతంగా ఇంకా ఇంకాగా, నటించి, జీవించేసిన చీర పాకెట్ లోపల్నుంచి దుశ్శాసనుడి వేపు క్రోధంగా చూసింది 'వెధవా! ఎంత మాటకారి, మోసకారివిరా' అన్నట్టు

'పాకెట్ యిలా యివ్వండి' అని సరోజాదేవిగారు దుశ్శాసనుడిమీద పడి లాక్కోబోయింది

'అమ్మా! ఈ చీర మహత్యం మీకింకా చాలా చెప్పకండా వొదిలేశాను' అన్నాడు దుశ్శాసనుడు, పాకెట్ వెనక్కు లాక్కుంటూ,

'ఏవిటి?'

'ఈ చీర ఫ్యాషన్‌గా కట్టుకోవాలి మంచి నగలు వేసుకోవాలి లిప్‌స్టిక్ రాసుకోవాలి, హెయిర్ స్టయిల్ బావుండాలి అడుక్కుతినాలి

'ఏవిటి?' అని అంది సరోజాదేవిగారు షాక్ తిన్నట్టు!

'అవునమ్మ' అనబోయి 'సారీ మేడమ్ ఈ చీర మీ అభిమాన నటి ఒక సినిమాలో కట్టుకుంది' పుసుక్కుమన్నాడు

'అంటే?'

'ఈ చీర కట్టుకునే ఆమెగారు ఒక పూట నటించారు'-చీరని నొక్కి పలు

హేండిల్ కి రెండు పెద్ద సంచులు వేలాడుతున్నాయి ఒక దాంట్లోంచి కుంచె చీపురు తొంగిచూస్తోంది ఎలా గైతేనేం—బొగ్గుల బస్తాని జాగ్రత్తగా బంధించి, ఒకమాటు రుమలుతో చమట అద్దుకున్నాడు సైకిల్ స్టాండ్ తీసి ముందడుగు వేయబోతుండగా సాట్, రాట్ అమాంతం అతన్ని చుట్టేసి "హల్లో పాడ్! వాట్సాల్ దిస్?" అన్నారు తెల్లబోతూ! వాళ్ళ చూపులు చీపురుమీద, బొగ్గులబస్తామీదా ఉన్నాయి

మొదట ఉలిక్కిపడినా అంతలోనే సర్దుకున్నాడతను

"అయామ్ నో మోర్ పాడ్! అయామ్ పద్మనాభరావ్, ఏ రెస్పాన్సిబుల్ హజ్బెండ్ గుడ్‌బై " సైకి లెక్కాడు

'సాట్' అనబడే సత్యనారాయణ, 'రాట్' అనబడే రత్నాకరరావ్ మాటలు మరచి తమ పాత నేస్తం 'పాడ్' అన బడిన పద్మనాభరావ్ సైకిల్ మీద వెళ్ళి పోతూ— జనప్రవాహంలో సంలీనం కావ డాన్ని వింతగా చూస్తూండిపోయారు

—కాటూరి రవీంద్ర త్రివిక్రమ్

కుతూ అన్నాడు దుశ్శాసనుడు

'అంటే ఇలాంటి చీర కట్టుకుం దంటారా?'

'కాదమ్మా! ఇదేచీర కట్టుకుంది' అన్నాడు దుశ్శాసనుడు సంతోషంగా

'అంటే ఇదే చీర కట్టుకుంటే మీకెలా వచ్చింది తిరిగి?' అంది సరోజా దేవిగారు

'అసలు సంగతేమిటంటే, సినిమా షూటింగుకి చీర తీసుకెళ్తారు! ఆ షూటిం గయిపోగానే మా చీరను మాకు రిటర్న్ చేసేస్తారు-మేం కొంత 'అద్దె' తీసుకుని, మిగతా డబ్బు నిర్మాతకిచ్చేస్తాం ఇలాంటి చీరల్ని-అంటే స్టార్స్ కట్టుకున్న చీర్ల గురించి ఆడాళ్లు, అభిమాన ప్రేక్షకస్త్రీలు పడి ఛస్తారంటే నమ్మండి! మీరు నిజంగా అదృష్టవంతులు, స్టార్‌గారు కట్టిన చీర గారిని కట్టుకోబోతున్నారు!' అని హసం దంగా నవ్వాడు దుశ్శాసనుడు

సరోజ అతని చేతిలోంచి పేకట్‌ని తీసుకుంది ఓసారి పేకట్ లోపలవున్న చీరని వూహించుకుంది, సేల్స్‌మన్ దుశ్శాసనుడివేపు చూసింది

'నిజంగా మీరు అదృష్టవంతులండి' అంటూనేవున్నాడు, సరోజాదేవి పేకెట్‌ని దుశ్శాసనుడి ముఖాన్నేసి కొట్టింది

'ఇడియట్! ఒక ఆడది కట్టివిడిచిన చీరను నాకిస్తావట్రా?' అని కాళికాదేవిలా అరిచింది

'అదికాదమ్మా! ఆమె మీ అభిమాన నటి అని "

'నోర్మూయ్ దొంగ చచ్చినోడా!' అని బడబడ బడబాగ్నిలా నిప్పులు కక్కేస్తూ గబగబ బయటకెళ్ళిపోయింది సరోజ!

అంతా చిత్రంగా వింటున్న రోజారావు సేల్స్‌మన్ దగ్గరగా జరిగాడు ఈయన తంతాడేమో,లేకగుండెచీల్చిరక్తం తాగేస్తా డేమోఅనిభయపడిపోయాడుదుశ్శాసనుడు

'మీరు చెప్పింది నిజమా?' అన్నాడు

'ని న్నిజమేనండి,'

'ఆ తారే కట్టివిడిచిందా?'

తలూపేడు దుశ్శాసనుడు,

రోజారావు గప్పున పాకెట్ లాక్కుని డబ్బు అతని చేతిలో పడేసి తన షర్ట్ పైకెత్తి బొడ్డులో దోపుకుని ఏం ఎరగ నట్టు బయటకు తాపీగా వెళ్ళిపోయాడు □

సీరియల్



మనిషికి ఏం కావాలి?

—కొమ్మూరి వేణుగోపాలరావు

25

విశ్వాన్ని వొప్పించటం పెద్దసమస్య అయింది ద్వారకకు వస్తానని అతన్తో అని పించటానికి హిమాలయపర్వతాన్ని కదిలించినంత పని చెయ్యాల్సి వచ్చింది

చివరకు సామాను సర్దుకుని అక్కడ్నుంచి బయల్దేరాం మొదట కార్లో వెడదామని అనుకున్నాం కాని రోగగ్రస్థుడైవున్న విశ్వాన్ని తీసుకుని అంతదూరం కార్లో ప్రయాణం దుర్లభం అనుకుని చివరకు రైల్లోనే పోవాలని నిర్ణయించాం

ఇల్లు తాళంపెడుతోంటే చేతులు కొద్దిగా వొణికినాయి నా జీవితంలో కొన్ని సంవత్సరాలు మధురలో గడుపుతానని అనుకున్నానా? అదీ జరిగిపోయింది మళ్ళీ తిరిగి వస్తానా? రాకపోతే ఏం జరుగుతుంది?

ఎవరికి తెలుసు?

ఇదంతా తెలిపిచేశానా? అనుకుని ఒక్కటీ చేశానా?

"సునీతీ! రా! రైలుకు టైమయింది" అని పిలుస్తున్నాడు శ్రీకాంత్

"యిప్పుడూ అంతే" అనుకుంటూ కారులో ఎక్కి కూర్చున్నాను

కారు స్టేషన్వైపు సాగింది

* * *

మొదట మద్రాస్ తర్వాత విజయవాడ అక్కడ కొన్నిగంటలు విశ్రాంతి తీసుకుని టాక్సీలో అవనిగడ్డవైపు బయల్దేరాం

ఈ ప్రయాణపు బడలికల్లో విశ్వం పరిస్థితి యింకా క్షీణించింది అతను సరిగ్గా మాట్లాడలేకుండా వున్నాడు ఎక్కువగా కళ్ళు మూసుకునే వుంటున్నాడు మధ్య మధ్య ఎప్పుడో కళ్ళు విప్పి "యింకా రాలేదా? ఎంతసేపని?" అని మళ్ళీ పడుకుంటున్నాడు

అవనిగడ్డ చేరుకున్నాక ద్వారకకు ఎటువైపు వెళ్ళాలని వాకబుచేశాం అక్కడకు కొద్దిమైళ్ళ దూరంలోనే గొల్లపాలెం అనే ఊరుందనీ దానికి అనుకునే ఇరాలి, ఆ దిగువనే ద్వారక వున్నాయనీ చెప్పి అటుదారి చూపించారు

దారి సుగమంగా లేకపోయినా దుస్సాధ్యంగా లేదు కొంత శ్రమపడ్డమీదట మధ్యాహ్నమయ్యేసరికి ద్వారక చేరుకున్నాం

అది చాలా చిన్నవూరు రెండుమూడువందల యిళ్ళకంటే ఎక్కువ వుండి వుండవు ఆశ్రమం ఊరి చివర్న వుంది కాని అక్కడకు వెళ్ళాక నీళ్ళు కారిపోయి నట్లయిపోయాం ఎందుకంటే యతీంద్రులు ఊళ్ళోలేరు

ఆయన తాలూకు శిష్యుడో, మరి ఎవరో మాత్రం ఓ యువకుడు సాదరంగా ఆహ్వానించి లోపలకు తీసుకెళ్ళాడు ఆయన నిన్ననే ఎవరో వచ్చి బలవంతంచేసి తీసుకువెడితే బందరు వెళ్ళారుట మరునాటికి తప్పకుండా వస్తారనీ అప్పటిదాకా నిరభ్యంతరంగా వుండవచ్చుననీ సవినయంగా చెప్పాడు

ఆశ్రమం అంత పెద్దదేంకాదు లోపల నాలుగయిదు గదులకంటే ఎక్కువ లేవు అందులో రెండుగదుల్లో మాత్రమే రోగనివృత్తికోసం వచ్చినవారు వారి బంధువులువున్నారు యతీంద్రులు ప్రకృతివైద్యంకన్న యీ మధ్య ఆధ్యాత్మిక చింతనలో, చర్చలలో ఎక్కువకాలం గడుపుతున్నారనీ, ఎంతో తప్పనిసరి అయితే తప్ప రోగులని చేర్చుకోవటంలేదనీ చెప్పాడు మేము వుండటానికి ఓ గది చూపించాడు

విశ్వాన్ని నెమ్మదిగా ఆ గదిలోవున్న మంచంమీదకు చేర్చి పడుకోబెట్టాం ఫ్లాస్క్‌లోవున్న పాలు కొద్దిగా విశ్వానికి పట్టాను

శ్రీకాంత్ బయటకువెళ్ళి టాక్సీని పంపించేసి వచ్చాడు

ఆ యువకుడి పేరు వరదరాజు ఆశ్రమానికి సంబంధించిన ముఖ్యమైన విధులన్నీ అతనే నిర్వర్తిస్తున్నట్లు కనిపించాడు అతనుగాక యింకో నలుగు రైదుగురు చిన్నచిన్న పనులుచేస్తూ కనిపించారు ఓ వంటవాడు కూడా వున్నాడు

శ్రీకాంత్ కూడా సన్యాసేనేమో వరదరాజు అతన్ని భక్తిగా, గౌరవంగా చూస్తున్నాడు గబగబ మాకు కావలసినవన్నీ సమకూర్చాడు

విశ్వానికి అటుప్రక్కనా, యిటుప్రక్కనా చెరోకుర్చీలో యిద్దరం కూర్చున్నాం

విశ్వం నెమ్మదిగా కళ్ళువిప్పాడు హిమాలయ మంతవాడు గడ్డిపోచలా వున్నాడు

"శ్రీకాంత్!" అన్నాడు బలహీనంగా "నా కోసం ఎందుకింత శ్రమపడుతున్నావు?"

"మనకోసం మనం జీవించటం కన్న యితరుల కోసం జీవించటంలో ఆనందముంది విశ్వం"

"కాని వెళ్ళిపోయే వాళ్ళకోసం ప్రయాసపడటం ఆనందం కాదు, బాధ శ్రీకాంత్"


శ్రీకాంత్ ఏమీ మాట్లాడలేదు చిరునవ్వు నవ్వేడు

"ఏం మాట్లాడవు?"

"బాధలనేవి మర్చిపోయాను విశ్వం వాటిని యింకోదృష్టితో చూస్తే అవి రుచిగానే వుంటాయి"

"అది బలవంతంగా తెచ్చిపెట్టుకున్న దృష్టేగా సహజంగా వచ్చింది కాదుగా"

"సహజంగా వచ్చిందేదీ అమాంతం గాలిలో పుట్టదు విశ్వం అసలు ప్రపంచంలో సహజమైనదేది? మనిషి సహజమా? మనసు సహజమా? మనుగడ సహజమా? ఇవన్నీ సహజ భ్రమలే మనం బలవంతాన తెచ్చుకున్నవి మొదట్లో అసహజములే అయినా అలవాటు పడినకొద్దీ అవే సహజముగా రూపాంతరం పొందుతాయి"



విశ్వం కాసేపు మెదలకుండా వూరుకుని తర్వాత నా వైపు చూశాడు జీవిత చరమాంకంలోనైనా సరే—అంత నిజాయితీగా చూడగలిగినవారు కోటికి ఏ ఒక్కరో వుంటారు

"ఒక బంగారు బొమ్మను "

"విశ్వం వొద్దు మాట్లాడకు "

"ఇత్తడి చేసేశాను:"

"ప్లీజ్! విశ్వం! మాట్లాడవద్దు "

"ఒక బంగారు పాపను "

అతన్నాపలేదు

"స్త్రీని చేసేశాను "

"విశ్వం! విశ్వం!!"

"ఒక ఒక మృదుసుగంధాన్ని పరిమళం పోగొట్టేశాను

"నా పాపానికి నిష్కృతి లేదు సునీతీ లేదు"

విశ్వం ఏడుస్తున్నాడు నీరసంగా ఏడుస్తున్నాడు జాలిగా ఏడుస్తున్నాడు

నాలో ఏదోశక్తి నశించిపోయినట్లయింది అతన్ని ఓదార్చటానికి నాలో ఏ సామర్థ్యమూ మిగలనట్లయింది బొమ్మలా కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయాను

* * *

సాయంత్రం అయిదయివుంటుంది విశ్వం నిద్రపోతున్నాడు శ్రీకాంత్— అరగంటయింది ఎక్కడికో వెళ్ళి ఇంకా తిరిగిరాలేదు

వరదరాజు లోపలకు వొచ్చాడు "ఒక్కరే ఎంతసేపు కూర్చుంటారు? అందులో కొత్తచోటు కొంతసేపలా తిరిగి రండమ్మగారూ వీరిని నేనూ చూస్తూ వుంటాను" అన్నాడు

"జాగ్రత్తగా చూస్తుంటావా?"

"మరేం భయంలేదమ్మగారూ?"

నేను లేచాను ఆ పాకగదిలోంచి వెలుపలికి వచ్చి, ఆశ్రమం ఆవరణ దాటి ముందుకు సాగాను

ఎటు చూసినా పొలాలు! ఎక్కడికక్కడ ఏకాంతం ఊళ్ళోని యిళ్ళు యీ ఆశ్రమానికి బాగా దూరంగా వున్నాయి అక్టోబరు నెలేమో చలిగాలులు అపుడపుడే ముసురుకుంటున్నట్లు గిలిగింతలు పెడుతున్నాయి సూర్యుడింకా అస్తమించకుండా వున్నా వెలుగెక్కువేమీ లేదు

ఏకాంతంలో ఆనందముందా?

ఉన్నా మనిషి అతిశాశ్వతంగా భరించగలడా?

అసలు మనిషి తనకు అత్యంత యిష్టమైన దాన్నయినాసరే శాశ్వతంగా భరించగలడా?

అసలు మనిషి యిష్టాయిష్టాలలో శాశ్వతత్వం వున్నదా?

ఇలా ఆలోచించుకుంటూ ఎంతదూరం వెళ్ళానో తెలీదు ఓ చోట గుట్టలాంటి దానిమీద శ్రీకాంత్ కూర్చుని వుండటం చూసి అప్రయత్నంగా ఆగిపోయాను

అతను యిటువైపు చూడటంలేదు నా ఉనికిని కూడా గమనించలేదు ఎటో దీర్ఘంగా చూస్తూ యీ లోకాన్ని మరిచిపోయినట్లు కనబడ్డాడు

వెనక నిలబడి "శ్రీకాంత్!" అని పిలిచాను

"ఊ" అంటూ తల వెనక్కి త్రిప్పి నన్ను చూసి ముఖం వికసించగా "రా సునీతీ!" అన్నాడు ఆదరంగా

వెళ్ళి అతని పక్కన కూర్చున్నాను

"వచ్చావేం సునీతి! విశ్వం ఏం చేస్తున్నాడు?"

"నిద్రపోతున్నాడు"

శ్రీకాంత్ వెంటనే ఏం మాట్లాడలేదు

"శ్రీకాంత్! ఇక్కడెంతో బావుంది కదూ!"

"చాలా అంతేగాక ఆశ్చర్యంగా కూడా వుంది మనకు తెలీని ఏకాంతం, ప్రశాంతత వుండటానికి ఇంకా యీ ప్రపంచంలో ఇంత చోటెక్కడిదని?"

"మనం వుంటోన్న ప్రదేశంనుంచి కేవలం ఒక్క అడుగు అవతలకు వేసి చూస్తే—ఒక్కోసారి మరో ప్రపంచంలోకే అడుగుపెట్టినట్లు వుంటుంది కదూ?"

శ్రీకాంత్ తల వూపాడు చాలాసేపు యిద్దరం మాట్లాడకుండా కూర్చున్నాము

మెల్లిగా చీకటి పడింది

అయినా అలానే కూర్చున్నాం

అంతసేపు యిద్దరం కలిపి వుండి మాట్లాడుకోకుండా వున్నది బహుశా జీవి

తంలో మొదటిసారి అనుకుంటాను

అంతా విశాలమైన చీకట్లో మేమూ ఇమిడిపోయినట్లయింది చీకటి బాగుండదు, భయంగా వుంటుంది భయంకరంగా వుంటుంది అని అంతా అంటారు అదంతా అబద్ధం చీకటి యింత అద్భుతంగా వుండటం నా కెప్పుడూ తెలియలేదు

ఇద్దరం ప్రక్క ప్రక్కనేవున్నా చెరో ప్రపంచంలో వున్నట్లు వుండిపోయాం ఆనందం, దుఃఖం బరువు, తేలిక, విశాలత్వం, అల్పత్వం, చేరిక, చీలిక—కలగా పులగంగా మిశితమై గుట్టుగా, గొప్పగా సాగిన క్షణాలవి యుగాంతంలోనో, దిగంతాల కవతలనో ఇట్లా వుంటుందనిపించింది

"సునీతీ ఇహ పోదామా?"

"ఊ "

ఇద్దరం లేచాం చీకట్లో నాకు దారేం కనబడటంలేదు అయినా శ్రీకాంత్ అలవాటున్నవాడిలా చకచకా నడుస్తున్నాడు - అతని చేయి పట్టుకుని నేను అడుగులు వేస్తున్నాను

* * *

మరునాడు

ఉదయంనుంచి వాతావరణమంతా ముసురు ముసురుగా వుంది

కాసేపటికి వర్షంకూడా రాసాగింది దానికి తోడు ప్రభంజనంలా పెనుగాలి కూడా సాగింది

పాకల్లోంచి బయటకు రావటానికి వీల్లేదు ఎక్కడినుంచో పెద్దపెద్ద శబ్దాలు విపరీత వేగంతో గాలి, వాన

"అమ్మో! ఎంత పెద్ద తుఫానో" అంటూ వరదరాజు ఆ వాయువేగంలో అలానే అవస్థపడుతూ ఆవుల్ని ఓ పాకలో త్రాళ్ళతో గట్టిగా కట్టేశాడు బయటేం జరుగుతున్నదో తెలీటంలేదు శ్రీకాంత్, నేను విశ్వందగ్గర కూర్చుండిపోయాం

విశ్వం పరిస్థితి యివాళేం బాగుండలేదు ఓసారి కళ్ళు విప్పి "ఇదంతా ఏమిటి?" అన్నాడు నీరసంగా

"పెనుతుపాను" అన్నాడు శ్రీకాంత్

"సృష్టి ముగింపుకు వచ్చిందా?"

ఏం చెయ్యాలి? ఇక్కడికి వచ్చి ఇంత చిత్రంగా ఎలా ఇరుక్కుపోయామో నాకూ అర్థంకావటంలేదు

గాలి వేగం యింకా ఎక్కువై పోతోంది పాకలు ఆ బలానికి ఊగిపోతున్నాయి కాసేపటికి ఎగిరిపోతాయేమో అనిపిస్తోంది

సాయంత్రం నాలుగున్నరా—అయిదయి వుంటుంది

శ్రీకాంత్ నా ముఖంలోకి చూశాడు నేనూ అదే సమయానికి అతనివంక చూశాను అతని ముఖంలో ఏ భావమూ లేదు కాని యీ జరుగుతున్నదానికి అతను

చాలా బాధపడుతున్నట్లు కనబడింది

ఉన్నట్లుండి కాళ్ళకేదో చల్లగా తగిలింది క్రిందకి చూశాను పాకంతా పాదాలు తడిసే మేర నీళ్ళు

"శ్రీకాంత్! నీళ్ళు" అన్నాను కంగారుగా

అతనూ అప్పటికే గమనించాడు "ఎక్కడినుంచి వస్తున్నాయి యీ నీళ్ళు?" అన్నట్లు చుట్టూ కలయజూశాడు

చూస్తూ చూస్తూండగానే నీటిమట్టం క్షణాలమీద పెరిగిపోతున్నది

వరదరాజు పరుగు పరుగున వచ్చాడు చాలా గాభరాగా వున్నాడు

"ఉప్పెన వస్తోంది కాసేపట్లో ఇదంతా మునిగిపోయేటట్లుంది రండి. అందరం అటక ఎక్కేద్దాం"

మధ్యనున్న పెద్ద పాకలోవుంది అటక పైకప్పు దానికి యింకో గజం ఎత్తున వుంది వరదరాజు ఓ నిచ్చెన తీసుకొచ్చి అటకమీదికి వేశాడు ఆశ్రమంలో వున్న మిగతా రోగులు, వాళ్ళ బంధువులూ—మొత్తం పది పన్నెండుమంది దాకా అక్కడ గుమిగూడారు వరదరాజు ఒక్కొక్కర్నీ పైకి యెక్కించే ప్రయత్నం చేస్తున్నాడు

అప్పటికే నీళ్ళు విశ్వం మంచందాకా వచ్చేశాయి

"శ్రీకాంత్!" అని కేకపెట్టాడు

శ్రీకాంత్ దగ్గరకు వచ్చి పరిస్థితి గమనించి "భయంలేదు సునీత!" అంటూ విశ్వంమీదకు వొంగి అంత మనిషినీ చేతులమీద ఎత్తుకుని తర్వాత భుజంమీద వేసుకున్నాడు అలాగే మధ్యపాకలోకి వెళ్ళాడు

నీళ్ళు నడుము లోతుకు వచ్చేశాయి మనిషిని తోసేస్తున్నాయి నిలద్రొక్కుకోవటం కష్టంగా వుంది

అప్పటికే చాలామంది అటక యెక్కేశారు అరుస్తున్నారు కేకలు పెడుతున్నారు

"సునీత! ముందు నువ్వెక్కు"

"విశ్వం!"

"పర్వాలేదు త్వరగా ఎక్కు"


నిచ్చెన మీదుగా ఒక్కొక్క మెట్టూ ఎక్కి పైకి వచ్చేశాను

అక్కడ్నుంచి క్రిందకి చూస్తే ఆ దృశ్యం కలా నిజమా అన్నట్లు వుంది అప్పటికి నీళ్ల శ్రీకాంత్ ఛాతీవరకూ వచ్చేశాయి విశ్వాన్ని ఒకచేత్తో భుజంమీద వేసుకొని ఒక్కొక్క మెట్టూ ఎక్కుతున్నాడు

విశ్వం క్రిందకి జారిపోతున్నాడు

"లాభంలేదు శ్రీకాంత్! నన్నొదిలెయ్"

ఇంకోసారి జారబోయాడు క్రిందనుంచి వరదరాజు పట్టుకున్నాడు అలా పట్టుకునే యిద్దరూ పైకెక్కుతున్నారు వాళ్ళతోబాటు నీళ్ళూ పైకి వచ్చేస్తున్నాయి



నా గుండె గబగబ కొట్టుకుంటున్నది

రాను రానూ నీటివేగం యెక్కువవుతున్నది నిచ్చెనకు సగందాకా ఎక్కినా వరదరాజు మెడల వరకూ వచ్చింది పరిస్థితి గమనించి శ్రీకాంత్ త్వరత్వరగా ఎక్కటానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంకో రెండడుగులు నేను క్రిందకి వొంగి చెయ్యి జాపితే అందేలా వున్నారు ఇంకో అడుగు ముందుకి వొంగి విశ్వం బుజాలు పట్టుకున్నాను నా ప్రక్కన యింకెవరో సాయంపట్టారు అంతా కలిపి విశ్వాన్ని పైకి లాగుతున్నాము

లోపలకు ప్రవాహం ఒక్కసారి దూకినట్లు చప్పుడు క్రిందనుంచి ఏదో కేక వినపడింది విశ్వం పూర్తిగా పైకి వచ్చేశాడు పడుకోబెట్టటానికి చోటులేదు కూర్చునివుండేలా చేసి అప్పుడే పైకి వచ్చిన శ్రీకాంత్ నేను ఇరువైపులా పట్టుకున్నాం అప్పుడు గుర్తు వచ్చింది యిందాకటి కేక గురించి ఏమయింది— వరదరాజుకు?

క్రిందకి చూశాను వరదరాజు కనిపించలేదు

"వరదరాజు " అన్నాను వొణికే గొంతుతో

"నీళ్ళలో కొట్టుకుపోయాడు" అన్నాడు శ్రీకాంత్

తలమీద యెవరో మోదినట్లయింది మెదడు బండబారిపోతోంది

కొన్ని క్షణాలైనా గడవలేదు

కాళ్ళకు చల్లగా తగిలింది

"శ్రీకాంత్! నీళ్ళు అటకమీదకు వచ్చేస్తున్నాయి" అన్నాను కంగారుగా

పైన వున్నవాళ్ళంతా గగ్గోలు పడుతున్నారు ఏం చెయ్యాలో తెలియక

ఒకళ్ళకి ఒకళ్ళు దగ్గరగా జరుగుతున్నారు భయవిహ్వాలులైన వాళ్ళు మాటరాక చేష్ట లుడిగి వుండిపోతున్నారు

నీళ్ళు పైకి బాగా వచ్చేస్తున్నాయి

ఏదో చెయ్యాలి. ఏదో చేసెయ్యాలి

శ్రీకాంత్ చేతులు పైకెత్తి పై కప్పును బలంగా పొడుస్తూ రంధ్రం చెయ్యటానికి ప్రయత్నిస్తున్నాడు అతని భావం కనిపెట్టి మిగతావాళ్ళుకూడా గబగబ అలా చెయ్యసాగారు ఆ తాటాకుల మధ్య. దూలాల మధ్య మనిషి పట్టేంత జాగా ఏర్పడింది త్వరత్వరగా అందరూ పైకి ఎక్కి పోతున్నారు పైన పైశాచికవేగంతో గాలి కొట్టుకుపోకుండా ఆ దూలాలను పట్టుకుని కరుచుకుని నిలద్రొక్కుకుంటున్నారు శ్రీకాంత్, నేను కలపి కష్టంమీద విశ్వాన్ని పైకి చేర్చాము

ఇంకా వెల్తురుగానే వుంది విశ్వాన్ని పట్టుకునివుండే చుట్టూ చూశాను సృష్టి అంతా నీటి దుప్పటి పరిచినట్లు ఎటు చూపినా జలమయం ఎంతో ఎత్తుగా వుండే చెట్లు ముప్పాతిక భాగం నీటిలో మునిగి చాలా చిన్నవై పోయినట్లు కనిపించాయి వేగానికి ఎగిరిపోతామేమో నన్నంత వుధృతంగా వున్నది గాలి

"సునీతీ! జాగ్రత్త" అని శ్రీకాంత్ హెచ్చరిస్తున్నాడు

ఇంతలో మేమంతా ఊగిపోతున్నట్లనిపించింది మొదట నాకేం అర్థంకాలేదు కింద ఒక్కసారి ఏదో కంపన తర్వాత పెద్ద చప్పుడు మేమంతా కదలిపోతున్నాం పై కప్పంతా కదిలి ప్రవాహవేగంతో వెళ్ళిపోతున్నది

"శ్రీకాంత్! మనం కొట్టుకుపోతున్నాం" అని కేకపెట్టాను

"సునీతీ! విశ్వాన్ని నేను పట్టుకుంటాను నువ్వు జాగ్రత్త" శ్రీకాంత్ గట్టిగా అన్నాడు నేను ఎగిరిపోకుండా వుండడానికి అంతకంటే మార్గంలేదు విశ్వాన్ని వొదిలి రెండు చేతుల్తో పెద్ద దూలాన్ని గట్టిగా పట్టుకున్నాను

శ్రీకాంత్ ఒకచేత్తో విశ్వాన్ని వొదిలి పట్టుకుని ఒకచేత్తో తాను జారిపోకుండా చూసుకుంటున్నాడు

కొంతసేపటికి పై కప్పులోని భాగాలన్నీ దేనికవి విడివడి దానిమీదవున్న మనుషులు వేరుపడిపోవటం మొదలుపెట్టారు ప్రాణభయంతో చేతికందిన తాటాకునైనా పట్టుకుని ఏదో చెయ్యాలని ప్రయత్నిస్తున్నారు ఒక్కరొక్కరుగా పట్టుతప్పి క్రింద పడిపోవటం, నీళ్ళలో పడి కొట్టుకుపోవటం కళ్ళారా చూశాను

పెద్ద దూలంమీద శ్రీకాంత్! విశ్వం, నేను మిగిలాం

"శ్రీకాంత్! లాభంలేదు నన్ను వొదిలెయ్యి సునీతిని కాపాడు" విశ్వం నూతిలోంచి మాట్లాడినట్లు అన్నాడు

శ్రీకాంత్ అలసిపోతున్నట్లు గమనించాను

"విశ్వం! నువ్వు నా ప్రాణం నిన్ను నేను "

"ఏం చేస్తావు శ్రీకాంత్ యీ పరిస్థితుల్లో నువ్వు "

ముగ్గురం ప్రవాహవేగంలో అలా కొట్టుకుపోతూనే వున్నాం చెవులు చిల్లులు పడేలా మధ్యమధ్య ఏవో శబ్దాలు నేను రెండు చేతుల్తో దూలాన్ని గట్టిగా పట్టుకుని వున్నాను నా చేతుల్లో శక్తి రానురానూ సన్నగిల్లిపోతున్నది

ఉన్నట్లుండి ఏదో ప్రళయంలా విరుచుకుపడి మహావేగంతో ఒక్క తోపు తోసినట్లయింది దూలం తిరగబడిపోతున్నది చేతులు జారిపోతున్నాయి దాంతోబాటు నేనూ తిరగబడిపోతున్నాను నా తలమీద బరువుగా నీళ్ళు మళ్ళీ కాస్త ఊపిరి వచ్చినట్లు యింతలోనే ఊరట చేతులు మాత్రం వదల్లేదు.

ఎక్కడినుంచో అన్నట్లు మాటలు

"శ్రీకాంత్! యిహ నన్ను కాపాడలేవు వొదిలెయ్యి"

"విశ్వం! చిన్నతనంలో యీ నీటి నుంచే నువ్వు నన్ను రక్షించావు నిన్ను "

నీరు తోసేస్తున్నది

" శ్రీ కాం త్ సునీతిని కాపా "

"విశ్వం! విశ్వం!"

"శ్రీ కాం "

ఏదో జరిగిపోయింది నాకు కళ్ళు చీకట్లు క్రమ్ముతున్నాయి చేతులు జారిపోతున్నాయి

ఏదో చెయ్యి నన్ను బలంగా పట్టుకున్నది "సునీతీ! భయపడకు చేతులు వొదలకేం"

నాకేం తెలియటంలేదు ఏం జరుగుతున్నది? ఇది సృష్టికి అంతమా? ఇలా ఎంతదూరం కొట్టుకుపోతాం'

ఉన్నట్లుండి దూలం ఏదో అడ్డుతగిలినట్లు పెద్దగా అదిరి ఆగిపోయింది

"సునీతీ! చెట్టు రా దానిమీదకు వెడదాం"

ఆ పరిస్థితిలో అంతశక్తి ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు అదేం చెట్టో తెలీదు శ్రీకాంత్ సాయంతో ఆ కొమ్మలమీదకి ఎగబ్రాకాను

ఎంత ఎత్తున వున్నామో తెలీదు

కొమ్మలమీద అతన్ని గట్టిగా కరుచుకుని వుండిపోయాను నేను పడిపోకుండా పదిలంగా పొదివిపట్టుకున్నాడు నేను వొణికిపోతున్నాను నాలో నేను ఏడ్చేస్తున్నాను శక్తి సన్నగిల్లిపోతోంది కళ్ళు మూతలు పడిపోతున్నాయి

26

కళ్ళు తెరిపినపడేసరికి నా తల శ్రీకాంత్ వొడిలో వున్నట్లు గమనించాను అతని చెయ్యి నా పాలభాగం నిమురుతోంది

"ఇంకా వెల్తురుగానే వుంది వర్షం పడటంలేదు "టైమెంతయింది?" అను

కుంటూ 'శ్రీకాంత్!' అని పిలుస్తూ లేవబోయాను

"జాగ్రత్త సునీతీ!"

మెల్లగా లేచి కూర్చున్నాను

మేమింకా చెట్టుకొమ్మలమీదే వున్నాము అదో పెద్ద మఱ్ఱిచెట్టు గాలి తాకిడికి గావును చాలావరకూ వొంగిపోయింది

ఆ నీరంతా ఏమయిపోయిందో! క్రిందకి తల వొంచిచూస్తే పాదాలు తడిపే లోతున మాత్రం నీళ్ళు కనిపించాయి

"ఇక్కడ మనం ఎంతసేపు వున్నాం?" అన్నాను బలహీనంగా

"రాత్రి గడిచిపోయి తెల్లవారింది మనం మరునాడులో వున్నాం సునీతీ!"

"అంతసేపు గడిచిందా?"

విశ్వం గుర్తువచ్చాడు కళ్ళలో నీళ్ళు తిరిగాయి అతను జలప్రళయంలోకి జారిపోయే దృశ్యాన్ని జ్ఞప్తిచేసుకుంటూ కొంతసేపు స్తబ్ధుగా కూర్చుండిపోయాను

"సునీతీ!"

"ఊఁ"

"ఏమిటి ఆలోచిస్తున్నావు?"

"ఏమీ లేదు శ్రీకాంత్ క్రిందకి దిగుదాం పద"

"దిగగలవా?"

తల ఊపాను

అతని సాయంతో క్రిందకి దిగి వచ్చాను తల భరించనలవిగాని నొప్పిగా వుంది ఒక్కోసారి వున్నట్లుండి విసిరేస్తున్నట్లు గిర్రున తిరుగుతోంది-బలవంతాన నిగ్రహించుకుంటున్నాను చెప్పలేనంత నీరసంగా వుంది

చుట్టూ చూశాను ప్రకృతి అంతా శూన్యంలా గోచరించింది

"మహావిలయం జరిగిపోయింది సునీతీ!"

"శ్రీకాంత్! అలా నడుద్దాం పద"

నేలంతా బురదమయంగా వుండటంచేత అడుగుపడటం చాలా కష్టంగా వుంది ముందుకు నడవటానికి అతనిచెయ్యి ఆసరా చేసుకోవల్సి వచ్చింది

నిన్న చూసిన ఊరెక్కడుందో యివేళ కనీసం ఆనవాలయినాలేదు మేమసలు ఆశ్రమం వున్న చోటుకు ఎంతదూరంలో వున్నామో తెలీదు ఒకచోట ఓ రోలుంది అంటే నిన్న సాయంత్రంవరకూ అక్కడో ఇల్లు వుండివుండాలన్నమాట

ఉన్నట్లుండి కెవ్వున కేకపెట్టాను

"ఏమిటి సునీతీ!"

అతన్ని గట్టిగా పట్టుకుని ఓ ముళ్ళపొదకు చిక్కుకుని వున్న మానవదేహం చూపించాను

"సునీతీ! దగ్గరకెళ్ళి చూద్దాం పద"



అటుకేసి వెళ్ళాం

ఓ స్త్రీ మృతకళేబరం వొంటిన బట్టలేవు శరీరమంతా చీరుకుపోయి భీభత్సంగా వుంది

"పద సునీతీ!"

మరో యిరవై గజాలు గడిసేసరికి యింకో రెండుమూడు శవాలు కనిపించాయి

"ఈ చుట్టుప్రక్కల కొన్ని వందల గ్రామాలు మునిగిపోయివుంటాయి సునీతీ, ఈ లెక్కన కొన్ని వేలమందయినా చనిపోయివుండాలి"

"మనం యిక్కడెక్కడున్నాం?"

"తెలీదు ద్వారకకు నాలుగయిదు మైళ్ళదూరంలోనైనా వుండివుండాలి"

ముందుకు పోతున్నకొద్దీ యింకా శవాలు కనిపించాయి అంతేగాక ఆవులవీ, గేదెలవీ—ఎన్నో జంతువుల మృతకళేబరాలు గోచరించాయి

ఆ నీళ్ళలో నడుస్తోంటే ముళ్ళు గ్రుచ్చుకునీ, పదునైన రాళ్ళు గ్రుచ్చుకునీ మా పాదాలు కసుక్కున తెగిపోయి రక్తాలు చిమ్ముతున్నాయి ఒకవైపు బడలిక, రెండోవైపు ఎటూ పాలిపోనిస్థితి

"ఏమండీ! ఏమండీ"

ఎవరిదో సన్ననిస్వరం ఉలికిపడి ఆ గొంతు వినవచ్చినవైపు చూశాము ఓ చెట్టుమీద ఓ యువతి కూర్చునివుంది నగ్నంగావుంది బహుశా మనుషులెవరూ కనబడకపోవటంవల్ల యింతవరకూ దిక్కడచ్చిపోయినట్లుంది మమ్మల్ని చూడగానే, ధైర్యంవచ్చి మెల్లిగా దిగివచ్చింది

ఆ అమ్మాయికి ఓ యిరవై ఏళ్ళుంటాయి భయంతో, నీరసంతో పాలిపోయి ఎలాగోవుంది శ్రీకాంత్ తన చొక్కాతీసి ఆమెను తొడుక్కోమని యిచ్చాడు

కాసేపు బుజ్జగించినమీదట ఆమే తన కథచెప్పింది భర్తా, ఇద్దరు పిల్లలూ,

మద్యపానంతో

ఎన్నో కుటుంబాలు

చితికిపోయాయి

మీ కుటుంబ

శ్రేయస్సుకోసం

మద్యము

మానండి

davp 77/254

తనూ—ఉప్పెన మొదలయేసరికి ప్రాణాలు రక్షించుకుందామని పరిగెత్తారట. చెట్టును అందుకోబోయేలోపలే భర్తా, పిల్లలూ ఉప్పెనలో కొట్టుకుపోయారుట తను యింకో దిక్కుగా పరిగెత్తింది ఓ ముళ్ళకంచెకు చీరె చిక్కుకుని అడ్డేస్తే బట్టలు విప్పేసింది ప్రవాహంలో కొట్టుకుపోతూండగా ఓ కొయ్యదుంగ తగిలితే అది ఆసరాచేసుకుని కొంతదూరం సాగింది ఇంతలో యీ చెట్టు అడ్డుపడితే, పట్టుకుని కొమ్మలమీదకు వచ్చింది

వలవల ఏడుస్తూ "నా భర్తా, పిల్లలూపోయారు ఇహ నేనెట్లా బ్రతికేదయ్యా" అని కుప్పకూలిపోయింది

నిట్టూర్పు మినహా చేసేదేముంది?

ముందుకు పోయినకొద్దీ బ్రతికి బయటపడ్డవాళ్ళు ఒక్కరొక్కరుగా యిరవై మందిదాకా బయటపడ్డారు తలిదండ్రుల్ని పోగొట్టుకున్న పిల్లలు, పిల్లల్ని పోగొట్టుకున్న తలిదండ్రులు, భర్తల్ని, సమస్తాన్ని పోగొట్టుకున్న భార్యలు, మొత్తం కుటుంబాన్ని పోగొట్టుకున్న మొగవాళ్ళు—యిలా ఎన్నో హృదయ విదారక గాథలు, ఒక్కొక్క కథా ఒక చరిత్ర

అక్కడ్నుంచి ఎలా బయటపడాలో ఎవరికి బోధపడలేదు అసలు ఎక్కడ వున్నామో తెలియటంలేదు బయటకు దారు లెలావున్నాయో ఎటువెళ్ళాలో అగమ్య గోచరంగావుంది పడిపోయిన వృక్షాలతో, నీటితో నిండిపోయిన పొలాలతో అంతా గందరగోళంగావుంది ఇప్పుడప్పుడే బయటనుంచి ఏ సహాయమూ అందే సూచనలు కూడా కానరావటంలేదు

మండే మనసులతో, కాలే కడుపులతో, చెడిన మెదడులతో అంతా పిచ్చెక్కినట్లు తిరుగుతున్నారు కొంతమంది కదల్లేనిస్థితిలో వున్నచోటనే కూర్చుండిపోతున్నారు

మిగతా ప్రపంచంనుంచి విడివడినట్లయింది

మధ్యాహ్నందాకా గడిచినా దారీతెన్నూ తోచలేదు.

దాహంతో నాలిక పీక్కుపోతున్నది? వంట్లో శక్తి నశిస్తున్నది.

కాలు కదిపితే శవాలు

చుట్టూచూస్తే దిగాలుపడివున్న జీవచ్ఛవాలు

సాయంత్రంకూడా గడిచిపోతున్నది

శ్రీకాంత్, నేను ఓ చెట్టుక్రింద ఆ బురదలోనే కూర్చున్నాము—నిలబడే ఓపికలేక

ఉన్నట్లుండి శ్రీకాంత్ ముఖం వివర్ణంగా అయింది అంతలోనే భళ్ళున డోక్కున్నాడు

"శ్రీకాంత్! ఏమయింది?" అన్నాను ఆదుర్దాగా

"ఏమిటోగావుంది సునీతీ! కడుపులో త్రిప్పుతుంది "

కాగితాల సమాధుల్లోనుంచి

పదం నదులను భుజాన వేసుకుని పొలాల్లోకి
మట్టిలో నీ కోసం నీ రేపటిజీవితం నిక్షిప్తమైవుంది
త్రవ్వి ఏరుకో బ్రతుకులను—
గుప్పిళ్ళతో నక్షత్రాలను దానం చేస్తున్నాను
మెదళ్ళలో నిప్పు మొలకలను నాటుకోండి ఎవరికివారు
నీ నరాల్లో కోటి వోల్టుల విద్యుత్తుంది
దాంతో నువ్వు విప్పే పంజా సూర్యునిలా వెలుగుతుంది మంటలతో
మనిషీ నీ విశ్వరూపాన్ని చూపించు
ఈ దేవతలు, ఈ ప్రపంచం, ఈ విశ్వాంతరగోళాలు
అన్నీ నీనుండే ప్రవహిస్తున్నాయి
నీ చుట్టూ భ్రమించే మానవతాక్షేత్రంలో
మోళ్ళు చివుళ్ళ చేతులతో వసంతాలను పూస్తాయి
సామాన్యుడా నిన్ను ఈ యితిహాసాలు పురాణ ప్రబంధాలు సమాధిచేశాయి
కాగితాల సంకెళ్ళనుండి విముక్తుడవై రా
జనన మరణ ధృవాల నడుమ సాగే నీ ప్రయాణం
నువ్వు యీ దేశానికి మిగిల్చిపోవాల్సిన ఓ మధురస్మృతి
ఒంటరిగానే మహాప్రస్థానంలోకి ప్రవేశించి
నడచి నడచి వెనుదిరిగి చూచుకో
బిందువువై నువ్వు సింధువునే లాక్కొంటుంటావు—

—రామా చంద్రమౌళి

మరో పావుగంట గడిచేలోగా యింకో రెండు వాంతులు అయిపోయినాయి

అతన్నిచూస్తే భయమేసింది కళ్ళలో జీవకళ నశించినట్లు కాంతిహీనంగా వున్నాయి

"నీరసంగావుంది సునీతీ! కూర్చోలేకుండా వున్నాను"

"ఇలారా శ్రీకాంత్! నా వాడిలో పడుకో"

శ్రీకాంత్ ముందుకుజరిగి నా వళ్ళో తలవాల్చి కళ్ల మూసుకుని పడుకున్నాడు

చలిగాలి విపరీతంగా వీస్తున్నది అతని వొంటికి చొక్కా అయినాలేదు చలికి తట్టుకోలేక గజగజమని వొణికిపోతున్నాడు నా పమిటతీసి అతని చుట్టూకప్పాను

"శ్రీకాంత్! ఎలావుంది?"

"తెలియటంలేదు సునీతీ! నేనేమిటో అయిపోతున్నాను"

కాసేపటికి చీకటికూడా పడింది

ఎంత గాఢతిమిరం! అబ్బ! ఎంత భయంకరంగావుంది' ఈ చీకటినే రెండు రోజులక్రితం నేను ప్రేమించాను—అదీ యీ వ్యక్తి సాంగత్యంలోనే

ఆ శూన్యంలాంటి చీకటిలో, సృష్టి అంచున కూర్చున్నట్లు ఊహే తప్ప కన్ను పొడుచుకున్నా ఏమీ కానరావటంలేదు

అతనికి మరో రెండు మూడు వాంతులయిపోయినాయి

"శ్రీకాంత్! శ్రీకాంత్'!"

"ఊ"

"ఎలావుంది?"

"బా గా నే వుంది సునీతీ "

అతనివళ్ళు చల్లగా అయిపోతోంది. ఏం జరుగుతున్నదో నాకర్థమవుతున్నది.

"సు నీ తీ "

"ఏమిటి శ్రీకాంత్"

"ఒక ప్రశ్న అడిగేదా ?"

అతని జుట్టులోకి వ్రేళ్ళుపోనిచ్చి దువ్వుతూ "అడుగు శ్రీకాంత్" అన్నాను.

"మని షి కి ఏంకావాలో చెప్పు"

"తృప్తి"

"ఉహూ తో డు"

నేనేం మాట్లాడలేకపోయాను

"అవును సునీతీ ఆ తోడు లేక పోతే మనిషి జీవితం వ్యర్థం నాకు లేదు నీకు లేకుండా పోతోంది

"సునీ తీ నీ కిప్పుడు ఓ తోడు వుండాలి చుట్టూ వేలాది దుఃఖార్తులు నువ్వు బ్రతికితే నీచుట్టూ అభాగ్యులు నీ చుట్టూ నీలాంటి ఎన్నో జీవిత చరిత్రలు వాళ్ళ ఉద్ధరణే నీ లక్ష్యంగా ఆ ఆశయమే నీ తోడుగా చేసుకో సునీతీ నే పో తు న్నా"


"శ్రీకాంత్! శ్రీకాంత్!" అని వెర్రిగా అరిచాను అతని శరీరాన్ని ఆబగా తడిమాను చల్లగా, మరింత చల్లగా అయిపోతోంది ఆ తర్వాత అతన్లో చలనంలేదు

* * *

ఈ వొంటరితనం, ఈ ఆశ్రమంలాంటి పూరిల్లు, గతం గుర్తురాకుండా నిరంతరం ఆతనాదేశించినట్లుగా ఏవో కార్యకలాపాలు ఎప్పుడూ చిరునవ్వు— నిజంగా యిదేనా జీవితం? అవును ఇదే నా జీవితం

[స మా ప్తం]

శ్రీశ్రీ నిర్వహించు పదబంధ ప్రహేళిక



ఆధారాలు ఏప్రిల్ '78

అడ్డం

1 కృత్యాది
4 కావ్యనాయిక
7 ఉపనిషత్సారం అంటారు
8 ఉన్నకాకి అయితే అప్రయోజకుడు
10 కట్టడానికి వయసు తక్కువ
11 తిరగబడ్డ కథానాయిక (రచన వెంకట పార్వతీశ్వర కవులు)
13 ఎవరిని? (తిక్కన గారన్నట్టు)
14 మాటలాడి (రాయలవారిపద్యంనుంచి)
15 గుడ్డికానిగుడ్డి
16 చిరనివాసం
18 ఇంగ్లీషులో వ్యవహారం తెలుగులో నిర్వహించు
21 బహువచనంలో ధాన్యవిశేషం
22 తరంగ సంసారం ఒక దిక్పాలుడి ఊరు
24 సూర్యుడివీ, చంద్రుడువీ
25 బెస్తకాదు, పిట్ట

నిలువు

1 ఎందుకీ కాకి అరుపులు
2 మరో లోకపు నాట్యతార
3 కెరటము
4 ఇది నా గీతి
5 ఇతనిదే పైచేయి
6 ఆఖరి ఆశ్రమంలో వుంటుంది
9 అంత శ్శత్రువు లిద్దరు
10 7లో ఒక శ్లోకం మొదలు
12 గింజుకుని నచ్చిపోరా, గుమ్మం ముందు
15 కృష్ణుడు 7 బోధించిందెవరికి?
17 కిరివచియించినదానికి మొదటి తిరుగుదే తుది
19 బయల్దేరు ఖరీదులు
20 భవభూతి పృధ్వి
22 రాగాని కిరువైపులా పాతనాణెం
23 తెనాలి రామకధలో వ్యభిచారం

మార్చి పదబంధ ప్రహేళికకు సమాధానం

అడ్డం 1 సత్యభామ, 4 అంబత్తూరు, 7 గంజాయిచెట్టు, 8 లింగి, 10 మూస, 11 తరిమి, 13 మడతి, 14 రేజరే, 15 విమానం 16 వాగుర, 18 నోరి, 21 లేగ, 22 శతావధాని, 24 నివేదిక 25 తలుపులు

నిలువు 1 సకిలింత, 2 భాగం, 3 మజాలు, 4 అంచెలు, 5 బట్టు, 6 రురుసతి, 9 గిరికుమారి, 10 మూడడుగులే, 12 భజన, 15 వినోదిని, 17 రగడలు, 19 పతాకం, 20 విధాత, 22 శది, 23 నిలు

నిబంధనలు మామూలే!

ఆల్ కరెక్ట్ ఎంట్రీకి బహుమతి: రు 50/-

మార్చి పదబంధ ప్రహేళిక విజేతలు

1 ఎమ్ ఎస్ లక్ష్మి, బొబ్బిలి 2 హైదరాబాదునుంచి జి విద్యాసాగర్, పి మహాలక్ష్మి, డి అప్పలరాజు, కె గిరిధర్, జె వి సుబ్బలక్ష్మి, ఎమ్ శివ ప్రసాదరావు ఎస్ సూర్యమణి, ఆర్ సుధాదేవి 3 కె ప్రసాదరావు, జె కె పూర్, 4 కె వడియాలరెడ్డి, కణేకల్లు 5 ఐ వెంకటేశ్వర్లు, కర్నూలు 6 భోగరాజుమణి, లక్కవరం 7 మద్రాసునుంచి బి వి వి ఆర్ సుబ్బారావు, ఎ, రామచంద్రన్, వి గోపాలకృష్ణ 8 నెల్లూరునుంచి వి భానుమతి, ఐ వి రఘురామమూర్తి కె వి నరసింహమూర్తి, సునేబెడ 9 శ్రీకాకుళంనుంచి బి బి ఆర్ కృష్ణమూర్తి, పి హెచ్ లలిత 11 ఎం వి కె జగన్నాధాచార్యులు, సికిందరాబాదు 12 కె చిన్నారావు, తెనాలి 13 పి అన్నపూర్ణారావు, విజయనగరం 14 ఎన్ ప్రసాద్, విశాఖపట్నం వీరందరికీ జ్యోతి ఏప్రిల్ '78 సంచిక పంపిస్తున్నాము

"గాసిప్ కోలమ్"

చాలా బాగా ఆకర్షించింది ఆ వార్త!

ఆ వారం పత్రికలలో ముఖ్యంగా సినీమా పత్రికలలో మెయిన్ హెడ్డింగ్‌గా వేసేరు ఆ వార్త!

"ప్రముఖ నటుడు 'కళశ్రీ', ప్రముఖ గాయకుడు 'గానశ్రీ'ల మధ్య యుద్ధం" అనే పేరుతో ప్రచురించేరా వార్తని. వెంటనే ఆ పత్రికని కొనేసేను. రెండురూపాయిలిచ్చి 'కళశ్రీ' అభిమానిని నేను మావూర్లో కళశ్రీ అభిమాన సంఘానికి ఆనరరీ ప్రెసిడెంట్‌ని కూడా! చిన్నసైజు గాయకుణ్నవటం చేత, సహజంగా 'గానశ్రీ' అభిమానిని! గానశ్రీ గాత్రమాధుర్యం నాకు యిష్టమైన వాటిలో ఒకటి!

చాలా ఆత్రంగా, ఒక్కబిగిని చదివేనా వార్తని, చివరివరకూ!

'నటశ్రీ' యింత పేరు ప్రఖ్యాతులు పొందడానికి తన గాత్రం ముఖ్యమనీ అటువంటిది యీనాడు 'నటశ్రీ' గాయకులను అలక్ష్యంచేస్తూ, ప్రకటనలివ్వటం తప్పనీ 'గానశ్రీ' ఆరోపణ! కేవలం తన నటనా సామర్థ్యంతో తనకెంతో పేరువచ్చిందనీ, తన సామర్థ్యాన్ని, ఇంకెవరో తమ గొప్పగా చాటుకోవటం అసమంజసం అనీ 'నటశ్రీ' వాదన

ఆఫీసులో ఇంటా, బయట ఎక్కడా యిదే వాదన! 'ఏమిటవుతుంది దీని ఫలితం' అని ఎవరో అన్నారు యింకో పత్రికలో యింకా ఎక్కువ వ్రాసేరనీ, అదీకొన్నాను

సుమారు రెండునెలలు పత్రికలలో ప్రముఖ వార్త అయి కూచుంది వాళ్ళిద్దరి మధ్య యుద్ధం! 'గానశ్రీ' యింకముందు తన ఏ చిత్రంలోనూ, తనకి గాత్రధారణ చెయ్యడూ, అని 'నటశ్రీ' హామీయిస్తే, తను యికపై 'నటశ్రీ'కి గొంతు ఎరువివ్వనని 'గానశ్రీ' శపథం చేసేడు

ఈ రెండునెలలూ వివిధ వార పత్రికలూ, మాస పత్రికలూ, ఆ వార్తవున్న ప్రతీ పత్రికా కొని చదివేను అత్యంతాసక్తితో!

మరో రెండునెలలు గడిచేయ్!

'గానశ్రీ' 'నటశ్రీ'కి యింకా ఎన్నో చిత్రాల పాటలకి గాత్రధారణ చేస్తూనే వున్నాడు 'నటశ్రీ' ఈమధ్యనే ఓ ఫాన్స్ ఎసోసియేషన్ తాలుకా, 'గానశ్రీ' సన్మాన సభలో 'గా న శ్రీ' సినిమారంగానికి చేస్తున్న సేవను కొనియాడేడు

ఓ ప్రముఖ పత్రిక సేకరించిన సమాచారం ప్రకారం, రెండు నెలలుపాటు వాళ్ళ 'గాసిప్'ని ప్రచురించిన పత్రికల సర్క్యులేషన్ సుమారు యాభై శాతం పెరిగిందట! 'గానశ్రీ'కి 'నటశ్రీ కి పాపులారిటీ హెచ్చింది

నాకుమాత్రం ఆ రెండునెలల పత్రికల ఖర్చు సుమారు యాభై రూపాయలయింది, అది లోటు బడ్జెట్‌లో అప్పుగా మిగిలింది

—ఆరెస్‌డబల్యూ

పలురంగాలలో ఆంధ్ర ప్రముఖులు


ఆడిటింగ్‌లో నిపుణులైన శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య ఆ విద్యను లండన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్‌లో అభ్యసించారు. భారతదేశంలో అధిక ప్రచారమూ, ప్రాముఖ్యతా కలిగిన ఆడిటింగ్ సంస్థ బ్రహ్మయ్య అండ్ కో 1932 లో శ్రీ బ్రహ్మయ్యగారిచే స్థాపించబడింది. ఇప్పటికి నాలుగొందలకు పైగా ఆడిటర్స్‌ను తయారుచేసి పదకొండు బ్రాంచిలతో విజయవంతంగా నడుస్తున్న సంస్థ ఇది. నలభై సంవత్సరాలు చార్టర్డ్ ఎకౌంటెంట్‌గా ప్రాక్టీసు చేసి ఇప్పుడు బ్రహ్మయ్య అండ్ కోకు సలహాదారుగా ఉంటున్నారు శ్రీ బ్రహ్మయ్య.

ఆయన హృదయ నైర్మల్యం, ఆలోచనా విధానం, ప్రవర్తనా ఎల్లప్పుడూ ఆయన ధరించే తెల్లని దుస్తులలో ప్రతిఫలిస్తాయి. "నా వృత్తిలో విజయం సాధించేప్రయత్నంలో నేను ఎదుర్కొన్న చిక్కులు నాకు చక్కని పాఠాలు నేర్పాయి" అంటారీయన.

"కష్టించి పనిచేయడమే ఎవరి విజయ రహస్యమైనా, ఆ విజయానికి వన్నె తెచ్చేది మచ్చలేని వ్యక్తిత్వం" అని అభిప్రాయ పడే ఈ ఆడిటర్ విజయమూ సాధించారు. ఆ వ్యక్తిత్వమూ కలిగి ఉన్నారు.

పలు సంస్థలలో డైరక్టర్‌గా. ఎస్.బి.ఐ మద్రాసు శాఖకు ప్రెసిడెంట్‌గా, చార్టర్డ్ ఎకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సంస్థకు అధ్యక్షులుగా, ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ (మద్రాసు)కు అధ్యక్షులుగా పదవులు నిర్వహించారీయన.

'పెరుగుతున్న జనాభా సమస్య కాగితాలపై పరిష్కరించబడదు. జనాభా నరికట్టేందుకు ప్రయత్నాలు యుద్ధ ప్రాతిపదికన జరగాలి—ఆ ప్రయత్నంతో పాటు అన్ని రంగాలా....ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఉత్పత్తులు పెరిగినప్పుడు దేశం సుభిక్షిత మౌతుంది' అని బ్రహ్మయ్య అభిప్రాయ పడుతున్నారు.



శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య

సాంస్కృతిక కార్యకలాపాలపై ఆసక్తిఉన్న శ్రీ బ్రహ్మయ్య మద్రాసులోని 'కళా భారతి' సంస్థకు స్థాపకాధ్యక్షులు.

'ఎవరి దగ్గరా మరో వ్యక్తి గురించిన చెడు మాట్లాడకు' అన్నది యువకులకు శ్రీ బ్రహ్మయ్య సలహా.

పెద్దా చిన్నా - ఉన్నవాడూ-లేనివాడూ అన్న తేడాలు చూపించక పరిచయమైన ప్రతివారితోనూ ఒకేరకమైన సౌహార్ద్రంతో చిరునవ్వుతో సంభాషించే శ్రీ బ్రహ్మయ్యది ఆయనను ఒక్కసారి కలసిన ఎవ్వరైనా ఎప్పుడూ మరువలేని వ్యక్తిత్వం.

—పి. సరళా సూర్యారావు

కొత్త శీర్షిక

అర్థమున్న నమ్మకాలు—1

సాయంసంధ్యవేళ పెరటి తలుపు వేసేదెందుకు?

స్సుడిగాలిలా దూసుకువచ్చింది స్రవంతి

"తాతయ్యా! రాత్రంతా మీరు చెప్పిన విషయాన్ని గురించి ఆలోచించాను కాని నాకేమిటో మీరు చెప్పిన సంగతి నచ్చడం లేదు "

స్రవంతి మాటలు విని ఉలిక్కిపడి తలెత్తాడు తాతయ్య

"నీది మరీ విడ్డూరం తల్లీ! ఎప్పుడొచ్చావో తెలుసుకునే లోపలే ఏమేమో చెప్పేశావు ముందు కూర్చోవమ్మా! ఇలాటి విషయాలను చర్చించడానికి కొంచెం ప్రశాంతమయిన మనస్సుకావాలి"

సరేనని కూర్చుంది స్రవంతి

చుట్ట వెలిగించి మొదలెట్టాడు తాతయ్య- "చూడు స్రవూ! నీకేకాదు, నీలాటి చాలా మందికి యిలాటి విషయాలు నచ్చవు ఎందుకో తెలుసా? వాటిని గురించి మీరు నిమ్మళంగా ఆలోచించరు కనుక నిజానికి ఏ దేశంలో నయినా, ఏ సమాజంలో నయినా కొన్ని కొన్ని అలవాట్లు చోటు చేసుకుంటాయి కాలక్రమాన అవి నమ్మకాలుగా మారిపోయి మనుషుల మనసుల్లో భద్రంగా పదిలబడతాయి తాతయ్య నోట విని తండ్రి నమ్మితే, తండ్రి మాట విని తనయుడు నమ్ముతాడు కాని ఎవరూ వాటి వునికి వెనుకవున్న అర్థాన్ని, సార్థకత్వాన్ని గురించి ఆలోచించరు అదే నా బాధ

మన దేశంలోనే కాదమ్మా! అనేక విదేశాలల్లోగూడా, మనకంటే ఎన్నో లక్షల రెట్లు, కోట్ల రెట్లు వైజ్ఞానికంగా, ఆణవికంగా మరెన్నో విధాల ప్రగతి పథంలో ముందుకు సాగిన దేశాలల్లో గూడా కొన్నికొన్ని నమ్మకాలు యిప్పటికీ అలాగే వుండిపోయాయి వాటిల్లో కొన్ని మూఢనమ్మకా లుండవచ్చు వాటి సంగతి వదిలెయ్యి కాని ఎన్నో ఆరోగ్యవంతమయిన మంచి అలవాట్లున్నాయి మనం వాటిని ఆచరిస్తున్నాంగూడా — అయితే ఎందుకు అని తెలుసుకోకుండానే నేను చెప్పేదల్లా ఒక్కటే ఆ చేసే పనిని కాస్త అర్థం చేసుకుని మరీ చెయ్యమని "

స్రవంతికి అర్థమయింది తాతయ్యకి 'మూడు' వచ్చిందని అందుకే సరిగ్గా పీరం వేసుక్కూర్చుంది

తాతయ్య చుట్టనుసి రాల్చాడు "చూడు స్రవంతీ! ఇప్పటికి గూడా పల్లెల్లో ముఖ్యంగా సంధ్యవేళప్పుడు పెరటి తలుపుల్ని బిగించి, వీధి తలుపులు బాగా తెరిచి మరీ దీపం వెలిగిస్తారు అవునా?"

"అవును తాతయ్యా! అలా చేస్తేనట సంధ్యలక్ష్మి నేరుగా ఇంట్లోకి వస్తుందిట పెరటి తలుపులు తీసి వుంచితే, ముందు ద్వారం నుండి వచ్చిన లక్ష్మి వెనుకద్వారం నుండి మాయమవుతుందట దీన్లో ఏమన్నా లాజిక్కుందా? నువ్వే చెప్పు "

స్రవంతి సవాలుగా చూచింది

"కొంచెం ఆగవమ్మా! లక్ష్మి వస్తుందనీ, వెళ్ళిపోతుందనీ చెప్పారు మన పెద్దలు లక్ష్మిని కోరుకోని వారూ, కాలదన్నేవారూ ఎవరూ వుండరు కనుక కాని

ఆలపాటి

ఆ అలవాటును గురించి కొంచెం లోతుగా ఆలోచిస్తే దాని అంతరార్థం మనకు అవగత మవుతుంది అదే నేను నెత్తీ నోరూ బాది చెపుతున్న సంగతిగూడాను "

"అదేమిటట?"

స్రవంతి ఎదురుప్రశ్న వేసింది

"ఇవ్వాళంటే కరెంటుందిగానీ, వెనుకటి రోజుల్లో మన పల్లెల్లో విద్యుచ్ఛక్తి లేదు స్రవంతీ! ఆ మాటకొస్తే యిప్పటికీ గూడా కరెంటులేని గ్రామాలు కోకొల్లలు మన దేశంలో

పల్లెల్లో చీకటి పడేసరికి, ఇంట్లోని నలుగురూ స్నానమదీ ముగించుకుని కబుర్ల కోసమని యింటి ముంగిట చేరతారు బయటకెళ్ళిన మగవాళ్ళుగూడా పనిపాటలు ముగించుకొని యింటికి తిరిగి వస్తారు అందరూ చేరి ఆనందంగా గడుపుతారు కాసేపు, కదా! మరి అలాటప్పుడు పెరటి తలుపులు తెరచి వుంచారనుకో! తెరచి వున్న ఆ తలుపులగుండా ఓ దొంగ రావచ్చు లేదా ఏదైనా జంతువు రావచ్చు దానివల్ల చిన్నదో పెద్దదో నష్టం వాటిల్లనూ వచ్చు బుడ్డిదీపపు మసక వెలుతురు మాత్రం ప్రసరించే ఆ యింట్లో, లోపల జరిగే సంగతులు బయట కూర్చున్న వారి కంట బడకపోవచ్చు అందుకనే గృహరక్షణకోసమని ముందు జాగ్రత్త దృష్టితో మన పెద్దలు యిలాటి అలవాటు నోదాన్ని అందించి, దాని అసలు అర్థం చెబితే మనవాళ్ళు పాటిస్తారో లేదోనన్న అనుమానంతో దానికొక లక్ష్మీదేవి రాకను అంటగట్టారు ఎక్కడి నుంచో లక్ష్మి రావడం, తిరిగిపోవడంగాదిక్కడ ముఖ్యం ఇంట్లోని లక్ష్మి కాస్తా నష్టంకాకుండా వుండటం "

"నిజమే తాతయ్యా మరి!" అంది స్రవంతి కళ్ళు పెద్దవిచేసి □

మే 1978 లో విడుదల

'సాహసమే జీవితపుబాటరా'

అన్నారొకవి

'సాహసమను జ్యోతిని చేకొనిసాగిపో'

అన్నారు మరోకవి

సాహస గాథలనందిస్తున్నానంటోంది

షా !

షా

సచిత్ర మాసపత్రిక

గౌరవ సంపాదకులు వేమూరి సత్యనారాయణ

షా, సచిత్ర మాసపత్రిక, 8, వరదరాజపేట మెయిన్ రోడ్, మద్రాసు-94

మహిళాజ్యోతి

ఎ వ రు ?

ఎవరు?
ఎవరిక్కడీ చీకట్లో ఏడుస్తోంది?
తమాల వృక్షంలో తల విరబోసుకొని
చీకటికీ చిక్కని కాటుక కాంతినిస్తూ
మౌనంగా రోదిస్తారెందుకు?
నవ్వో ఏడుపో గుర్తించదీలోకం
కారే కన్నీటి బొట్టును విశ్లేషించి
ఎహెచ్‌డీ అక్కర్లేకుండా
థీసెస్ రాయగలవాణ్ణి నేనొక్కణ్ణే
సజీవ విషాదస్రవంతి తుడువలేను
తమస్సును ఊడ్చిపోయ
ఉషస్సును మాడ్చివేయ
ఇక్కడ ఈ కాంతిహీన
గోళంలో నిన్ను బంధించి
విశ్శబ్దాన్ని నీ చుట్టూ సంధించి
సవ్యంగా లోకం సాగుతోందంటున్నారా?
ఓహో నువ్వీదేశపు స్త్రీవా
కరడుకట్టి కారుణ్యాన్ని కప్పురంచేయ
తాటాకులకూ నీతికథలకూ హారతిస్తే
మిగిలిన ద్వాంతి చక్రవక్ర చిహ్నరేఖవా
ఉండు నీకై ఏడుస్తూ
ఈ మనుషుల గుండెలు మండేలా చెస్తా!

(నాదేశపు స్త్రీలకు)

— శైలకుమార్

సినిమా

ఖైదీ 'మంచి'వాడయ్యాడు

శోభన్‌బాబు కథానాయకుడిగా టి కృష్ణ దర్శకత్వంలో తయారై విజయం సాధించిన చిత్రం ఖైదీ బాబాయ్ అదే దర్శకుడు టి. కృష్ణ ఇప్పుడు శోభన్‌బాబు కథానాయకుడిగానే 'మంచి బాబాయ్'ని తీర్చిదిద్దారు. టి. బాబుల్‌నాథ్, జె.లక్ష్మణ రావులు బాలాజీచిత్ర నికేతన్ పతాకం క్రింద నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. చిత్ర, సుధ (ఇద్దరి ముందూ 'జయ' లున్నాయి) సత్యనారాయణ, శ్రీధర్ శరత్‌బాబు వంకాయల కె విజయ నిర్మల రమాప్రభ మొదలైన వారు నటించారీ వర్ణచిత్రంలో

అతను నా భర్త కాడు'

ఎవరెంత చెప్పినా వినదు. చివరికి న్యాయస్థానం చెప్పినాకూడా తన భర్తను చూపిస్తే 'అతను నా భర్తకాడు. ఏ భార్యా తన భర్తను గుర్తుపట్టడంలో మోసపోదు. నా భర్త అయిదు సంవత్సరాల క్రితమే మరణించాడు' అంటుందామె, ఆ 'భర్తను' ప్రత్యక్షంగా చూపిం


NIKETANAM
NO
VETAPALEM

'మంచి బాబాయ్'లో శోభన్‌బాబు, జయచిత్ర

చినా అదేమాట. చిత్రంగా కన్పించే ఈ పాత్ర 'విచిత్ర జీవితం' వర్ణచిత్రంలోనిది. అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ, జయసుధ, జగ్గయ్య, గుమ్మడి, నాగభూషణం, రమాప్రభ, మోహన్‌బాబు, ధూళిపాళ మొదలైనవారు నటిస్తున్న ఈ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకులు. నిడమర్తి పద్మాక్షి, ఎన్. పుష్పాభట్, శ్రీ ఉమాలక్ష్మి కంబైన్స్ పతాకం క్రింద నిర్మించిన ఈ చిత్రానికి వి. ఎస్. ఆర్ స్వామి ఛాయాగ్రహణం, చక్రవర్తి సంగీతం సమకూర్చారు.

ఎత్తుకు పై ఎత్తు

గీతాకంబైన్స్‌వారి 'ఎత్తుకు పై ఎత్తు' చిత్రంలో కమల్‌హసన్, రజనీకాంత్, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, సంగీత, శ్రీప్రియ, శుభ, అపర్ణ, మొదలైనవారు నటించారు. అల్లు అరవింద్ నిర్మించిన ఈ చిత్రానికి పి. రవిరాజ్ దర్శకత్వం, సత్యం సంగీతం, లోక్‌సింగ్ కెమెరా నిర్వహించారు.

'కాలాంతకులు'

లోగడ అనేక మంచి చిత్రాలను అఖిలాంధ్ర ప్రజలకు అందజేసిన ప్రముఖ నిర్మాత డి. వి. యస్. రాజు ఈసారి కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ బేనర్ క్రింద ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి 'కాలాంతకులు' అనే పేరును నిర్ణయించారు. ఈ చిత్రంలో శోభన్‌బాబు, సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, సత్యేంద్రకుమార్, రమణమూర్తి, సారధి, భీమరాజు, జయసుధ, కాంచన, మాధవి, శుభ, పండరీబాయి మున్నగు తారా



'దేవదాసు మళ్ళీ పుట్టాడు'లో జయసుధ — నాగేశ్వరరావు



'యుగపురుషుడు'లో ఎన్. టి. రామారావు, కౌమిల్లావిర్క్

గణంతోపాటు కాంతారావు అతిధి నటుడుగా నటిస్తున్నారు.

ఈ చిత్రానికి రూపురేఖలు దిద్దుతున్న సాంకేతిక నిపుణులు: కె. విశ్వనాధ్ (దర్శకత్వం). జి. కె. రాము (ఛాయాగ్రహణం), సముద్రాల (సంభాషణలు), సి. నారాయణరెడ్డి (పాటలు), కె. వి. మహదేవన్ (సంగీతం), కళాధర్ (కళ)

'స్వర్గసీమ'

విధి లీలలు విచిత్రంగా వుంటాయి విధి ఆడే విచిత్ర నాటకంలో ఓడలు బళ్ళు, బళ్ళు ఓడలు అవుతూంటాయి కిలకిల నవ్వేవారిని, వలవల ఏడ్పించటానికిగానీ, భోరున ఏడ్చేవారిని ఫక్కున నవ్వించటానికిగాని విధికే చేతనవును. ఆ శక్తి దానికేవుంది. కలతలు, కార్పణ్యాలు, కాలూపాల్యూలేని రెండు కుటుంబాల మధ్య విధి ఆడిన వింత నాటకమే శ్రీదేవి ఆర్ట్ కంబైన్స్ "స్వర్గసీమ"గా రూపురేఖలు దిద్దుకుంటోంది.

ఆంధ్రప్రదేశ్ లోని పిచ్చాటూరు, అరుణానది ప్రాజెక్టు పరిసరాలలో సహజమైన వాతావరణాలలో నిత్యజీవితంలో ఎదురయ్యే చక్కని పాత్రలతో నిర్మించబడ్తున్న "స్వర్గసీమ" చిత్రంలో మంజుల, ప్రభ, శ్రీధర్, నరసింహరాజు, అల్లు రామలింగయ్య, సాక్షిరంగారావు, శర్మ పండరీబాయి, పద్మాంజలి, అనిత, రాధికాకిరణ్, బేబిరాణి బేబివరలక్ష్మి, బేబిపద్మజ మొదలైనవారు ప్రధాన భూమికలు నిర్వహించగా సంభాషణలను అప్పలాచార్య

సమకూర్చారు. స్వరబ్రహ్మ కె వి. మహాదేవన్ సంగీత బాణీలు సమకూర్చారు ఛాయాగ్రహణం లక్ష్మణ్ గోరే నిర్వహిస్తున్నారు కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం పి. చంద్రశేఖరరెడ్డి, బి ఏ, నిర్మాత పి కొండారెడ్డి

నాలాగ ఎందరో!

యవ్వన ప్రాంగణంలో అడుగుపెట్టిన ప్రతి కన్య హృదయంలో చిరుగంటల సవ్వడి విన్పించేది కళ్యాణ ఘడియలలో విన్పించే కళ్యాణిరాగంతోనే ఆ కలలు గన్న కన్నె కళ్ళు తెరిచేసరికి కన్పించే భర్త సాన్నిధ్యంలోని జీవితం నందన వనంగా ఊహించుకొంటుంది అయితే అది అంతులేని మధుర జీవనసారమా లేక కన్నీటికడగండ్ల కాసారమా అన్నది విధాత వ్రాసిన వింత కథ!

ఈ కథలకు గాథలకు రూపకల్పన చేసింది ("చిలకమ్మ చెప్పింది" చిత్రాన్ని ప్రజానురంజికంగా దర్శకత్వం నిర్వహించిన) ఈరంకి శర్మ. చీకటి వెలుగులు, మనవూరి కథ, వంటి ఉత్తమ చిత్రములను సమర్పించిన శ్రీ రంజిత్ కుమార్ ఈ చిత్ర నిర్మాత

కథ మాటలు గణేష్‌పాత్రో, సంగీతం ఎమ్ ఎస్ విశ్వనాథన్, ఛాయాగ్రహణం లోకనాథన్ నిర్వహించే ఈ చిత్రంలో నారాయణరావు, లక్ష్మీకాంత్, దాశరధి, పి ఎల్ నారాయణ, హేమాసుందర్, విక్రమ్, కోనేశ్వరశాస్త్రి, బొర్రా సుబ్రమణ్యశాస్త్రి, భాను, రూప, పల్లవి, వాణి, సుజాత, జానకి, జయ నటీనటులు

"ఒక ఊరి కథ"

"భావప్రకటనకు భాష అడ్డు కాదు పైగా దళితప్రజల దయనీయమైన కథా చిత్రణ ఏ దేశంలోనైనా ఏ భాషలోనైనా ఒక్క తీరుగానే వుంటుంది ధనిక వర్గానికి శ్రామిక వర్గానికి మధ్య గల



'విచిత్ర జీవితం'లో నాగేశ్వరరావు, జయసుధ, వాణిశ్రీ



'కాలాంతకులు'లో కాంచన, శోభన్ బాబు

అంతరం. చూపడానికి దక్షిణ భారతమైనా ఒకటే, ఉత్తరాదైనా ఒకటే....అందుకే నేను యీ "ఒక ఊరి కథ" రూపొందించగలిగాను" అన్నారు దర్శకుడు మృణాల్ సేన్ పత్రికలవారితో. పి. కోదండరామిరెడ్డి సమర్పిస్తున్న యీ చిత్రంలో వెంకయ్యది ఒక విచిత్రమైన మనస్తత్వం. అతని కొడుకు కిష్టయ్య. వాళ్ళతో కూలిపోతున్న కొంప ఊరి కవతలగా వుంది. తెల్లారేసరికి తలపాగలు చుట్టి పనులకు బయల్దేరేవారిని చూస్తూ "ఎవరికోసంరా మనం రెక్కలుముక్కలు చేసుకోవడం?" అని అడుగుతుంటాడు వెంకయ్య. "ఎవరికోస మేమిటి? మన కోసం... మనం పెళ్ళాం బిడ్డలకోసం.... మన భవిష్యత్తు కోసం" అని అందరి లాగా వాళ్ళు మామూలుగానే జవాబిస్తుంటారు. కాని వెంకయ్య జవాబు వేరు. "వీళ్ళంతా డబ్బున్న వాళ్ళకోసమే కష్ట పడుతున్నారు. ఆ డబ్బుగల ఆసాములనే మరింత డబ్బుగలవారిని చేస్తున్నారు. అట్లా వాళ్ళకి పనిచేస్తూ చేస్తూనే చెమ టోడుస్తూ, కడుపు మాడ్చుకుంటూ ఆకలి ఆకలంటూ ఆఖరికి ప్రాణాలు వదులుతున్నారు" ....అదీ వెంకయ్య భాష్యం. ప్రజలపట్ల, పనిపాటలపట్ల విపరీతమైన వేదాంత ధోరణి కనబరచే వెంకయ్య జీవిత చిత్రణే...."ఒక ఊరి కథ".... ప్రేమ్‌చంద్ కథ "కఫన్"కు మృణాల్‌దా కథనం యిది. వాసుదేవరావు, నారాయణ రావు, ఎ. ఆర్. కృష్ణ, కె. కొండలరావు, మమతా శంకర్, లక్ష్మీదేవదాస్, రమాదేవి, మొదలగువారు నటించారు.

వీరేంద్రనాద్ మాటలు; విజయరాఘవ రావు సంగీతం; కె. కె. మహాజన్ ఛాయ; నిర్వహించారు. అల్లారెడ్డి పరంధామరెడ్డి నిర్మించిన ఈ వర్ణచిత్రం

త్వరలో విడుదలవుతుంది.

"దేవదాసు మళ్ళీ పుట్టాడు"

దాసరి నారాయణరావు దర్శకత్వంలో దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించిన రంగుల చిత్రం "దేవదాసు మళ్ళీ పుట్టాడు" మార్చి 23న విడుదలౌతుంది.

టైటిల్ పాత్రను నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు పోషించిన యీ చిత్రంలో వాణిశ్రీ జయప్రద, సావిత్రి, షావుకారుజానకి, ప్రభాకరరెడ్డి, గుమ్మడి, కాంతారావు, అల్లు రామలింగయ్య, మోహన్‌బాబు, జి. వి. జి. ముఖ్యభూమికలను ధరించారు.

దాసరి నారాయణరావు, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం సమకూర్చిన ఈ చిత్రానికి కె. యస్. మణి ఛాయాగ్రహణ దర్శకుడిగా, యస్. రాజేశ్వరరావు సంగీత నిర్దేశకుడిగా, భాస్కరరాజు కళాదర్శకుడిగా, బాలు కూర్పరిగా, రాధాకృష్ణమూర్తి, కోడి రామకృష్ణ, రమణబాబు సహకార దర్శకులుగా పని చేశారు.



'స్వర్గసీమ'లో మంజుల



'పంతులమ్మ'లో దీప, శరత్ బాబు

పాండురంగప్ప, వెంకటేశప్ప, శ్రీనివాసులు నిర్మించిన ఈ చిత్రం చలనచిత్ర చరిత్రలో ఒక సంచలనాన్ని సృష్టిస్తుందని పలువురి అంచనా.

'శ్రీరామరక్ష'

ప్రముఖ నిశ్చలన ఛాయాగ్రాహకుడు యం. సత్యం (మన సత్యం) అజయ్ ఆర్ట్స్ పిక్చర్స్ పతాకంపై రంగుల్లో నిర్మిస్తున్న భారీచిత్రానికి "శ్రీరామరక్ష" అని పేరుపెట్టారు. అక్కినేని నాగేశ్వరరావు వింత మలుపులతో కూడిన క్రొత్త తరహా ద్విపాత్రాభినయం ఈ చిత్రంలో ప్రత్యేకాకర్షణ.



'ఏజంట్ గోపి'లో కృష్ణ, జయప్రద

తాతినేని రామారావు దర్శకత్వంలో మార్చి 20 నుంచి అన్నపూర్ణ స్టూడియోలో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రంలో ఒక నాయకిపాత్రను వాణిశ్రీ, మరొక నాయకిపాత్రను జయసుధ పోషిస్తున్నారు. సత్యనారాయణ, గుమ్మడి, రావుగోపాలరావు, నాగభూషణం, మోహన్‌బాబు తదితర పాత్రలను ధరిస్తున్నారు.

మార్చి 20 నుంచి ఏప్రిల్ 30 వరకు ఒకే షెడ్యూల్లో పూర్తయ్యే ఈ చిత్రానికి బాలమురుగన్ కథను, ఆచార్య ఆత్రేయ మాటలను, సెల్వరాజ్ ఛాయాగ్రహణాన్ని, టి. చలపతిరావు సంగీతాన్ని, జి. వి. సుబ్బారావు కళను సమకూరుస్తున్నారు.

'అమరప్రేమ'

"పాపం పసివాడు" "దేవుడుచేసిన పెళ్ళి" లాంటి వెరైటీ చిత్రాలను నిర్మించిన శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ ఏ. పూర్ణచంద్రరావు ప్రస్తుతం మరొక వెరైటీ చిత్రాన్ని తలపెట్టారు. చిత్రం పేరు "అమరప్రేమ". టీన్ ఏజర్స్‌కు సంబంధించిన ఈ ప్రేమకథకు కమల్‌హాసన్, జరీనావహాబ్ హీరో, హీరోయినులు. సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రమాప్రభ సహతారాగణం.

"అమరప్రేమ"కు తాతినేని రామారావు (దర్శకత్వం) వీటూరి (మాటలు) ఆత్రేయ, వీటూరి (పాటలు), చక్రవర్తి (సంగీతం), జి. వి. సుబ్బారావు (కళ).



'అన్నదమ్ముల సవాల్'లో చంద్రకళ, రజనీకాంత్

బాబు (కూర్పు) నందకుమార్ (ఆసోసియేట్ డైరెక్టర్) తెరవెనుక సాంకేతిక సారథులు.

'కలియుగసీత'

బాధ్యతకే జీవితాన్ని అంకితం చేసుకున్న పోలీసు కూతురు ఈ సీత. వయసుతోబాటు కోరికలు పెంచుకుంది. నమ్మించి దగాచేసే ఘనులున్న సమాజంలో యిలాంటి అమాయక స్త్రీలు మోసపోవడం ఎంత? పాపం....అంతే జరిగింది యీమె జీవితంగూడా. భరించలేక ప్రాణాలు తీసుకుందామనుకుంది. అదే సాధ్యంగాలేదు. అడుగడుగునా అన్యాయాలు ఎదురయ్యాయి. అవరోధాలు వచ్చాయి. ఆడతనమే, తన అందచందాలే అడ్డునిలచి ఎదురయ్యాయి. అందుకే దేవుణ్ణే అడిగింది. "చూడయ్యా నీవెంతో అందంగా తీర్చిదిద్ది ప్రాణంపోసిన బొమ్మ యీ భూలోకంలో ఎంత హీనంగా బ్రతుకుతోందో చూడు" అంటూ వలవల ఏడ్చింది. ఎదురు నిలిచింది. ధైర్యం కూడ గట్టుకుంది. సవాలు చేసింది. అనుమానించి అడవులకు పంపినా ఆనాటి సీత కడుపులో పిల్లలకోసమే ప్రాణాలతో నిలచింది. యీనాటి సీత "అమ్మా" అనే ఆ తియ్యటి పిలుపుకోసమే తన విషాజీవితానికి వసంతపు తొడుగు కప్పింది. అంటూ "కలియుగసీత" చిత్ర కథాంశాన్ని వివరించారు దర్శకులు పి. సాంబశివరావు.

జయసుధ, చంద్రమోహన్, సత్యనారాయణ, సాక్షిరంగారావు, పొట్టిప్రసాద్, మల్లాది, జయమాలిని, నటిస్తున్నారీ చిత్రంలో.

అపర్ణా మూవీస్ పతాకం క్రింద కరాటం కృష్ణమూర్తి సమర్పిస్తున్న యీ



మద్రాసులోని సాంస్కృతిక సంస్థ నవ్యకళాతరంగిణి ఆధ్వర్యంలో సుమధుర కళానికేతన్ (విజయవాడ) ప్రదర్శించిన 'చీమకుట్టిన నాటకం'లో ఒక దృశ్యం.

చిత్రానికి మాటలు సత్యానంద్. సంగీతం సత్యం. నిర్మాత - ఛాయాగ్రాహకుడు వి. యస్. ఆర్. స్వామి. కథ-దర్శకత్వం పి. సాంబశివరావు.

'తరం మారింది'కి రాష్ట్రపతి ప్రశంస

గత నెలలో మద్రాసులో నిర్వహింపబడిన అంతర్జాతీయ ఫిల్మోత్సవ్‌లో ప్రదర్శింపబడిన మూడు తెలుగు చిత్రాలలో ఒకటైన విశ్వభారతీ మూవీస్‌వారి "తరం మారింది" చిత్రమును ఢిల్లీలో, రాష్ట్రపతి భవనంలోగల మినీ థియేటర్‌యందు రాష్ట్రపతి, వారి కుటుంబ సభ్యులకు, ఇతర ప్రత్యేక ఆహ్వానితులకు ప్రదర్శింప

'దొంగలదోపిడి'లో ఒకదృశ్యం





'జంగారెడ్డి గూడెం'లో లక్ష్మీటాకీస్‌లో అడవిరాముడు అర్థశతదినోత్సవంలో పాల్గొన్న లక్ష్మణరావు (లక్ష్మీ ఫిలింస్) జయసుధ, చంద్రమోహన్, (ముఖ్య అతిధి) కరాటం కృష్ణమూర్తి (లక్ష్మీటాకీస్ అధినేత)



'ఆణిముత్యాలు'లో రోజారమణి→

బడింది. సేవాసమితి గౌరవ కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావు ఈ ప్రదర్శనను విశ్వభారతి మూవీస్ తరపున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో ఆంధ్ర వనితా మండలి రజతోత్సవాలకు విచ్చేసిన రచయిత్రులు, శ్రీమతి రామలక్ష్మిఆరుద్ర, శ్రీమతి మాదిరెడ్డిసులోచన, కుమారి వాసిరెడ్డి సీతాదేవి కూడా యీ ప్రత్యేక ప్రదర్శనకు విచ్చేయడం జరిగింది. "తరం మారింది" చిత్ర కధారచయిత్రి శ్రీమతి మాదిరెడ్డిసులోచనగారిని ప్రత్యక్షంగాను, ఇటువంటి ఉత్తమ చిత్రాన్ని నిర్మించిన విశ్వభారతి మూవీస్ అధిపతి జి. రాధాకృష్ణమూర్తిగారిని, దర్శకుడు పింగీతం



'అమరప్రేమ'లో జరీనావహాబ్

శ్రీనివాసరావుగారిని అత్యుత్తమంగా నటించిన శ్రీధర్, తదితర పాత్రలను చాలా వాస్తవంగా పోషించిన ఇతర నటీనటులను రాష్ట్రపతి అభినందించారు.


ఏజంట్ గోపి

కృష్ణ, జయప్రద, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, ఆనందమోహన్, జయమాలిని, జయవిజయ, సుచిత్ర మొదలగువారు నటించే 'ఏజంట్ గోపి' వర్ణచిత్రం, 'ఏజంట్ గోపి' కె. యస్. ఆర్. దాస్ దర్శకత్వంలో తయారవుతోంది. శ్రీకాంత్ పిక్చర్స్ నిర్మించే ఈ చిత్రాన్ని సుందర్‌లాల్‌నహతా సమర్పిస్తున్నారు. శ్రీకాంత్ నహతా నిర్మిస్తున్నారు. భమిడిపాటి రాధాకృష్ణ మాటలు, సత్యం సంగీతం సమకూర్చారీ చిత్రానికి.

ముగ్గురూ ముగ్గురే!

శ్రీ లక్ష్మీనారాయణ ఎంటర్ ప్రైజెస్ నిర్మించే చిత్రం పేరిది. కృష్ణ, సత్యనారాయణ, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, ఆనందమోహన్, అల్లు రామలింగయ్య, భీమరాజు, అర్జాజనార్ధనరావు, జయచిత్ర, సావిత్రి, జయమాలిని, హలం మొదలైనవారు నటించే ఈ చిత్రానికి ఎస్.డి. లాల్ దర్శకత్వం వహిస్తున్నారు. ముగ్గురు సాహసవీరుల కథగా మలచబడ్డ ఈ చిత్రాన్ని జి. కామరాజు సమర్పిస్తున్నారు. నిర్మాతలు కుదరవల్లి సీతారామస్వామి, గుమ్మళ్ళ లక్ష్మణరావు.

—యస్వీనారాయణ



Edited&Publlshed by V. Leelavathy Raghavaiah, at 17B Rajaram Colony Kodambakkam, Madras-600 024, & Printed by D. Hanumantha Rao, at Kranti Press, 12, Francis Joseph Street, Madras-600001.